ఈ నెలలో విడుదల!



వాహినీ వారి

మల్లీశ్వరి

భానుమతి · యన్. టి. రామారావు నటించినది

స్టూడియో వాహినీ

నిర్మాత-దర్శకుడు: బి. యన్. రెడ్డి

భారతి, ఇరువది ఎనిమిదవ సంపుటము

—(★)—

అకారాది విషయసూచిక





ఖర
ఆషాఢము

భారతి

సంపుటము 28
సంచిక 7

గ్రీష్మము

★

శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి

అరుణ తురంగ పుంగవ సమాయత రోమ సవర్ణకంబులై
దిరిసెనపూల పుప్పొడుల దీప్తులు దిక్కులఁ దేజరిల్ల, సుం
దర నవ మల్లికాసుమ వితానములం జిర సౌరభంబుతో
విరియఁగఁ జేయుచున్ వెలసె వేసవి, పెంపుగ నాత్మసంపదల్.

కోమల పాటలీకుసుమ కుట్మలముల్ విదళించి, నెయ్యపుం
భామల యూర్పుగాడ్పు కనువాదము గాఁదగి, ఉన్మదభ్రమ
త్కామ శిలీముఖ స్వనయుతం బయి, వేసవిగాలి వీవఁగా
వేమఱునున్, విలాసి జన బృందమువొందె మదాతిలౌల్యమున్.

పనుపడి తత్క్షణస్నపన వారి తుషార సుశీతలంబు లౌ
చనుపిరి పూవుబంతులను, స్వప్రియ కాంతుల ఒమ్ములందు హె
చ్చినతమిఁ గూర్చి; రందుకొని చేతలిరాకులఁ బూసి రార్ద్రచం
దనమును దా మనుక్షణముఁ దాలిమిఁ జందనగంధు లందఱున్.

ఎంగిలిచేతఁ గాకి నదలింపని లోభికి పెద్దకల్మి హ
స్తంగత మౌనుగాక, అది సర్వము వ్యర్థమె సుమ్ము; నిండు వే
సంగిని మండుటెండఁ బడి చాల తపించెడి బాటసారికిన్
చెంగున వెంటవచ్చు తన చిక్కని దేహపు నీడ పోలికన్.

వేడిమి సైపరాని నడివేసవి రోహిణి మంట మధ్యలోఁ
గూడ, నిగూఢమైన ఉపగూహము లట్లు, నికామకామ సం
తాడితులైన జంటలకుఁ దాపముఁ బాపఁగ లేవు, తమ్మి పూఁ
దూఁడులు, కల్వరేకులును, తోరపుగందపుఁ బూఁత చల్లులున్.

పూని రమించి నెమ్మెయిని ముచ్చెమటల్ దిగజారి, గ్రీష్మ కా
లానఁ బరాహ్ణవేళ, బడలం బడి తూలిన చెల్వఱొమ్ముపై,
స్నానసుగంధిలమ్ము సరసమ్ము గలత్ప్రసవమ్ము రమ్య మా
వేనలి, చల్లఁజల్లనగ, పీనపయోధర పూన్చె నల్లనన్.

ముదిరిన మండువేసవికి పొక్కిన కర్దమ మెండువాఱఁగాఁ
బెదరిన గుండెతోఁ గలఁగి, చేపలు జెల్లలు కచ్ఛపంబులుం,
గొదవడిపోవఁ, బూర్వ మొకకొంచె మెఱుంగని క్రొత్తరూపుతో
డఁ దెలియసాగె నిత్తఱిఁ దటాకతటం బదె కాలవైఖరిన్.

తపనుని వేయి చేతులను దాఁకఁగ మంటలు మండిపోయి, గో
రపు నడిప్రొద్దు వేసవి, నరణ్యములోఁ బరితప్తమైన పా
దప నివహమ్ము, తూలి, బహుధా విలపింపఁ దొడంగినట్టు లా
తపమునఁ దోఁచె, ఝిల్లికల తారరవమ్ములతోడఁ బెద్దగాన్.

చేపడదయ్యెఁ జూపుపడి, చెంగటి తంగటిజున్ను; నీరసం
బై పరువాఱిపోయె, విటపాంతర చూతఫలైక; మెంతయుం
దాపము తీవ్రమయ్యెఁ; దనుదాహముతో సుతిమించె దాహముం;
బాపము! మండుటెండఁ బడి పాంథుఁడిఁ కెట్టులు జీవముంగొనున్?

నాలుక వెండిపోయి, గగనమ్మున కన్నులు సాచి, చూచి, గ
గ్గోలయి కానలోఁ గలయఁ గ్రుమ్మరి, దప్పుల నెండమావిలో
గాలునవాఱు తేఁపి యుదకంబులకై యాశఁ బరుంగువాఱి, యే
మూలనొ కూలిపోయె మృగపోతము, వేసవి మండుటెండలోన్.

చెంగున గుట్టదాఁటి చని, చెంగటఁ గన్పడు ఆకుమేఁత మే
యం గమకించు నన్గుదరియం బరుగెత్తిన కృష్ణసార రా
జాంగన కంతరాయము రవంతయుఁ గూర్పనిదయ్యెఁ, బ్రాఁకి యే
పుం గొని కారుచిచ్చు, కడుఁబూచిన కింశుక కాననమ్ముగాఁ.

మండు వేసవి నడిప్రొద్దుటెండ కడలి,
ఉడుకుచున్నది తుకతుక పుడమియెల్ల;
చెట్ల తోఁటలఁ జేరిన జీవకోటి
యెట్లు నిలుచునో? పిట్ట చలింప దెందు ?

అగ్నివారక యంత్రఘంటారవమ్ము
వోలె పీనులఁ బాఱి ఆ భీలవృత్తిఁ
బరుగు లెత్తించి పఱచి ఉత్పథములందు
వ్యథలఁ బడఁద్రోసె నను దత్ప్రవాసవార్త.

తొలుత సంధ్యారుణిమ మనఁ దోఁచి, పూచి
నట్టి కింశుకవన మన నవల మెఱసి,
వేఁడి నాల్కలతోడఁ గోరాడి, ప్రాఁకి
నాకుచున్నది కారుచిచ్చాకసమును.

ఎగసి, నాగేంద్రుఁ డట్లు నగేంద్రుఁ డెగయు
పొగలతో మింటిదెసఁ గాఱుమొయిలు గప్పి,
పెటిలి దావానలచ్ఛటచ్ఛటల, వేయి
నాలుకలతోడ విసపుమంటలను గ్రక్కె.

పిల్లదిగుడుబావుల నెండఁ బెట్టివేతు;
వాకు దొడిగింతు వల వేఁపమ్రాఁకు లెల్ల;
పెంపు గూర్తువు సహకార సంపదలకు;
ఘన నిదాఘమా! సౌభాగ్యఖనివి నీవు.

మండు వేసవి నడిమింటి చండకరుని
వేఁడి మంటలచేఁ గాల్చి వేయఁబడెడు
దెసల నెగసిన పొగలట్లు, పొసఁగి దగిలి
వెలలుచున్నవి వ[illegible]జమ్ములు వెవేలు.

కడఁగి, పడమటి కొండలగాలి, విసరి
కొట్టి, దీపమారెను, దడి గట్టె నెల్ల
దిక్కులం గాఱుచీఁకట్లు; చిక్కినాఁడు
చందురుఁడు పార్వతీపతి జడలలోన

మట్ట మధ్యాహ్నమున నిండు మండుటెండ
కడలి నిజగాత్రతలలీనమైన ఛాయ
నరసితే, సాగ దవల కావంత యేని;
నిలిచి విశ్రమింపవదేల నీవు? పథిక!

మండువేసవిఁ గార్చిచ్చు మంటలమసి
వాఱి, నలుపు కెక్కిన వింధ్యపర్వత శిఖ
రముఁలు కనిపించుచున్నవా రహిని, ప్రోషి
తపతికా! అవ్వి నవవారిదములు గావు.

దోసిలిం గొన్న వ్రేళ్లు సందులు వొఁకర్చి,
కనులు పైకెత్తి, పథికుఁడు కడఁగి, దప్పి
ద్రావుకొలఁదిని, సన్ననిదార మివుల
సన్న మొనరించెఁ బ్రపలోని చానమిన్న.

తను తరంబైన ఆతన్వి తనువునందు
నిముడలేక, లావణ్యము, చెమటపేర
వెలికి వచ్చుచున్నది జాలు లొలసి, అదిగొ
వలుల పేరిటి సోపానపంక్తిఁ గడచి.

మండువేసవి నడి ప్రొద్దు టెండలోనఁ
బడి నడచు బాటసారికిఁ బాపెఁ దాప
భరము, సంతప్త సుందరీవదనకుముద
బంధు చంద్రికారస పరివాహలహరి.

చాల దగఁగొని, సెలయేటి జాలటంచు
నాకెఁ దెల్లత్రాచును, దున్న, నాల్కతోడ;
దానిచొంగను ద్రాఁగె నాత్రాఁచు, నల్ల
ఱాతిచట్టులో నీరని యాతురమున.

వైదికయుగంలోని భారతదేశ వైరాజ్యవిధానం

శ్రీ బి. ఎన్. రావు

భారతదేశపు తత్వవేత్త సంఘనిర్మాతలు ఏనాడో భావిసాంఘిక వ్యవస్థనుగురించి ఆకర్షణీయమైన చక్కని కలలుగాంచారు. భారతదేశానికి వైరాజ్య విధానం నవీనం అనడానికి యిసుమంతైనా వీల్లేదనడం అక్షరాలా సత్యం.

ప్రాచీన కాలంలో భారతదేశమందు రాజుల నియామకం యెన్నికలవల్ల జరుగుతూండేవట్లు 'అథర్వణవేదం' లో అనేక నిదర్శనాలు కనపడుతూన్నాయి. ఇలా నియోజితులౌతూండే రాజుల రాజ్యారోహణసమయంలో రాజులు యీ విధంగా సంబోధింపబడేవారు.

'త్వాం విశో వృణతాం రాజ్యాయత్వా
యిమాః ప్రదిశః పంచదేవీః
వర్ష్మన్ రాష్ట్రస్య కకుది శ్రయస్వ తతోన
ఉగ్ర విభజా వసూని!

—అథర్వ. కా. ౩-౪-౨

అనగా జనసామాన్యం మిమ్మల్ని రాజుగా నియోజిస్తూన్నది. ఈ పంచనైభవక్షేత్రం తమని యెన్నుకుంటూన్నది. రాష్ట్రతంత్రపు యీ ప్రతిష్ఠిత పదవిని గ్రహించుడు. ఆ తరవాత సంపూర్ణ సామర్థ్యంతో ప్రకృతివర్తిమైన వైభవాన్ని సర్వసామాన్యంలో విస్తరింపజేయుడు.'

ఇది దీని భావార్థం—

ప్రజలవల్ల యెన్నుకోబడిన రాజు రాజసింహాసనారూఢుడౌతూన్నప్పుడు, మూడుసోపానాలని యెక్కినతర్వాత మళ్లీ యీ విధంగా సంబోధితుడయ్యేవాడు.

'ఇయంతే రాష్ట్ర, యంతాసి యమనః
ధ్రువోసి ధరుణాః, కృష్యైత్వా క్షేమాయత్వా
రయ్యైత్వా పోషయత్వా, వాన వే త్వా.'

అనగా 'తమకీ రాష్ట్రం యివ్వబడింది. మీరు పాలకులు. ప్రభుత్వంలో మీరు సర్వసమర్థులు. మీరు ధీరులు; బలవంతులు. పాడిపంట, లోకహితం, సమృష్టి, పోషణ, సర్వభూతహితానికి యీ రాష్ట్రం మీకు అప్పగింపబడుతూన్నది.'

ఇది దీని భావార్థం—

ఇది 'శతపథ బ్రాహ్మణ' మంత్రం. అన్ని శాస్త్రాలల్లో యిది అత్యంత పవిత్రమంత్రంగా ఆదరింపబడుతూన్నది.

'రాజ్యమందలి సార్వభౌమత్వం ప్రజాయత్తం' అనే సిద్ధాంతాన్ని యిది చక్కగా, నిస్పష్టంగా సూచిస్తూన్నది.

దేశభక్తి, జాతీయభావం భారతీయులకి అపరిచితం అనే విపరీతం సత్యదూరం. ఇది మిథ్య, కల్పితం అని వేదాలు, ఆరణ్యకాలు వేనోళ్ల చాటుతూన్నాయి. జాతీయమహాత్మ్యాన్ని, తద్విషయక అనురక్తిని పరిచయం చేసే అంశాలు అనేకం అథర్వణవేదపు త్రయోదశకాండంలో చూడదలచినవారికి కనపడుతాయి. ఐనా మచ్చుకి కొన్ని చూడుడు:

'ఇదం రాష్ట్రం ప్రవిశ సూనృతావత్'

అనగా 'యీపవిత్ర రాష్ట్రమందు ప్రవిష్టుడవై నీవు కర్మసంలగ్నుడవు గమ్ము.'

'సత్వా రాష్ట్రాయ సుభృతం బిభర్తు' అనగా అది నిన్ను తన రాష్ట్రోన్నత్యానికి భరణపోషణ ఉత్తమ సాధనాలతో పరిపూర్ణం చేయుగాక!'

'ఆతే రాష్ట్రమిహ రోహితోఽహార్షాత్'

అనగా 'నీరాష్ట్రానికి యీ ఉత్తమస్థితి యే దేవుడు ప్రదానమొనర్చాడో అతనిని గౌరవించడం, ఆదరించడం నీ కర్తవ్యం.'

'సంతే రాష్ట్ర మనక్ పయసాఘృతేన'

అనగా 'నీరాష్ట్రంలో పాలు, నెయ్యి విపులంగా కలగనీయి.'

'బ్రాహ్మణాపయసావావృధానో విశి రాష్ట్రే జాగృహి'

అనగా 'జ్ఞానం, పాలతో బలవంతుడవౌతూ నీవు నీప్రజలలో, రాష్ట్రంలో జాగరూకుడవై వుండుము.' రాష్ట్రంగూర్చి భారతీయులు ప్రాచీనకాలమందెంత కర్తవ్యపరాయణులో, దాని సంరక్షణకి, సమృద్ధికి యెంత తన్మయులై వుండేవారో పై నిదర్శనాలే చూపెట్టుతూన్నాయి.

భారతీయ నాగరకత 'కృషి అనుప్రాణిత నాగరకత.' కృషికి భూమితో సన్నిహిత సంబంధం వుంటూంది. తన జీవనాధారానికి, దాని సమృద్ధికి భూమిని 'అన్నపూర్ణ' రూపాన అర్చించే భారతీయుడు రాష్ట్రంగురించి శ్రద్ధాన్వితుడు, స్నేహపూరితుడుగా ఉండడా?

భారతీయుని దేశభక్తి సహితి మిలాంటి తత్వమే. భారతీయుల కనాదినుండి తమదేశం సర్వదా అత్యంత

ప్రియంగా వుండింది. అందుకే 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ' అన్నారు. ఇంతేగాదు భగవంతుడు సహితము యీ పుణ్యభూమియందే అవతరించి, మానవలీల జరిపి, పృథివిని స్వర్గమును వొకటిగా జేయడానికి ఇదే కారణం. ఆర్యసాహిత్యం అంతా దేశభక్తి ఉదాహరణాలతో నిండి వుంటూన్నది. పరంపరగ రాజపుత్రుల శౌర్య ప్రతాపాలని తమదిగా చేశేసుకుంటూ గాంధీయుగంతకు చేరింది. వేదాల్లో, ఉపనిషత్తుల్లో, మహాకావ్యాల్లో భారతీయుల దేశభక్తి, దేశప్రేమ ప్రమాణాలు అసంఖ్యాకంగా విరచిమ్మి ఉన్నాయి.

మాతృభూమికి అర్పితమయ్యే విషయం 'అథర్వణ వేదం' లో యిలా వుంటూన్నది :

> 'భూమి మబ్రవీత్ త్వదీయం సర్వం జాయతాం
> యద్భూతం యచ్చ భావ్యమ్'

అనగా 'ఆతడు మాతృభూమిలో, జరిగింది, జరుగనున్నది అది అంతా నీకు అర్పణం" అన్నారు!

ఇది దీని భావార్థం.—

ఉత్క్రాంతపరిభాషని పాశ్చాత్య ప్రపంచం హృదయంగం చేసుకోవడంలో ఉపేక్ష వహించింది. దీనివల్లనే ప్రాక్పశ్చిమవిషయంలో యింత భ్రాంతి యేర్పడడానికి తావుకలిగింది. 'ప్రగతి' శబ్దానికి అర్థం సమాన్యవాత్మకవికాసం అని మనం నిర్ణయించాం. వీకొంగి ప్రగతిని మనం కదాపి వికాసంగా నిశ్చయించి యెరుగము. వొకవైపువ్యక్తి, సాంఘికకర్తవ్యములు, స్వత్వముల సమతుల్యత వుంటూంటే మరొకవైపు బాహ్యప్రపంచం, అంతర్గతకర్మతంతువుల సమన్వయంతో సూత్రబద్ధం చేయడం జరుగుతూంటుంది. రాజకీయ వికాస పరిస్థితికి ఆచారం, పౌళికచిహ్నం యివ్వబడింది.

వ్యక్తిగత అధికారములని వారు అనియంత్రితంగా వుంచేందుకు పూనుకోలేదు; అది సంఘానికి బాధాకరము. దీనితోపాటు సంఘ పరిధినిమించి వ్యక్తికి కంటకాకీర్ణంగా వుంచేందుకి బూనుకోలేదు. రెండింటిని పరస్పర పోషకములుగా, అన్యోన్యాశ్రయులుగా చేసి మానవులకి అత్యధికమైన సంతతుల, వికాసావసరాల ప్రదాయినిగా జేయడమే శ్రేయస్కరంగా భావింపబడింది.

ఋగ్వేదంలోని 'అగ్నిసూక్తం' అంతా వ్యక్తి, సంఘంయొక్క నైజం, వాని పరస్పర సమ్మిళిత స్వత్వాల నిర్వచనంలో నిండివుంటూన్నది. ఈ సూక్తంలో వ్యక్తిని 'అగ్ని'గా, వ్యక్తుల సమూహాన్ని అనగా సంఘాన్ని 'వైశ్వానర' రూపంగా వివరించారు. ఈ రెండింటి పరస్పర సంబంధానికి అంశాంశి భావం ఆధారంగా గలరు. సాంపత్తిక వితరణం, సంగ్రహవిషయంలో యీ సిద్ధాంతమే ఆధారభూతంగా అంగీకరింపబడింది.

సమస్త ఆర్థిక ప్రణాళికలకి సంఘమే స్రోతంగా నిశ్చయింపబడింది. సమిష్టి అధికారాలదృష్ట్యా సంఘం యొక్క సార్వభౌమత్వం అత్యంతవ్యాపకం; దానిశక్తి సర్వోపరి యనడం నిర్వివాదాంశం.

> 'అ సూర్యేన రశ్మయో ధ్రువాసో వైశ్వానరే
> దధిరే ఽగ్నా వసూని,
> యా పర్వతేష్వోషధీష్వప్సు యా మానుషేష్వసి
> తస్య రాజా!' — ౧-౫౯-౩

అనగా సూర్యునిలో కిరణాలు స్థిరంగా వున్నట్లు వైశ్వానర అగ్ని (సంఘం)లో ధనం స్థిరంగా వుంటూంది. పర్వతాల్లో, ఓషధుల్లో, మనుష్యుల్లో వుంటూన్న సంపత్తికి నీవే అధిపతివి (రాజు).' ఇది దీని భావార్థం.

పై ఆధారంలో 'రాజ' శబ్దం గలదు, సంఘానికి రాజస్వత్వం యివ్వబడింది.

ఒకే వ్యక్తిని రాజుగా నిర్ణయించు విధానం కనపడదంలేదు. ఈ సూక్తంలోని ఐదవశ్లోకంలో 'రాజ' శబ్దానికి ఆవృత్తి కనపడుతూన్నది.

> 'రాజా కృష్టీనామసి మానుషీణాం'

అక్కడ సహితం వైశ్వానర అనగా సంఘానికి రాజుపాధితో సంబోధింపబడింది. అతర్వాత 'విశ్వపతిః సః కృణోతు' (ఋ. ౧-౨౭-౧౨) సూక్తంలో వైశ్వానరాన్ని ప్రజాపాలక రాజరూపంగా స్వీకరింపబడింది. దీనిలో కూడా సంఘపరిపాలన భావమే దృగ్గోచరమౌతూన్నది.

ఋగ్వేదయుగంలో పరిపాలనా తంత్రాల నేకం పరీక్షింపబడినట్లు, ఆనాటి ప్రభుత్వపు ఆవరణాలు యీనాటి రాజ్యాల వాటికన్న చాలా సంకీర్ణమై ఉండినట్లు విదితపడుతూన్నది.

ఇంతేగాక ఆ ఋగ్వేదయుగంలోని ఆర్యులు రాజకీయ, సాంఘిక సంబంధమైన మనోవిజ్ఞాన సిద్ధాంతాలతో పరిపూర్ణ పరిచితులై ఉండి రనడం అక్షరాలా సత్యం.

ప్రాక్ద్వీపమంతటను వారు విస్తరించియుండిరి. ఆనాటి అనేకరాజ్యాలవల్ల వారి ప్రవాససమూహాలు తమతమ మూలస్రోతాలనుండి పూర్తిగా విచ్ఛిన్నులై యుండిరి.

ఒక అపరిచిత భూభాగమందు, అక్కడి ప్రజల ప్రతిరోధాలని యెదుర్కొంటూ ముందుకి సాగుతూండిన వారి దృఢసంకల్పం ప్రశంసనీయంగా వుండింది. దీనివల్ల యే సంఘానికి వారు ముఖ్యాంగంగా వుండిరో దాని నైతిక ఆధ్యాత్మిక ఆధారాలు కేవలం బలిష్ఠమే గాక అజరామరమై వుండెననుట నిర్వివాదాంశమే,

కథానిక :

విహారీ, నేనూ, మాఘమ్

★

శ్రీ బుచ్చిబాబు

ఏదో ఒక కథ అల్లేటందుకు కావల్సిన అనుభవాన్ని లాగకుండా ఏవ్యక్తితోనూ గంట ప్రసంగించ లేను—అన్నాడు ప్రసిద్ధ కథారచయిత సామర్‌సెట్ మాఘమ్. అంతటి పరిశీలనా బలం, సూక్ష్మబుద్ధి ఆయనలో వున్నాయన్న విషయం, ఆయన కథలు చాలా చదివాను కాబట్టి నేను అంగీకరించను కాని పైవాక్యం ప్రగల్భంగా తోస్తుంది. ఆయన ప్రపంచం అంతా తిరిగివచ్చాడు. వయస్సు దాదాపు డెబ్బైయేళ్లు. జీవితకాలంలో రోజుకి ఒక కొత్తవ్యక్తి చొప్పున కలుసుకున్నా, సుమారు యిరవైయేడు వేల మంది వ్యక్తులతో ఒక గంటైనా ప్రసంగించివుండాలి. రోజల్లా పరిచయం యిచ్చిన వారి సంఖ్య కనీసం, వెయ్యనుకున్నా, ఆయన వ్రాసిన కథల సంఖ్య వెయ్యి కాదు.

"నేను, గంట పరిచయం గలవ్యక్తులెందరుంటే అన్ని కథలూ వ్రాయగలను కాని, దానికి నాజీవితం చాలదు." అని మాఘమ్ సమాధానం యివ్వొచ్చు. విలువగల వెయ్యొందల కథలు వ్రాయడానికి జీవిత కాలం సరిపడుతుంది. "నేను విలువగల కథలు వ్రాస్తానని హామీ యివ్వలేదు" అని మాఘమ్ అంటే మనం బడాయి ప్రశ్నపై దాడి చెయ్యక్కర్లేదు.

మాఘమ్ ప్రశంస చేయడానికి మరేం కారణం లేదు. ఒక సంవత్సరం పాటు పరిశీలించే అవకాశం వున్నా మాఘమ్ పద్మావతిని గురించి ఏ కథనీ అల్లేటందుకు తగినంత వస్తువును సేకరించలేనని ధాటిగా చెప్పగలను. "ఏదో అసాధారణమైన ఒక్క చూపు. ఒక చేష్ట, మాటలో మార్దవం, అప్రయత్నంగా పలికిన వాక్యంలో పద జాలం, విచారంతో ఒదిగిన పెదవుల సొంపు, నవ్వుస్ఫురింప చేసే కనుగొప్పల తళ తళ—వీటిని గ్రహించడానికి గంటచాలు; వీటి ల్లోంచే కథని అల్లగలను." అంటాడు మాఘమ్. ఇంతటి నిస్సారమైన, అస్పష్టమైన తాత్కాలిక సూచనల నాధారం చేసుకుని అల్లిన కథ పోకడ, పొగమంచురి పలాపంచలు చేసి ప్రయత్నంగా పరిణమించి చివరికి రచయిత మనస్తత్వమే కథకి వస్తువుగా తయారవొచ్చు. నిర్ణయించిన కథా వస్తువు పరిణామం సరైనదని ఒప్పుకున్నా, ఏది అసాధారణమైన చూపో, ఏది అప్రయత్నంగా పలికిన వాక్యమో, గంటలో నిర్ణయించడం అసాధ్య మనుకుంటాను. అది పదేళ్లపాటు కాపరంచేసిన భర్తకి సాధ్యం కావొచ్చునేమో. అప్పటికీ కూడా, తన విజ్ఞానాన్ని ధైర్యంగుండు ప్రకటించకూడదు. ప్రకటించిన పక్షంలో దాంపత్యంలో తికమకలు రాక మానవు. ఆ తికమకల ప్రాబల్యం నిత్యవాతావరణంలో బహిర్గతమైనప్పుడే, మాఘమ్ లాంటి రచయితలకు కథావస్తువు దొరకొచ్చు. ఆ భాగ్యం గంటలో లభిస్తుందనుకోను.

దగ్గరదగ్గరగా మూడేళ్లు పద్మావతి సంసారాన్ని పరిశీలించే అవకాశం నాకుకల్గినా మధ్యకి ముచ్చటించే టందుకు ఒక్క తికమక కూడా నా దృష్టిలోకి రాలేదు. నేను పద్మావతిని గురించి వ్రాయడానికి కూడా యీరకం సాధారణత్వమే. కనీసం వ్రాసినప్పటేనా, ఒరకం అల్లిక, స్ఫుటమైన శాంతిక అసాధారణత్వాన్ని అలవర్చుకుంటాయేమో చూద్దామని వ్రాయడానికి సంకల్పించాను. ఈసంకల్పంలో నాకు చదువరి తోడ్పాటు ఎంతో అవసరం. చదువరి అభిప్రాయాలని, అనుభవాలనీ, నాతో పంచుకోమనడం లేదు. కాని నాకూ చదువరికీ, సంఘాన్ని గురించి—నిర్వివాదమైన ముఖ్య విషయాలపై ఏకీభావం వుండాలి. ఉభయులం, సాంప్రదాయాన్ని ఆమోదించాలి. ఆచారాన్ని, సాంఘిక ప్రయోజనాన్ని తృణీకరించి నప్పుడు, ఆ తృణీకారం, చేష్టలో కాని, మాటలో

కాని వ్యక్తమై, ఏకోరకమైన వొత్తిడి, అలజడి కలిగించినప్పుడు, అసాధారణ పరిస్థితి ఏర్పడి, వ్యక్తిగత జీవితంలో వొకరకం సమస్య బైలుదేరి మాఘమ్‌లాంటి రచయితలు విలువగల కథలు వ్రాసే అవకాశాలు సిద్ధిస్తాయని, ఉభయులం అంగీకరించాలి. కుటుంబ సాంప్రదాయానికీ, సాంఘిక నియమానికీ విరుద్ధమైన ప్రవర్తన అసాధారణమైనదని వొప్పుకుంటే నేనూ, చదువరీ, ఆ ప్రవర్తనకి విలువలు కట్టడంలో ఏకీభవించ నక్కర్లేదు. అట్టిప్రవర్తనకి కారకులైన వ్యక్తులపై ద్వేషంగాని, సానుభూతిగాని ప్రబలంగా వుండొచ్చు. చదువరిలో నాలో వున్న సానుభూతిని రేకెత్తించగల్గితే, యిప్పుడు సాగుతున్న రచన నిష్ప్రయోజనం కాదని తృప్తిపడతాను.

కారణం ఏమిటంటే, సామాన్యంగా మనలో చాలామంది ముఖ్య సమస్యలని స్వతంత్రించి ఎదుర్కోము. వాటి పరిష్కారం యితరులకి వొదిలేస్తాము. అల్లాగే వ్యక్తులగురించి మనకి స్పష్టమైన అభిప్రాయంగాని, 'అనుభూతి' గాని వుండదు. ద్వేషించం; సానుభూతి ప్రకటించం; అసలు వారిని గుర్తించం.

గుర్తించి, విలువకట్టేవాళ్లు ఎవరేనా వుంటే వారిని మెచ్చుకుంటాం. అందుకనే కథలకి యీ రోజుల్లో అంత ప్రచారంవుంది. కథలలో విలువలుకట్టే యత్నం కాస్తోకూస్తో, జరుగుతుంది. సమస్యలను ఎదుర్కొనే 'యితరులు', విలువలుకట్టే రచయితలు లేనప్పుడు, సంప్రదాయం వేళ్లు పాతుకుంటుంది. సంస్కృతి, కళ, లోపలకుళ్లి, పైకి ప్రమాదకరంగా ఘనీభవిస్తాయి. అంతటితో ఆ నాగరికత చస్తుంది.

వ్యక్తులంతా, నాగరికతని రక్షించడానికీ, సంస్కృతినీ కళలనీ పెంపొందించడానికీ, సాంప్రదాయంపై విప్లవంచేసి, అసాధారణ వ్యక్తులై స్థిరత్వాన్ని నిర్మూలంచేసే విధ్వంసక శక్తులుగా మారాలని వాదించడంలేదు నేను.

ప్రతియుగంలోనూ కొందరు అట్లాంటివారు వుంటూనే వుంటారు. మిగత వారందరూ, సంఘాన్ని, సంప్రదాయాన్నీ, నిలబెడతారు.

పద్మావతి, యిట్లాంటి వారిలోకి చేరుతుందనుకుంటాను.

నే ఎరుగున్నప్పుడు, పద్మావతికి వయస్సు యించుమించు నలభై. భర్త డాక్టరు. ఏడెనిమిదేళ్లు ఆమెకంటె పెద్ద. వారికి ముగ్గురు ఆడపిల్లలు, యిద్దరు మొగపిల్లలు. పెద్దమ్మాయికి పదహారోయేడు; చివరివాడికి రెండోయేడు. భర్త నాగభూషణం ప్రాక్టీస్ కూడా, మరీమంచిది కాకపోయినా, మంచిదే. అతనికి వో పదికరాల భూమి కూడావుంది. వాళ్ని గురించి చెప్పేటందుకు నాకింకేమీ కనబడలేదు.

సామాన్య వ్యక్తులను గురించి వ్రాద్దామని సంకల్పించిన రచయితలు తమ కథలలో నాయికానాయకులను అసాధారణ వ్యక్తులుగా నూపెటందుకు వింతయత్నాలు చేస్తుంటారు. మాఘమ్ కథలన్నింటిలోనూ, నాయిక చాలా అందమైనది. పూర్వపు రచయితలు, వ్యక్తివర్ణనంతా తైలచిత్రంకింద, వొకే సారి కొన్ని పుటలలో సుశ్రుతి వ్రాసేస్తారు. మాఘమ్ అల్లాకాదు; చమత్కారంగా వో పుటలో, కళ్లని, మరోచోట ముక్కుని, వొకప్పుడు ఫాలాకృతిని, మరొకప్పుడు, కంఠాన్ని, మెరపుల్లా ప్రదర్శించి, చివరికి అతను, మనం, యింతటి అందమైన స్త్రీని కలుసుకునే భాగ్యం ఈ కథనరూపంగా కలిగిందనుకునే భ్రమని కలగచేస్తాడు. ఈ చమత్కారాన్ని మెచ్చుకుందాం, కాని యిది అన్యాయమని వొప్పుకోవాలి. అంత అందమైన స్త్రీ గనక్కైతే సామాన్యస్త్రీ కాలేదు, ఉన్నత సమాజానికి చెందిన అపూర్వ వ్యక్తి అవుతుంది; అట్లాంటివారి పరిచయం రచయితకి సాధ్యమే కాదంటాను. ఇక పురుషులూ, అంతే; నాయకులు, బలశాలులో, ప్రతిభాశాలులో, కళావేత్తలో, రచయితలో, ఎందుకూ పనికిరాని అందమైన వాజమ్మలో అయివుండాలి. సామాన్య వ్యక్తుల అసాధారణత్వానికి రచయిత అసాధారణత్వమే శరణ్యం కావాలి. రచయితలూ, చదువరులూ, ప్రజాస్వామ్యంలో అధిక సంఖ్యాకులు సామాన్యులవడం మూలాన యీ ఆత్మవంచన పరస్పరం—అందుచేత విమర్శనీయం కాదు.

పద్మావతి అనాకారి అనను. మనం రైళ్లలో, ట్రాముల్లో, రోడ్లమీద, నిత్యమూ చూస్తున్న అనేక మంది స్త్రీలల్లో ఆమె వొకతి. ఆమెని చూస్తాం-

మన దృష్టిలోపడి నప్పుడు, వెళ్లింతర్వాత, వెనక్కి తిరిగి చూడటం. కళ్లున్నాయికనక చూస్తాయి; చూసి నట్లు మనం గుర్తించక పోవటం కూడా అసంభవం కాదు. యౌవ్వనం గడిచిపోయిన స్త్రీని వర్ణించేటం దుకు మాఘమ్ వొక చమత్కారం చూపుతాడు: అది, ఆమె యిరవైయేండ్లకింద ఎట్లా వుండేదో వూహించడం; లేకపోతే అట్లా చూసినవ్యక్తిని నాయకుణ్ణిగా మన నెత్తిని రుద్దటం.

మరెవ్వరూ లేరుగనుక, మనకి నాయకుడు నాగభూషణమే. అతని డిస్పెన్సరీ యింట్లో లేదు. ఆవీధిలోనే మరోయింట్లో.

సూటువేస్తుంటాడు; పంచె, లాల్చీ వేస్తుం టాడు. ఇంట్లో పైజామా వేస్తుంటాడు. వయస్సు మళ్లినవారు లావుగావుంటే, ఆ లావుని గురించి చెప్పకోము. భార్యకూడా అంత లావుగావుంటే, అసలే చెప్పకోము. పద్మావతీ, నాగభూషణం, అట్లాంటివాళ్లే. జుట్టు ఇద్దరికీ సమంగా నెరుస్తోంది; సమంగా పల్చబడుతోందన్నా కూడా తప్పులేదు. ఇద్దరూ అనాకారులు గారు. ఇట్లా చెప్పడంవల్లపాఠకులకి ఈ వ్యక్తులు వర్ణిత మయ్యారనుకోడం లేదు. వూహించుకుని, సహకరించమని ప్రథమంలోనే కోరాను.

ఆ యింట్లో మరో వ్యక్తివున్నాడు. అతనిపేరు వేలాయుధం. మొదట డిస్పెన్సరీలోవుంటూ, తర వాత యింటినౌకరుగా కుదురుకున్నాడు. అతనికి సంసారం, చుట్టబంధాలూ వుండేమో నాకు తెలవదు. అతనివయస్సు యాభైపైన.

ఇక నేను మిగిలాను. మాఘమ్ కథలలో 'నేను' అని వ్రాశినవి చాలా వున్నాయి. అందులో 'నేను' ఎంతవరకూ అసలు మాఘమో, కల్పితవ్యక్తో, ఎవ్వరికీ, తుదకు మాఘమ్‌కి కూడా తెలియదు. ఇందులో నేనూ అంతే. ఆరోజుల్లో మెడికల్ కాలేజీలో చదువుకుంటున్నా. నాగభూషణం గారింటి రెండో వాటాలో కాపరం వుండేవాణ్ణి. ఒక సంవత్సరం, హోటల్లోతింటూ వొంటిగా వున్నాను. మరోసంవ త్సరం, మా పిన్నమ్మతో వంటతతంగం పెట్టుకుని చదువుకునేవాణ్ణి.

నాగభూషణంగారూ డాక్టరవడమే, ఆయనకీ నాకూ కొంత అన్యోన్యం ఏర్పడ్డానికి కారణమేమో ననిపిస్తుంది. ఆయన మనస్తత్వం నాకు పూర్తిగా బోధపడినట్లనిపించేది ఎందుకో. కాని పద్మావతి గార్ని గురించి నాకేమీ తెలీనట్లుండేది. లేకపోతే ఆవిడలో కొంత చీకటి, మసగ, 'మిస్టరీ' వుందను కుంటే, నాకు తృప్తిగా వుండేదో తెలీదు. ఆవిడ అర్థంకాకపోవడంలో అసాధారణత్వం వుందని యిత రులు అనుకోవాలని, ఆమె అనుకునేదా? లేక అట్లా అనుకుంటే ఆవిడ తృప్తిపడి, మరింత అర్థం కాకుండా వుంటూ, అర్థంచేసుకోండని సవాలు చేస్తూ మసగని మరింత చీకటిచేసి, దగాలో తన వ్యక్తిత్వాన్ని సాధించిందా? ఏమో—నా కిదంతా గందరగోళంగా వుంది. పాఠకుడి స్వానుభవానికి విడిచిపెడతా.

కాని వొక్క విషయం, యిప్పుడిప్పుడు జ్ఞప్తి కొస్తుంది. పద్మావతి హృదయంలో వెలుగు సోకని రహస్యమందిరాలు, ఇంద్రియాలు శోధించని కోణా లున్నాయనీ అనుకున్నది నేనొక్కణ్ణే కాను. నాగ భూషణంగారు కూడా, యీ విధమైన ఆంతర్యం, భార్యని గురించి వుందన్నట్లుగా వుంటారు.

మా అన్యోన్యానికి యిదొక కారణం కావొచ్చు.

అన్యోన్యం, మాటల్లో ప్రదర్శితమౌతుంది.

కాని మా స్నేహంలో మాటలకి ఎక్కువ తావు లేదు. ఎప్పుడేనా వారి ముందుగదిలో కెళ్లి పేపరు చదివి ముచ్చటించడం, ఆయన ఏదేనా చిత్రమైన కేస్ గురించి చెప్తుంటే వినడం-అంతే. అదేనా శనాది వారాల్లో. మిగతా రోజుల్లో ఆయన డిస్పెన్స రీలో, నేను కాలేజీలో.

వారింటికి అప్పుడప్పుడు, ఆయన తాలూకు బంధువులో, ఆవిడ తాలూకు బంధువులో వొచ్చి పోతుండేవారు. ఆ సందర్భాలలో వారిలో కుర్ర కారుతో నాకు పరిచయం కలిగేది.

పై గదిలో చోటుచాలక వారు నా గదిలోనే వుంటుండేవారు. వాళ్లలో రాఘవరావుతో— పద్మావతి తమ్ముడు—నాకు ఎక్కువ పరిచయం కూడా కలిగింది. అతను అక్కయ్య బావలని గురించి ప్రస్తావిస్తుండేవాడు—మామూలు గొడవలే. నాకు ఒక్కటీ విశేషం కనిపించలేదు.

శనాదివారాల్లో, పద్మావతిగారు, నన్ను హోటలికి వెళ్లనిచ్చేది కాదు. వారింట్లోనే భోజనం, కాఫీలు. నాగభూషణంగారు కేసులు చూసుకొని, ఒక్కొక్కరోజున యింటికిరావడం ఆలశ్యమయ్యేది. పిల్లలందరూ పడుకునేవారు. పద్మావతిగారూ, నేనూ చాలాసేపు కబుర్లు చెప్పుకునేవాళ్లం.

ఒకటిరెండు విషయాలు నాకు జ్ఞాపకం వున్నాయి. ఆవిడ తరచు, తన పుట్టింటివారి స్తోత్రం సాగించేది. పెద్దక్క కోయంబత్తూర్‌లో వుంటూంది: ఆవిడ భర్త పెద్ద ఎంజనీరు; ఎనిమిదొందలు జీతం. కారూ అదీవుంది. అన్నగారు పెంపకం—సాలికి పదివేలు తెచ్చే ఆస్తికి ఆసామీ. రెండో అప్పగారి భర్త జడ్జి. మూడోతమ్ముడికి బర్మాలో వుద్యోగం. చెల్లెలు మొగుడు, డి. యి. వో; ఒకప్పగారి భర్త, యిటీవలనే చనిపోయ్యారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వుండేవారుట. మొత్తమ్మీద ఆవిడ బంధుకోటి అంతా పెద్ద హోదాలో వుంటున్నవారే; మనస్సుకి నొప్పి కలగకపోతే, ఆంధ్రదేశం అంతా, బొమ్మజెముడు కంపలా, ఆవిడ బంధుకోటి వ్యాప్తి చెందారా అని బుద్ధేస్తుంది.

రెండోసంవత్సరం—నేను కాపరం పెట్టిన యేడు—కూడా వారిని గురించి చెప్పుకోదగ్గ విశేషం వొక్కటీ నాదృష్టిలో పడలేదు. రెండో అమ్మాయి రజస్వలకావడం, నాలుగోవాడి వొడుగు, రెండో అమ్మాయికి టైఫాయిడొచ్చి, నిమ్మళించడం—అవే విశేషాలు. అప్పుడప్పుడు, పద్మావతికి, వాళ్ల పెద్ద మ్మాయిని నాకిచ్చి వివాహం చేస్తామని వుండేదా అని,క్షణం స్ఫురించేది. కాని, పద్మావతిగారి సంభాషణలవల్ల నా ఊహాలకి తావులేకుండా పోయింది. అసలు 'మా అమ్మాయి పెండ్లిచేసుకోదు.' అంది ఖచ్చితంగా. తనని మళ్ళీ జీవించమంటే, పెండ్లి చేసుకోకుండా వుండి వుందునన్న 'ధ్వని' ఆవాక్యంలో వుందని నా అనుమానం.

ఒసారి ఏదో మాట సందర్భంలో నేను యీ విషయం నాగభూషణం గారితో అనేశాను. ఆయన నవ్వి యిల్లా అన్నారు:

"అవునవును, చేసుకోదు..."

"మీ అభిప్రాయం కూడా అదేనా ?" అన్నాను.

"చేసుకోకపోవడం అమ్మాయి హక్కు, చెయ్యడం నా బాధ్యత."

"నా కర్థంకావడం లేదు."

"పద్మావతి చలాయించిన హక్కుని, అమ్మాయి విషయంలో బాధ్యతకింద మారుస్తోంది."

"అస లర్థం కావడం లేదండోయ్" అన్నాను.

"నీ విషయం చెబుతూ. నువ్వింకా ఎందుకు చేసుకోలేదు ?"

ఆయన ధోరణి తిప్పించడానికి యత్నిస్తున్నట్లనిపించి, నేనూ మరోవిషయంలోకి సంభాషణ దించేశాను.

నాగభూషణంగారు, పిల్లలూ, నేనూ-అందరం అప్పుడప్పుడు సినిమాకి వెడుతుండేవాళ్లం. మాతో ఎప్పుడూ పద్మావతిగారు వొచ్చేవారుకారు. ఎందుకో నాకు తెలీదు. ఒకరోజున అడిగేశాను. ఆవిడనవ్వింది. నా కోపం వొచ్చింది. ఆవిడ సినిమా చూడకపోతే, ఆంధ్రదేశానికేదో ముప్పు వాటిల్లినట్లు! శిఖరంపై నవ్వితే ప్రతిధ్వని వినిపించదుగా!

"కాలక్షేపానికి, సినిమాలూ, నాటకాలూ అంటూ లేకపోతే, జీవితంపై మొహం మొత్తుతుం దంటారుకదా, మీరు సినిమాల కెందుకెళ్లరండీ?" అని అడిగాను.

"ఇంట్లో సినిమా చాలకనా ?" అంది. ఇంట్లో సినిమా ఏమిటో నా కప్పుడూ అర్థంకాలేదు. యిప్పుడూ కాలేదు.

"అంటే ?"

"ఏంచెప్పను. ఇదంతా వొక సినిమాలాగుంది నాకు" అన్నది.

పద్మావతిగారికి సంసారంపై కలిగిన విముఖత్వానికి తగిన ఆధారం కనబడ్లేదు. పరిస్థితులకు మించిన వుద్రేకం, ఎప్పటికీ వాటిదే అని నా నమ్మకం.

మరోసారి మూడోవాడికి జబ్బుచేసింది. నేను, నాగభూషణంగారు, కాంపౌండర్లు కుర్రాడిని కనిపెట్టుకునే వుండేవాళ్లం. పద్మావతిగారికి మాత్రం రోజల్లా వంటింట్లోనే సరిపొయ్యేది. అబ్బాయి, ఎల్లా వున్నాడో చూడ్డానికి ఆవిడకి తీరికే కాదు.

నేను, ఆ నాలుగురోజులూ అయ్యర్ని వొంటికి పిలిపిస్తానంటే ఆవిడ వొప్పుకోలేదు. అబ్బాయి విషయం ఆవిడ అదుర్దా చూపకపోవడం కొస్త ఆశ్చర్యం వేసింది.

"పిల్లలన్న తర్వాత జబ్బులు చెయ్యకుండా వుంటయ్యా—డాక్టరుగార్లి పిల్లలకి జబ్బులకేం కొదవ!" అంది నవ్వుతూ నే. నే నప్పట్లో లోలోన విసుక్కున్నానుకూడా. ఈ సంతానం తనకి పుట్టి నట్లు మాట్లాడుతుందేం మహా! అబ్బాయికి కొంచెం తగ్గింతర్వాత, నే నన్నాను:

"మీరు చాలా పాటుపడుతున్నారు."

"ఏపాటు తప్పినా సాపాటు తప్పదుగా!" అంటూ నవ్వింది.

సాధారణంగా తల్లులు, అబ్బాయికి కొస్తంత నలతగావుంటే కంట నీరొట్టుకుంటారు. పద్మావతి విముఖత్వం ఆలోచిస్తే, యిప్పుడు అసాధారణంగా కనిపిస్తోంది. కథలు వ్రాసేవారికి, చదివేవారికీ, వ్యక్తులపై గురి, నమ్మకం కలగవు. అందరూ పాత్రలుగా నటిస్తున్నట్లు కనిపిస్తారు. వాళ్ల మాటలు నమ్మలేం. మనమీద మనకే గురి తప్పినప్పుడు, యితరులమీద తప్పడంలో ఆశ్చర్యం ఏముంది? ఓవేళ, నిజంగా ఆవిడ ఆవేదన చూసి, రాగాలెట్టినా, అదంతా నటనేనని, నేనూ, మీరూ సామర్సెట్ మాఘం కూడా అనెయ్యడానికి జంకం.

స్ఫురణకొచ్చే సంభాషణలు నాకింకేమీ కనబడటంలేదు. ఓ వేసంగిలో నాగభూషణం గారు, భార్య, పిల్లలతో వాళ్ల వూరెళ్లారు. నేనూ, వేలాయుధం పట్నంలోనే వుండిపోయాం. అతని దగ్గర నుంచి కొత్త విషయాలని గుంజదామనుకునేవాణ్ణి. ఆవిడ చాలామంచిదని, అంతవోర్పు, వోపిగ దయ దాక్షిణ్యం, యింకెవ్వరికీ వుండవనీ అతని మాటలవల్ల తేలింది. పెట్టుపోతల విషయంలో ఆవిడ అన్నపూర్ణే. భార్య, భర్త ఒక్కసారి తమాషాకైనా, తగవులాడుకున్నట్లు లేదు. అంతటి అన్యోన్యం వుంది వారి దాంపత్యంలో. నిజానికి అంతమంచితనం నమ్మడం కష్టమే ననుకుంటా.

అతిమంచివాళ్లు నాకు గిట్టరు. మరీ అందమైన స్త్రీలంటే నాకు భయం. చాలా తెలివైనవాడైనా, అతిబలశాలన్నా, ఎక్కువ ఆరోగ్యవంతులన్నా, మరీ ధనికులన్నా, నాకు తలనొప్పి. దీనికి కారణం నాకివేవీ లేవుగనక, వున్నవారంటే యీర్ష్యని, మీరూ, సామర్సెట్ మాఘం ఏకమై అంటే, నే కాదనను. అనుకూల దాంపత్యాన్ని భంగం చెయ్యడానికి సంఘం సదా యత్నాలు ఎందుకు చేస్తుందో నాకర్థమవుతుంది!

పద్మావతి, నాగభూషణం—వారి జీవితంలో, ఏదో తిరకాసుందని నాకు తెలుసు. అదేమిటో మట్టుకు తెలీదు.

ఒకరోజున స్నానానికని నేను కుళాయిదగ్గర కెళ్లాను. సబ్బుబిళ్ల పెట్టెపక్కనవున్న పళ్లవరసను చూసి అదిరిపడ్డాను. పద్మావతిగార్ని అడిగాను.

"అవా—ఆ పళ్లు డాక్టర్ గారివే" అంది.

"నే నెప్పుడూ గమనించనే లేదు సుమండీ" అన్నాను.

"డాక్టర్లకి, డాక్టర్లని గురించేం తెలుస్తుంది!" అన్నది.

కొంచెం పరీక్షగా, పద్మావతిగారి పళ్లవరసని అప్పుడు చూశాను. నిజంగా చాలా అందమైన పళ్లవరస. అసలు ఆవిడలో వున్న 'కళ', అందం, ఆ పళ్లల్లోనే వుందని మాఘం అనును.

వేలాయుధం చెప్పాడు. నాగభూషణం గారి కిందిపళ్ళలో వొకటి వంకరగా, ఎత్తుగా వుండేదిట, ఆయనదాన్ని కలికి, లాగి, లాగి, చివరకి, వరసంతా పీకించేసుకుని, కొత్తపళ్లు తగిలించుకొన్నాడుట—కొన్నేళ్ల క్రితం. ఇది విన్ననాటినుండీ, నా పళ్లపై, శ్రద్ధాభక్తు లెక్కువైనాయి.

పద్మావతిగారికి జీవితంపై వున్న విముఖత్వానికి, తన అందమైన పళ్లవరసని, మిమ్మల్ని అనుకోమనడంలేదు. డాక్టర్ చదువువల్ల, నాకు మనుషుల అస్థిపంజరాల అమరికని తప్ప, కండనీ, చర్మం సొంపునీ చూసి మురిసిపోవడం అలవాటులేదు. అస్థిపంజరానికి, నిజంగా పరిపూర్ణమైన వికృతాన్ని ఆపాదించేది, పళ్లవరస కాక మరేమిటి!

నేను శెలవలకి యింటికెళ్లినప్పుడు వారి పెద్దమ్మాయి పెండ్లి జరిగింది. తిరిగి వొచ్చాక పద్మావతిగార్ని అడిగాను.

"చెప్పండి—ఫరవాలేదు."

"మీ రెవ్వరితోనూ చెప్పరుకదా!"

"ఫరవాలేదు—చెప్పండి."

"నే నింక బ్రతకను."

"మీ కేమీ భయంలేదు. కార్డియోగ్రాఫ్ చూస్తే, నాకూ, కుట్టికి కూడా ఎంతో ధైర్యంగా వుంది. మీరు మాత్రం మానసికంగా ఏవిషయం గురించీ హైరానా పడకూడదు" అన్నాను.

"బ్రతికినా, బ్రదక్కపోయినా, నాకు ఎలాంటి చింతాలేదు. కాని డాక్టర్ గారి విషయం తెల్సుకుంటే..." వాక్యం పూర్తిచెయ్యకుండా ఆవిడ కళ్లు చెమ్మగిల్లాయి.

"ఏంచేస్తాం—అవన్నీ మరిచి పోవాలి మీరు. మీకు అన్ని విషయాలూ తెల్సును. మీరే నలుగురికీ ధైర్యం చెప్పి సముదాయించుకోవాలి." అన్నాను, ఏదో వ్యవహార రీత్యా మాట్లాడుతూ.

"డాక్టర్ గారి జబ్బు ఏమిటంటారు?" అంది ఆవిడ.

"వాసుదేవరావు, 'ఏంజినా పెక్టోరిస్' అన్నాడు కాని, నాకు, మాస్నేహితుడు కామత్ కీ, 'కారొనరీ థ్రాంబోసిస్' అని అప్పట్లో అనుమానం కలిగిందనుకోండి. కలిగినా, మేం చేసింది, ఏమీ లేదు." అన్నాను, డాక్టర్లు అప్పట్లో చేసిన వాగ్వివాదాలను స్మరిస్తూ.

"ఎవ్వరితోనూ చెప్పకండి—డాక్టర్ గారిది సహజమైన చావుకాదు."

"అదేమిటి?"

"ఆయన ఆత్మహత్య చేసుకున్నారు."

"ఆ!..."

నా కెన్నో అడగాలనుంది. ఆవిడ కళ్లు మూసింది. మళ్లా తెరవలేదు.

* * *

ఇది తెలిసింతర్వాత, నాకు నేను క్రొత్త ప్రాముఖ్యాన్ని ఆపాదించుకున్నాను. ఎవరితోనూ పంచుకోడానికి వీల్లేని రహస్యంతో మనోతీక్షణం ఎక్కువైంది. ఆ విషయం నమ్మేటందుకు ఆధారాలు నా కేమీ కనబడకపోయినా, నమ్మాలని మాత్రం వుండేది. అతీతానుభవం అనే కత్తికి పదునుపెట్టినట్లుగా వుంది. దాంతో ఎవర్ని పడితే వారిని పరికెరెయ్యొచ్చు-నరకక్కపోవడంలో, శక్తి, ప్రభావం వుంటాయి.

ఎన్నోసార్లు నాగభూషణంగారి మృత్యువు నాటి విషయాలని స్మరించి చూశాను. ఆత్మహత్య జరగాలంటే రెండు కావాలి: మొదటిది అవకాశం; రెండోది ప్రబలమైన కారణం.

అవకాశంలో తీగా వెదకడానికి వీల్లేదు. నాగభూషణం డాక్టరు; అప్పుడప్పుడు గుండెల్లో నొప్పి రావడం వుండేది. ఉపశాంతి నిమిత్తం, మార్ఫియా, పెరోనల్ మొదలయిన మత్తుపదార్థాల వాడకం వుంది. ఆ రోజు వుదయం తెల్లారకుండానే పెద్దమ్మాయి కాఫీకలపడానికి వంటింట్లోకెళ్లింది. నేను తెల్లవార్లూ మేలుకున్నట్లు యిందాకా చెప్పినా, అల్లా వోరగిలి గోడకి కాసేపైనా కునుకు తీసి వుండడం అసంభవంకాదు. నాకు బాగా జ్ఞాపకం.. ఎనిమిది గంటలకి గది వూడవడానికి పనిపిల్ల చీపురుచ్చుకొచ్చింది. గదినిండా ఇన్ జెక్షన్ ట్యూబుల పగిలిన ముక్కలు, అట్టపెట్టెలు పడివున్నాయి. వాటిని వోపక్కగా చేర వెయ్యడంలో వేలాయున్నం, చేతివేలుకి గాజుపెంకు గుచ్చుకుని రక్తంరావడం, కట్టుకట్టడంకోసం, అతను నేనూ ముందుగదిలోకి వెళ్లడం—నాకు గుర్తు. ఆ ఐదు నిముషాలలోనూ, నాగభూషణంగారు ఆత్మహత్య చేసుకొని వుండచ్చు. మరో రెండు పెరొనాల్ టేబ్లెట్సు మింగితేచాలు. లేక, వాసుదేవరావు, నిద్రకోసం క్లోరోఫారంకూడా వాడమన్నాడు—దాన్ని ఎక్కువగా వాడివుండొచ్చు. పద్మావతి చూసికూడా, తనకి ఆ మందు పర్యవసానం అర్థంగాక, వారించకపోయివుండొచ్చు; చనిపోయింతర్వాత, అర్థమైవుండొచ్చు.

ఐనా నేను నమ్మలేను. అట్లాంటిపని చేసివుంటే, లక్షణాలు బైటపడకమానవు. రెండోమారు గుండె పోటు వొచ్చినప్పుడు, ఆయనకి స్పృహవుంది. నేను చూచాను. నేను డాక్టర్ని—నాకు తెలుసు, చావుకి కారణం 'కారొనరీ థ్రాంబోసిస్' అన్నది నేనే.

వాసుదేవరావు, కుట్టి, ఘర్షణపడ్డవిషయం కూడా అదే—

ఎంజినా పెక్టోరిస్ నాలుగైదు మార్లు వొచ్చి సయం కావొచ్చు. అటుపిదప త్రాంబోసిస్ వొస్తే చావుతప్పదు.

అవకాశం సంగతి వొదిలేసి, ప్రబలమైన కారణం ఏదన్నా వుందా అంటే ఏదీ కనిపించదు. ఒకభయంకరమైన అవస్థ సంక్రమించినప్పుడు, దాన్ని ఎదుర్కొనే మార్గం కాని, మరో విధానం కాని లేనప్పుడే ప్రాణి ఆత్మహత్య తలపెడుతుంది. ఈ రెండే మార్గాలు—వీటిల్లో ఏదో వొకదానంట ప్రయాణం చెయ్యి—అన్నప్పుడు ఆత్మహత్యకి దిగరు. ఈ వొక్కటే మార్గం—కాని అటు నువ్వు పోలేవు—అన్నప్పుడే ఆత్మహత్య.

పరీక్షలో ఫేలయిన విద్యార్థికి, రెండు మార్గాలున్నాయి. మళ్లా చదివి కృతార్థుడవొచ్చు; లేక పోతే చదువు విరమించి, వుద్యోగంలోకి దిగొచ్చు. కాని వొక సినిమాస్టార్‌ని పెండ్లి చేసుకోవాలని సంకల్పించిన విద్యార్థి, ఆ సినిమాతార మరొకర్ని వివాహమాడిన విషయం తెలుసుకున్నప్పుడు, ఆత్మహత్య చేసుకున్నాడంటే—అతని దృష్టిలో అప్రబలమైన కారణమే. మరొక సినిమాతారని చేసుకుందువు గాని లేరా—అన్న వోదార్పు వెక్కిరింపైనప్పుడు మృత్యువు శరణ్యం వెదుకుతుంది. తర్కం బాగానే వుంది. కాని,

మానవహృదయం తర్క బద్ధంగా ప్రవర్తించదు. పరీక్షలో ఫేలయిన విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటాడు; సినిమా తారకోసం తహ తహ లాడిన విద్యార్థి, పక్కింటివారి నూరమ్మతో నిక్షేపంలా కాపరం చేస్తాడు.

అనారోగ్యం, రోగబాధ, భరించలేక ఆత్మహత్య చేసుకోడం లేకపోలేదు. నాగభూషణంగారు, ఆపనిచేస్తాడనుకో గలమా? పైగా అభానికి వుపశాంతి వుంది. ఆయన డాక్టరు. పిల్లలు, భార్య,—యింత సంసారం వొదులుకుంటాడా?

నాకేమీ పాలుపోక, అనేక చిత్రమైన కారణాలు సృష్టించుకున్నా. ఏదీ తృప్తి నివ్వలేదు. ఒక్కొక్కమారు, సామర్‌సెట్ మాఘం, యీ విషయాన్ని ఎట్లా సమర్థిస్తాడో వూహించేవాడిని. ఆవూహ యీ విధంగా సాగేది.

మాఘమ్ సానుభూతి పురుషులపైనా, ద్వేషం, స్త్రీలపైనా.

స్త్రీల వంచనలకు లొంగకుండా పురుషులు వారి బారినుంచి తప్పించుకుపోతారు. స్త్రీ పాత్రలకి, శరీరాలు తప్ప, మెదడు, వూహ, మానవత్వం వుండవు. ఇవన్నీ పురుషుడిసొత్తు. స్త్రీలకి కావల్సింది. సంఘంలో పలుకుబడి, హోదా, అధికారం, వీటిని సూచించే భౌతిక పరికరాలు—అంటే కార్లు, బంగళాలు, నౌకర్లు, దుస్తులు, నగలు వగైరా. వీటిని ఏ మొగాడు ఎక్కువగా సంపాదించి పెట్టగలిగితే, ఆ మొగాడికోసం, వారు శృంగారంవలని పన్నుతారు. అందరూ యీ వేటలో కృతకృత్యులు కాలేరు అట్లాంటప్పుడు, ఏదో నెపంగా, తమ అపజయానికి ప్రతీకారంగా పగసాధిస్తారు. దీనికి పురుషపాత్రలు లొంగరు. ఆ సందర్భాలలో, నిరంతరం, స్త్రీలకీ, పురుషులకీ, 'సంసారం' అనబడే సంఘర్షణ జరుగుతుంటుంది. దాని పర్యవసానం, ఎవ్వరూ నిర్ణయించలేరు. పురుషుడు గెలిచినప్పుడు, సంఘం పురోగమిస్తుంది; స్త్రీ గెలిచినప్పుడు, సంస్కృతి పతనం జరుగుతుంది.

ఈ సిద్ధాంతాల ప్రకారం, పద్మావతి దృష్టిలో, తనకి తగినభర్త కానన్న మాట నాగభూషణం. పద్మావతి వుత్తమశ్రేణికి చెందిన సంఘంలో వ్యక్తి; తనవాళ్లంతా పెద్దపెద్ద హోదాలోనివారు. ఆమె, తలంచినట్టుగా భర్త పైకి రాలేదు. రాడని తెలుసుకుంది. ఇంక తనకి జీవితంలో నిమిత్తం ఏదిక ? తనకి తగిన వాడు కాడని ఎన్ని విధాలుగానో, భర్తకి తెలియ చెప్పి వుండకపోయినా, తెలుసుకొనే అవకాశం కలగచేసివుంటుంది.

అక్కలు, చెల్లెళ్లు, సౌందర్యానికి పేరుపోయిన వాళ్లు; అందుకు నిదర్శనం, వాళ్లందరూ మంచి హోదాగల మొగాళ్లని తెచ్చుకోగలగడమే. ఆ సౌందర్యం తనకే వుందని భ్రమించి నమ్మడం, కుటుంబంపై ఎక్కువ అభిమానం వున్నవారికి ఎంతో తేలిక; పోనీ భర్త అందమైనవాడా! పెట్టుకున్న పళ్ళు. అవి తీసినప్పుడెట్లా వుంటాడో లోకానికి తెలీదు, లోకం తనని గురించిన అజ్ఞానాన్ని చాలా సంపాదించుకుంది. లోకానికి జ్ఞానభిక్ష పెట్టాలి. ఎట్లా? తనకోసం తన భార్య చేసిన త్యాగానికి తను తగడని నాగభూషణం నమ్మి, ఆత్మహత్య చేసుకున్నట్లు లోకానికి తెలిస్తే, తన ఆత్మకి శాంతి. నా కా రహస్యం

తెచ్చేసి, ప్రాణం విడిచింది. భార్య, భర్తద్వారా పొందిన సంక్షోభికీ, తట్టుకున్న అన్యాయానికీ, అడిగి మడిగి వుంకిపోవటంలో చూపిన త్యాగానికీ, నాగభూషణం విస్తుపడి, కుమిలి, ఆత్మహత్య చేసుకున్నాడని, లోకం అనుకుంటే, పద్మావతిలోని వ్యక్తిత్వం, ప్రత్యేకత, విశిష్టత, ఆమె మరణానంతర మేనా, విజయం సాధించిన వుత్తరు వాయిస్తుంది.

దీని ప్రకారం పద్మావతి, భర్త ఆత్మహత్య చేసుకున్న పుకారు, స్వార్థంకోసం పుట్టించిందనీ, నిజంగా అల్లా చేసుకోలేదనీ స్పష్టమౌతుంది. పాఠకుడి దృష్టిలో, ఆమె హేయమైందిగా తయారవుతుంది. మాఘన్‌కి, స్త్రీలోకాన్ని మరోసారి పరాభవించే అవకాశం కథద్వారా చిక్కుతుంది.

ఇల్లా అనుకోవటంలో తృప్తిలేకపోలేదు. ఆలోచించినకొద్దీ యిందులో ఎన్నో లోతులు, కోణాలు, శిఖరాలు గోచరమౌతాయి. మర్యాదలో, సంప్రదాయంలో వున్న కుళ్లు వింతరూపాలు దాలుస్తూంటుంది. ఆ స్వరూపాలని ప్రదర్శిస్తే కుళ్లుని కడిగినట్లేగా!

మరో సంవత్సరం గడిచింతర్వాత, ఎక్స్‌రే పరికరాలు కొనడానికి పట్నం వొచ్చాను. స్నేహితులని చూద్దామని జనరల్ హాస్పిటల్‌కి వెళ్లాను.

డాక్టర్ కృష్ణద్వారా, వేలాయుధం అంతక్రితం రోజే హాస్పిటల్ వొదలి, కొంచెం నింపాదిగా వుంటుంటమూలాన, యింటికి వెళ్లిన సంగతి తెలుసుకున్నాను. ఓసారి వెళ్లి చూద్దామని బైలుదేరాను. వేలాయుధం గుమ్మంలో మంచం వేయించి ఓ బొంత వేసుకుని దానిమీద పడుకుని వున్నాడు. మరో ముసిలామె అతనికి వుపచారాలు చేస్తోంది. వేలాయుధానికి సంక్రమించిన వ్యాధి పక్షవాతం. మొదట్లో తీవ్రంగావున్నా, కాస్త తగ్గి, తల, మాటిమాటికీ పంకించే "టిక్" జబ్బుగా పరిణమించింది. అతికష్టం మీద మాట్లాడ కల్గుతున్నాడు.

నాగభూషణంగారి పిల్లల విషయం మాట్లాడుకున్నాం. పెద్దమ్మాయి మొగుడు, బొంబాయిలో ఆర్. ఎ. గా పనిచేస్తున్నాడుట. నాలుగోవాడు, తాతగారి దగ్గర వుంటున్నాడుట. రెండో అమ్మాయికి, మేనరికం చేశారుట. మూడోపిల్ల కాన్వెంట్‌లో చదువుకుంటోందట.

వేలాయుధం వున్న గదిలోగోడకి, నాగభూషణం, పద్మావతి, చిన్నప్పుడు తీయించుకున్న ఫోటో తగిలించివుంది. అది చూశాను. ఆ ఫోటోలో పద్మావతిని గుర్తుపట్టడం కష్టం. చాలా నాజూకుగా, ఆకర్షణీయంగా కూడా వుందనే చెప్పాలి. ఫోటోలో బాగుండే, 'ఫొటోజెనిక్' మొహం కాబోలు. నాగభూషణాన్ని గుర్తుపట్టడం మరీ కష్టం. అతను భార్యకంటె కూడా పల్చగా వున్నాడు. అదుగో, ఆ ఎత్తుకింది పళ్ళవల్ల నోరు వికృతంగా సాగారింది.

ఆత్మహత్య విషయం వేలాయుధంతో ప్రస్తావించడానికి ధైర్యం రాలేదు. ఏదేనావుంటే బైట పడుతుందని, జబ్బు విషయాలు ప్రసంగించాను.

"సరిగ్గా ఎన్నిగంటలకి పోయాడో నీకు జ్ఞాపకం వుందా?"

"లేదండి."

"చనిపోయినప్పుడు, నువ్వు దగ్గరగా వుండి చూశావా?"

"లేదు కానండి...అంతకి ముందుగా నాకు తెలుసు......"

"అంటే?"

"చచ్చిపోతారని."

"ఎట్లా తెలుసు."

"ఏవిధంగా చచ్చిపోయాడో నాకు తెల్సండి. కాని ఎందుకండి అవన్నీ చెప్పుకోడం"

అని మౌనంలో పడ్డాడు వేలాయుధం. వేలాయుధం మాట్లాడింది అరవ తెలుగు. హాస్యాస్పదంగా ధ్వనిస్తుందని, మామూలు తెలుగులో అతని వాక్యాలు పొందుపరుస్తున్నాను.

"ఫర్వాలేదు చెప్పు, వారిద్దరూ జీవించిలేరు."

"ఆయన మామూలుగా పోవలేదండి."

"నాక్కూడా యించుమించు అట్లాంటి అనుమానం వుంది. పూర్తిగా చెప్పరాదు?" అన్నాను.

"మీ రడుగుతుండారు గనక చెబుతున్నాను. అర్సి, ఆమే చంపేసినారండి."

"ఆ!"

"అవును. నే చూశాను. కాఫీలో ఆ బిళ్ళలు వేసి యిచ్చారు. మత్తుబిళ్ళలంట—నేను చూశా

నండి, ఆట్నే కలవడం, యివ్వడం-దాంతర్వాత అర గంటలో ప్రాణం యిడిచినారు."

నే నేమీ మాట్లాడలేకపోయాను. దీని నిజానిజాలు శాస్త్రీయంగా విమర్శించే మనస్తత్వం, వాతావరణం అప్పట్లో ఏర్పడలేదు. ఐనా, వేలాయుధం చెప్పింది అబద్ధమని ఋజువు చెయ్యడానికి సంకల్పించి, అన్నింటినీ సమర్థించడం మొదలెట్టాను.

"అది మత్తుమందు—డాక్టర్ సలహాపైన నే యిచ్చింది. అందులో తప్పులేదు" అన్నాను.

"నాకూ తెల్సండి. ఆయన అప్పుడప్పుడు పుచ్చుకుంటుంటారు. ఒక్క టేబిల్లే. ఆ యమ్మగారు, నాలుగైదు కలిపినారు...అంతే కాదండి......"

"ఇంకా ఏం జరిగింది."

"నా కావేశంగానూ, భయంగానూ వుండి, దడ పుట్టావుందండి...మందునీసా సిల్కు రుమాల్లోకి వొర్లించి, అరిసుగురు, కళ్లు, ముక్కు తుడిచినారండి. సుప్పును చేతిలికి, నేను దొడ్డిగుమ్మంకాడి కెళ్లిపోయినాను."

"వేలాయుధం, నువ్వు ఆవిసని బాగా ఎరుగుదువుకదా—అంతమంచావిడ లేదనేవాడివి—ఎందుకల్లా చేసిందంటావ్?" అని అడిగేశాను.

"చెప్పమంటారా? చెప్పమంటారా?"......

అల్లా రెండుమూడుసార్లు ప్రశ్నించి, వేలాయుధం, మళ్లా మాట్లాడలేకపోయ్యాడు. పల్స్ నీరసంగావుంది. ఆయాసం ఎక్కువైంది. నేను తొందరగా హాస్పిటల్ వాన్‌కి ఫోన్ చేసి అతన్ని అందులో వేసుకుని ఆస్పత్రిలో చేర్పించాను. ఒకటి రెండు రోజులవరకూ స్పృహ లేదట. నేను వూరికెళ్లిపోయిన నెలరోజుల్లోనే అతను చనిపోయ్యాడని తెలిసింది.

ఈ విషయాలు నిజమైతే పద్మావతి పొరబడిందనుకోవల్సివొస్తోంది. ఎందుకంటే, వేలాయుధం రహస్యం కాస్తా నాకు చెప్పేశాడు.

అందుచేత యీ అపవాదు వెయ్యడానికి వేలాయుధానికి ఏదో మంచిపాకు వుండాలి. అదేమిటో వూహించవలసిందేగాని, యిదమిద్ధమని తేల్చేటందుకు ఆధారాలేవీ లేవు. భూస్వామి తత్వంపైన, కర్షకుడు—'మజ్‌దూర్' చేసే దౌర్జన్యం అనుకుందామా? కూలివాడు తనకి తెలీకుండా, యజమానులపై చూపే యీర్ష్య అందామా? కలిమిలేములకు నిరంతరం జరిగే యుద్ధానికిది జయభేరీయా? అదీ యిదీ కాక, సామర్‌సెట్ మాఘంకిమల్లే, యీ ప్రాచీన మానవుడికి, స్త్రీలోకంపైన ద్వేషమా?

పద్మావతి, భర్తని హత్యచేసిందన్న నేరంలో నిజానిజాలు పాఠకులు నిర్ణయించాలి. భర్త ఆత్మహత్య చేసుకుంటాడని పద్మావతి చాలా ఆశపడింది. కాని అల్లా జరిగే సూచనలు లేకందున, తనే ఆ పని చేసేసి, ఆత్మహత్య చేసుకున్న ప్రకారుని లోకానికి అందజేసిందన్న వాదంలో కొంతబలం లేకపోలేదు. ఓవేళ ఆత్మహత్య చేసుకున్నాడన్న తన వాదానికి సాక్ష్యాలు కూడా అవసరం అనుకుని కాబోలు, ఆ పని కాస్తా వేలాయుధం చూస్తుండగా చేసిందేమో అనుకుంటే, మరింత బలపడుతుంది. వేలాయుధం అమాయకుడు; తనంటే భక్తిశ్రద్ధలు పెంకను; అతను ఒకవేళ పసికట్టినా, అతను ఎవరికీ తెలియపరిచే ఘటం కాదని ఆమెకి బాగా తెలుసు.

కారణం యేదైనా, యీ రహస్యం బైటపెట్టేటందుకు యింతకాలం వేచివుండడం దేనికి? ఇట్లాంటి రహస్యాలు చనిపోయ్యేముందు చెప్తేనే మనశ్శాంతి కల్గుతుందిగనక, పద్మావతీ, వేలాయుధం, యింతకాలం వేచివున్నారని పాఠకులు సర్దిచెబితే నే నంగీకరిస్తాను.

ఈ వాదంలో ప్రయోజనం నాకేమీ కనబడలేదు. మాఘమ్ సానుభూతి నాగభూషణంపైనా, పాఠకుల సానుభూతి వేలాయుధంపైనావుండి, యిద్దరూ పద్మావతిని చులకనచేసి ద్వేషిస్తే, కథానుగుణ్యంగా నిలువలేకపోయినా, కథకి సాంఘిక ప్రయోజనం దొరుకుతుంది. సంప్రదాయానికి లొంగిపోయిన వ్యక్తులు, ప్రజాస్వామ్యంలో వ్యక్తిత్వ ప్రకటనకి అవకాశం లేకపోవడంవల్ల, కుతంత్రం సాగించి జీవితాన్ని మలినం చేసుకుంటారు కాబట్టే, అసాధారణ వ్యక్తులకింద ఆచారంపై విప్లవం చేసిన ప్రయోజకులకు స్థానం కల్పించి, గౌరవించే వాతావరణం కల్పించే విధి ప్రభుత్వానికీ, పాలకులకీ వుందని యీ కథలోని నీతి.

ఇల్లా 'నీతిని' కథ ప్రయోజనాన్ని పాఠకుడికి ముఖానకొట్టి తబ్బిబ్బు చెయ్యడం, ఆధునికతత్వం కాదనుకుంటాను. రాగద్వేషాలతో నిమిత్తం లేకుండా వ్యక్తుల ప్రవర్తన, పరిస్థితులకు అతీతం కానిదిగా, త్రాసులో తూచి చూపడం వుద్దేశంగా పెట్టుకున్న నేను, ఆత్మహత్యకీ, హత్యకీ అంగీకరించను. నాగభూషణం గారిది సహజమైన మరణమేనన్న నా నమ్మకానికి ఋజువు యీ కథని యింకా పెంచలేకపోవడంలో వుందనుకుంటాను.

వరమీయని వేలుపు

రిచర్డు వ్రైట్

౨

జాన్‌రీడ్ క్లబ్బులు మూసి వెయ్యటంతో పార్టీ బాంధవ్యాలన్నీ వదిలిపోయాయి. యూనిట్ సమావేశాలకు కూడా వెళ్లటం మానేశాను, అక్కడ ఏమైనా డిసిప్లినరీ చర్యలు నామీద ప్రారంభిస్తారేమో నన్న భయంచేత! అప్పుడప్పుడు నీగ్రో కమ్యూనిస్టులలో ఎవరో ఒకరు—అనుమానాస్పదులను దూరంగా ఉంచవలసిందన్న పార్టీనీతినికూడా ధిక్కరించి—నా యింటికివచ్చి పార్టీ వ్యవహారాలు, కమ్యూనిస్టులు ఒకళ్ళమీద ఒకళ్ళు తెచ్చుకొంటూన్న చార్జీలూ అవీ నాకు వివరించేవారు. బడ్డీ నీల్సన్ నాకు "పార్టీలో విద్రోహులప్రోత్సహించే, ఇంటి దొంగ" (Smuggler of reaction) అని పేరు పెట్టాడని విని ఆశ్చర్యపోయాను.

'బడ్డీనీల్సన్,' "అమెరికన్ నీగ్రోకు కమ్యూనిస్టు స్థానం సృష్టించినవాడు, క్రెమ్లిన్‌లో ఉపన్యాసాలిచ్చాడు. సాక్షాత్తు స్టాలిన్ ముందరే మాట్లాడినవాడు.

"నీల్సన్ నన్ను ఎందుకల్లా అన్నాడు?" అని అడిగాను.

"నువ్వు పెట్టి-బూర్జువా వక్రమతి పెంచేవని అతనన్నాడ"ని నాకు చెప్పారు.

"అంటే అర్థం?"

"నీ భావాలతో పార్టీని కలుషితం చేస్తున్నావని చెప్పాడు"

"ఏ విధంగా?"

జవాబు లేదు, పార్టీతో నా సంబంధం దాదాపు తుదముట్టినట్లే అని నిశ్చయించుకొన్నాను. పార్టీని వదలక తప్పదు. అంతకంతకు నామీద అపవాదులు ఉధృతం కాసాగాయి. నేను ఏమీ చలించక ఊరుకోవటంతో, నీల్సన్‌కు మరింత మండిపోయి కొత్త తిట్లు సృష్టింప సాగాడు. నేను "చదువుల జాతిసంకరుడి" నట; "ట్రాట్స్కీ పంథా ఇప్పుడే పట్టనున్న వాడ"నట" నాకు "నాయక—ప్రాతికూల్య స్వభావం ఉందని రూఢిఅయేనట—నాలో "సెరాఫిమ్ తత్వం" బలుస్తోందట- సెరాఫిమ్‌తత్వం అంటే, జీవన సంగ్రామంలోనుంచి మహాయోగినవుతుంటూ పక్కకుజారి, తాను అనింద్యుడనీ తన్నెవరూ చలింపచేయలేరనీ అనుకోటం.

పగలంతా పనిచేసి, అర్థరాత్రిదాకా వ్రాత సాగించుకుంటూ కూర్చోటంవల్ల తీవ్రమైన రొమ్ము నొప్పితో మంచంపట్టాను.

ఇల్లా జబ్బులో మంచంలో ఉండగా ఒకనాడు ప్రొద్దున్న కిటికీలుపు తట్టిన చప్పుడయింది. మా అమ్మ ఎడ్ గ్రీన్‌ను లోపలికి తీసుకొచ్చింది. నీగ్రోకమ్యూనిస్టుల నుంచి సేకరిస్తున్న విషయాలు ఏం చేస్తావని నన్ను గదమాయించి అడిగినది నీగ్రో కమ్యూనిస్టే!

మంచంలో పడుకొని అతనివంక తేరిపార చూస్తున్నాను. నన్ను పార్టీకి గర్భశత్రువుగా అతను భావిస్తున్నాడని నాకు తెలుసును. నాకు లోపల కచ్చిక్క ఎక్కుతోంది.

"జబ్బుగా ఉన్నాను చూస్తున్నావుగా! ఏం కావాలి" అని మొగాన్న కొట్టినట్లు అడిగాను.

"పార్టీనుంచి నీకొక సందేశం తెచ్చాను."

ఒకళ్ళకొకళ్ళం నమస్కారాలు - నేను చెప్పలేదు, అతనూ ఆశించలేదు. ఇద్దరిమధ్యా మందహాసమైనా లేదు. అల్లాగే నిల్చుని ఆమీద గదిఅంతా కలయ చూస్తున్నాడు.

"ఇదే, చదువులజాతి సంకరుడి నివాసస్థానం" అంటూ విషవ్యంగ్యపు కోత కోశాను.

అతను తెప్పార్చుకుండా తేరిపార చూస్తున్నాడు. అల్లాముల్చోటం భరించలేక పోయాను. మామూలు మర్యాదలు వదులుకోలేక "కూర్చో" మన్నాను. బుజాలు ఎగరవేశాడు.

"నేను తొందరలో ఉన్నాను" అంటూ మిలిటరీ ఆఫీసర్‌లా అన్నాడు.

"నాకు నువ్వు చెప్పవలసిందేమిటి?"

"బడ్డీనీల్సన్‌ను ఎరుగుదువా?"

నాకు అనుమానం వేసింది—ఇదేమన్నా రాజకీయ పన్నాగం కాదు గదా!

"బడ్డీనీల్సన్ విషయం ఏమిటి" అని, ఎటూ జవాబు చెప్పకుండా తప్పించుకొని అడిగాను. అసలు ఆనూపానూ ఏదీ తెలిసేదాకా ఔననీ కాదనీ ఏమీ చెప్పటానికి సిద్ధంగా లేను.

"నిన్ను చూడాలన్నాడు"

"ఏ విషయంలో?" అని అడిగాను. ఇంకా అనుమానం వదలలేదు.

"నీ పార్టీకార్యకలాపాలగురించి నిన్ను చూడాలనుకొంటున్నాడు."

"జబ్బుగా ఉన్నాను. నయమయ్యేదాకా అతన్ని చూడలేను." అన్నాను.

గ్రీన్ ఒక్క క్షణం అల్లా నిలిచి, మడమ త్రిప్పి, శైటేక్ నిటారుగా నడిచిపోయాడు.

రొమ్మునొప్పి నయమవగానే బడ్డీనీల్సన్‌ను కలుసుకోటానికి వెళ్ళాను. నీల్సన్ పొట్టివాడు. నల్లనిరంగు. మొగంమీద చిరునవ్వు ఎప్పుడూ తయారుగా ఉంటుంది. బండపెదవులు; దొంగచూపు; మొగం జిడ్డుకారుతూ [illegible] ఉంటుంది. మనిషి చాలాకంగారుగాను, తనని తను ఎప్పటికప్పుడు కనిపెట్టుకొని చూసుకొంటూన్నట్లు గానూ ఉంటాడు. ఏదో కడుపులోమంటను ఎప్పటికప్పుడు తొక్కిపట్టుకొంటూన్నట్లుంటాడు. చిన్న చిన్న వాక్యాలు - అడుగు బడుగుగా, ఒక భావాన్నుంచి మరొకభావానికి, కప్పగంతులు వేస్తున్నట్లుగా - మాట్లాడుతాడు. ఆ మాట్లాడటం, అతనిమనస్సు, ఒక గుదిబండ అంటూ లేకుండా స్వేచ్ఛగా, ఊహనుంచి ఊహకు అల్లుకుపోతూ పనిచేస్తున్నట్లు తోపింపచేస్తుంది. ఉబ్బసవ్యాధిఉంది. అకస్మాత్తుగా మధ్యమధ్య తెరలు తెరలుగా గురకలు పెడ్తూంటాడు. మాటలమధ్య ఉండి ఉండి, విస్కీ సీసాతీసి, ఒక గుక్క తాగుతూ, సంభాషణ సాగిస్తాడు. ప్రపంచం సగంపైగా తిరిగి వచ్చాడు. యూరోపియన్ పట్టణాలనుగురించి, అస్పష్టంగా విసురులు విసురుతూ మాట్లాడుతాడు. అతని గదిలోనే అతన్ని కలుసుకొన్నాను. సర్వప్రపంచ సామ్యవాద నాయకులలో ఒక ప్రముఖుని ముందర ఉన్నానని గమనికలో ఉందేమో, అతనిమాటలూ, చేతలూ, అన్నీ జాగ్రత్తగా వింటూ పరిశీలిస్తూ కూర్చున్నాను.

"రా! రా! హైరిట్! నిన్నుగురించి విన్నాను" అంటూ ముక్కుతో మాట్లాడాడు.

ఇద్దరం కరచాలనం చేసుకున్నాక అకారణంగా పెద్దనవ్వునవ్వాడు. అతను ఇకిలిస్తుంటే నన్నుగురించి నవ్వుతున్నాడో లేక తనలో చిరాకును కప్పిపుచ్చుకోటానికి పకపక నవ్వుతున్నాడో తెలిసింది కాదు.

"నన్నుగురించి మంచే విన్నారనుకొంటాను" అని చిన్న పేచీ వేశాను.

"కూర్చో!" అంటూ మళ్ళీనవ్వుతూ కుర్చీ చూపించాడు. "ఔను, నువ్వు వ్రాస్తావని చెప్పారు" అన్నాడు.

"ప్రయత్నిస్తున్నాను" అన్నాను.

మళ్ళీ ముక్కుతో గురక పెడ్తున్నట్టుమాట. "ఊ! నువ్వు నాయకులవు లే. న్యూమాసెస్ పత్రికలో 'క్లో లూయిస్' ను గురించి నువ్వు వ్రాసింది చదివాను. మంచిరచనే—శ్రీ దారంగాన్ని రాజకీయ దృష్ట్యా మనలో అల్లా ఇంతవరకూ ఎవర్నూ వ్రాయలేదు. హ్హా!"

నిదానిస్తూ కూర్చున్నాను. గొప్ప మేధాసంపన్నుడిని కలుసుకొంటా ననుకొన్నాను. అది ఏమీ లేదు. అయితే ఒక వేళ కావ్యకారుడేమో? కాని ఆ చిహ్నాలూ ఏమీ కనబడలేదు.

"నువ్వు రాఫ్ స్నేహితుడివని చెప్తారు" అంటూ అకస్మాత్తుగా మాట తేల్చాడు.

జవాబు చెప్పేముందు ఒక క్షణం ఆగాను. నన్ను సూటిగా ఏ విషయమూ అడగలేదు. మధ్య

ష్టంగా, ఎకసెక్కెంగా, సూచనమాత్రం చేశాడు. రాస్—"నాయకప్రాతికూల్య" నేరంక్రింద పార్టీలో విచారింపబడి బహిష్కారానికి సిద్ధంగా ఉన్నాడని విన్నాను. అల్లాంటప్పుడు కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సభ్యుడు ఒకడు, పార్టీనుంచి వెలివేయబడే వాడికి స్నేహితుడివా అని అడుగుతున్నాడంటే, కాస్తమాటమార్చి, "నువ్వు పార్టీకి నిజమైన భక్తుడవునా! కాదా?" అని అడుగుతున్నాడన్నమాట!

"రాస్ నాకేమీ ప్రత్యేక స్నేహితుడుకాదు-కాని ఎరుగుదును. నిజానికి బాగానే ఎరుగుదును" అని విస్పష్టంగా చెప్పాను.

"స్నేహితుడు కాకపోతే అంతబాగా ఎల్లా ఎరుగుదువు" అంటూ, ఆ మాటలలోని కాఠిన్యాన్ని కొంతమార్దవ పరచటానికి నవ్వసాగాడు.

"అతని జీవిత విశేషాలను వ్రాసుకొనే వాడిని అందుచేత ఇతరుల కెవ్వరికైనా ఏమాత్రం తెలుసునో అంతమాత్రం అతన్నిగురించి నాకూ తెలిసింది." అన్నాను.

"అదివిన్నానులే" అన్నాడు. "వైరిట్—అట్లా! అన్నట్టు డిక్ అనిపిలుస్తాను నిన్ను, ఏం?" అన్నాడు.

"కానీయ్" మన్నాను.

"డిక్! రాస్ జాతీయవాది"-అని ఒక నిముషం ఆగాడు. తన ఆరోపణలోని తీవ్రత నామనసు కెక్కేందుకు వ్యవధి ఇచ్చినట్లుగా—రాస్ రణతత్వం మరీ మితిమీరి ఉంటోందని అతని అర్థం.

"మేము—కమ్యూనిస్టులం—నీగ్రో జాతీయతను, ఐతిహాసికంగా గొప్పది చెయ్యటానికి లేము"

"అంటే అర్థం?" అని అడిగాను.

"మేం, రాస్‌ను ప్రచారంలోకి తేవటంలేదు" ఇప్పుడు సూటిగా చెప్పాడు.

"రెండు విభిన్న విషయాలు మాట్లాడుతున్నాం అనుకొంటాను. రాస్ రాజకీయంగా మీ ప్రతికక్షి గాబట్టి అతన్ని ప్రచారంలోకి తేవటానికి మీకు సంకోచం ఉండవచ్చును. కాని నాకు రాస్ రాజకీయాలతో సంబంధం లేదు. కలప నీగ్రోతత్వంలోని కొన్నికొన్ని గుణాలు అతనిలో మూర్తీభవించినట్లు నా కనిపించింది. అతని జీవితంలో ఒకఘట్టం కథగా వ్రాసుకొని అప్పుడే అమ్ముతున్నాను కూడా."

నీల్సన్ చలించాడు "ఏమిటా ఘట్టం" అని ఆదుర్దాగా అడిగాడు.

"అతని పదమూడో ఏట అతనికి కల్గిన కొన్ని చిక్కుల విషయం కథ"

"ఓ! అంతేనా! రాజకీయమేమో అనుకున్నాను" అంటూ భుజాలు దించుకున్నాడు.

"అదే! మీరు పొరపాటు పడుతున్నారని చెప్తున్నానుకదా! నా రచనలద్వారా మీతో నేను కొట్లాడా లనుకోటంలేదు. నాకు రాజకీయ ఆశయాలు ఏమీ లేవు. ఆ విషయం మీరు నమ్మితీరాలి. నీగ్రో జీవితాన్ని చిత్రించటమే నా ప్రయత్నమంతా" అని విశదీకరించాడు.

"రాస్ జీవితరచన పూర్తిచేశావా?"

"లేదు. ఆ ప్రసక్తి మానుకొన్నాను. మన పార్టీ సభ్యులే నన్ను అనుమానంతో చూసి నాతో మాట్లాడ్డానికి భయపడేవారు."

అతను నవ్వాడు. మళ్లీ సాగించాడు.

"డిక్! మనకు బలగం తక్కువగా ఉంది. ఇప్పుడు చాలా విషమపరిస్థితుల నెదుర్కొంటున్నాం."

"పార్టీ ఎప్పుడూ విషమపరిస్థితుల నెదుర్కొంటూనే ఉంటుంది" అన్నాను.

అతని చిరునవ్వు మాయమయింది. తేరిపార జూశాడు.

"డిక్, వట్టే భ్రష్టవిశ్వాసివి అయిపోలేదు కదా?"

"లేదు. కాని నే చెప్పింది నిజమే. ప్రతివారం, ప్రతినెలా, ఏదోఒక విషమపరిస్థితి ఉంటూనే ఉంటుంది."

"నువ్వు బలేవాడివే" అంటూ నవ్వుతూ దుర్ఘురించాడు. "కాని మన కిప్పుడొక పని ఉంది. మన పనిఅంతా మారుస్తున్నాము. ఇప్పటి అపాయం ఫాసిజం—ప్రపంచప్రజ లందరకూ కూడా."

"నాకు తెలుసు" అన్నాను.

"ఫాసిస్టులను మనం ఓడించితీరాలి" అంటూ మళ్లీ ఉబ్బసపు గురకలు పెట్తున్నాడు.

"నీ విషయం, నీ సామర్థ్యం అంతా చర్చించుకొన్నాం. నువ్వు మాతో పనిచేయాలని కోరు

తున్నాం. మన సంకుచిత విధానాలనుంచి తెంచుకొని బయటపడి మన సందేశాన్ని, మతస్థులకు, ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, మధ్యతరగతి వర్గాలకూ—సర్వులకూ అందచేయాలి" అన్నాడు.

"నన్ను నానా దుర్భాషలాడారు. అదే నా సంకుచిత పద్ధతులలోనుంచి తొలుపడటం" అని మెత్తగా అన్నాను.

"మర్చిపోదూ" అన్నాడు.

నన్ను దుర్భాషలాడిన విషయం కాదనలేదు. అంటే ఇప్పు డిలని మాట వినకపోతే, మళ్లీ నవ మాత్రాలు ప్రారంభమవుతా యన్నమాట.

"నేను ఈ పరిస్థితుల్లో ఇముడుతా ననేది నాకే సందేహం" అని బైటపడి చెప్పేశాను.

"నీకు ఒక ముఖ్యమైన పని అప్పగిద్దామను కొంటున్నాం."

"నన్ను ఏంచెయ్యమంటారు ?"

"జీవనవ్యయం పెరుగుదల అరికట్టేందుకు ఒక కమిటీ నిర్మాణాన్ని నీకు అప్పచెప్తున్నాం" అన్నాడు.

"జీవితవ్యయం పెరుగుదలా ? ఆ విషయం నాకేం తెలుసు" అంటూ అడిగాను.

"తేలికే. నువ్వు నేర్చుకోగలవు" అన్నాడు.

అప్పుడు ఒక నవల రచన, మధ్యంలో ఉన్నాను. కిరాణావస్తువుల ధరల జాబితాలు తయారు చెయ్యమని అతను నాకు పురమాయిస్తున్నాడు. "నేను చేస్తూన్నపని అతని లెఖ్ఖలోకే రావటం లేద"ని అనుకొన్నాను, చివరికన్నాను:

"కామ్రేడ్ నీల్సన్! ఏమంత చెప్పుకోదగ్గ రచన లేమీ ఇంతవరకూ చేయని రచయితకు సాహిత్యంలో చాలా సందేహాస్పదమైన స్థానం ఉంటుంది. ఇప్పుడు నేనూ అదేస్థాయిలో ఉన్నాను. అయితే నేనేదో వ్రాయగలననే అనుకొంటున్నాను. నాకేమీ ప్రత్యేక సౌకర్యాలు చూపమని మిమ్మల్ని అడగటం లేదు. కాని ఇప్పుడు నేనొక గ్రంథరచనలో ఉన్నాను. దాదాపు ఆరునెల్లల్లో పూర్తిచేయగలననే ఆశిస్తున్నాను. అధమం బా ఆశ అడియాసలనీ, నేను రచయితను కాదలచుకోటం పొరపాటనీ, నాలో నాకన్నా నిశ్చయం కలిగేదాకా ఆగండి. ఆ తర్వాత సంపూర్ణంగా మీ పనిలోనిమగ్నమను కాగల్గుతాను."

కుర్చీ తిప్పుకుంటూ, ఏదో చిరాకుపెట్టూన్న దోమను తోలుతూన్నట్టు చెయ్యి విదిలిస్తూ "డిక్, ప్రజాసమూహాలలోకి చొచ్చుకుపోవాలి" అన్నాడు.

"నా రచన కొంత చూశారుకదా! నాకు ఒక అవకాశం ఇచ్చి మానీమాత్రం విలువైనా అందులో కనబడలేదా ?" అని అడిగాను.

"పార్టీ నీ ఇష్టాయిష్టాలను పరకుచేస్తూ కూర్చోలేదు" అన్నాడు.

"బహుశా, నేను పార్టీలో చెందనేమో" అని పూర్తిగా అనేశాను.

"అబ్బెబ్బే, అల్లా అనకు" అని ముక్కాడు. నావంక చూసి, "అంత పెకుసుమనిషి వేం"అన్నాడు.

"విషయాలు నాకు ఎల్లా తోస్తాయో అల్లాగే చెప్పటం నాకు అలవాటు. ఇప్పుడైనా మీతో సమమైన పద్ధతి తెలిసికొని మరీ బయలుదేర్దామను కొంటున్నాను. పార్టీలో పిచ్చి పిచ్చి అల్లరులఅభాండ్రాలు ఇప్పటికే చాలా పడ్డాను." అన్నాను.

నవ్వి సిగరెట్ వెలిగించాడు.

"డిక్! నీతో వచ్చిన తిప్పలేమిటంటే, నువ్వు మరీ ఉత్తరాది తెల్లజాతి రచయితలతో ఎక్కువ కలిసి తిరిగావు- నీమాటకూడా అచ్చు వాళ్లలాగే ఉంటుంది. నీస్వజాతివాళ్లని నువ్వు తెలుసుకోవాలి" అన్నాడు.

"నేను తెలుసుకొన్నాననే అనుకుంటున్నాను" అన్నాను. ఈ మనిషితో ఏనాడూ, నేను యథార్థ విషయాలు మాట్లాడటం అసంభవమేమో ననిపించింది.

"దక్షిణాది నీగ్రోలలో ముప్పాతికవంతు జనం ఇళ్లల్లో స్వయంగా ఉండి తిరిగి వచ్చాను"అన్నాను.

"కాదు. నువ్వు వాళ్ళతో కలిసి పని చెయ్యాలి." అన్నాడు. "నేను రాస్‌తో కలిసి పని చేస్తూంటే నే నన్ను గూఢ చారి అని అనుమానించారు."

ఇంక తీవ్రంగా చెప్పాడు. "డిక్, నువ్వీ పని స్వీకరించాలని పార్టీతీర్మానించింది" అన్నాడు

నేను మాట్లాడలేదు. అతను చెప్పినమాటలు అర్థమయాయి. పార్టీ తీర్మానమంటే, కమ్యూనిస్టుకు, పార్టీనుంచి తిరుగులేని ఆజ్ఞాపత్రము. దాన్ని ఎదిరించటమంటే, పార్టీ పని చేయగల సామర్థ్యాన్నే పగలగొట్టటమన్నమాట. సూత్రప్రాయంగా నేనూ యీ విషయం మునుపు ఒప్పుకొనే ఉన్నాను. కార్మిక జనం, రాజకీయశక్తికి ఉపాధులను సృష్టించుకోవాలంటే, కార్యరంగంలో ఐక్యత సాధించుకొంటేనే కాని సాధ్యం కాదు. శతాబ్దాల తరబడి నలగతొక్కబడి, విభజితులై, నైతికపతనంపొంది, తప్పత్రోవల మళ్ళించబడి, అలా సర్వస్వము కోల్పోయిన, ఈ దౌర్భాగ్యప్రజ, ఒకప్పుడు నేను ఉన్నట్టుగానే, ఐహిక ప్రపంచమంటేనే విశ్వాసహీనులు గాకతప్పదు. అల్లాంటివాళ్ళల్లో ఏమాత్రం, కొంచెం, ఆశేది కుదుర్చాలన్నా, కమ్యూనిస్టుల విధానమే ఏకైక విధానమని చారిత్రికంగా కూడా నిరూపితమయింది. అందుచేత, ప్రస్తుతం ఈ సంభాషణసారాంశం, నీల్సన్ నన్ను, నువ్వుకమ్యూనిస్టువు అవునా కాదా, అని సూటిగా అడుగుతున్నాడన్నమాట. నాకు కమ్యూనిస్టుగా ఉండాలనే ఉంది. కాని నాపద్ధతిలో కమ్యూనిస్టుగా ఉండాలని ఉంది, ప్రజల హృదయాలను 'మేల్కొల్పి' వాళ్ళ హృద్గతకోరికలను తీర్చి దిద్దాలని నా కోరిక. కాని నీల్సన్‌తో ఈ మాట చెప్పలేను. చెప్పితే ఊర్కే ఒక ముక్క ముక్కేవాడు.

"ఈ కమిటీ నిర్మాణకలాపం అంతా జరిపి ఎవరికైనా అప్పచెప్పుతాను" అన్నాను.

"నీకీపని చెయ్యాలని లేదా, ఏం?"

"లేదు" అన్నాను ఖచ్చితంగా

"అయితే దక్షిణ స్పేటలో, మరేపని చెయ్యాలని ఉంది" అని అడిగాను.

"నీగ్రో కళాకారుల సంఘం నిర్మించాలని కోరిక ఉంది."

"కాని ఇప్పుడు పార్టీకి అదేం అవసరం లేదు.

మాట్లాడకుండా లేచాను. తను కోరిన కమిటీ సమకూర్చాకి కూడా నన్ను వదిలాలని అతనికి లేదని తెలుస్తూనే ఉంది. "నాకు మీకూ రాంరాం" అని చెప్పేద్దామనిపించింది, కాని పరిస్థితుల నప్పుడే ఒక కొలిక్కి తేవటానికి నేను సిద్ధంగా లేను. బైటికి వచ్చేసాను—నామీద నాకు కోపంవచ్చింది; అతని మీదవచ్చింది; పార్టీమీద వచ్చింది—సర్వం ఒళ్లు మండిస్తోనేఉంది. ఏమైతే నేం—పార్టీ ఆజ్ఞ ధిక్కరించలేను—మనఃస్ఫూర్తిగా స్వీకరించనూ లేను—అన్నీ ఆలోచించేందుకు వ్యవధికోసం—రచన సాగించుకునే వ్యవధికోసం—ప్రస్తుతానికి, విషయాన్ని తప్పించుకొని వాయిదా వేసుకొన్నాను.

౫

రాత్రుళ్లు ప్రొద్దుపోయేదాకా సమావేశాలు జరిపే పని ఉండేది. చర్చలు జరుపుతూ ఉండేవి. లేదా ఇతర కమ్యూనిస్టులకు సహాయంగా దక్షిణ స్పేటల నీగ్రోల సమావేశాలను, కార్యకలాపాలను నడిపించటానికి వెళ్ళవలసివచ్చేది. ఇళ్ల ఇబ్బందిని గూర్చి చర్చలు సాగించాము. పట్టణ అధికారులు, బహిరంగ విచారణలు జరిపి నీగ్రోల పరిస్థితులను తెలుసుకొనేటట్లు చెయ్యటమెలాగా, అని విధానాలు ఆలోచించేవాళ్లము. రోజురోజూ, పంది మాంసం ధరల జాబితాలు తయారుచేసుకొంటూ లోపల పళ్లు కొరుక్కొంటూ, ఇంటిదగ్గిరుండి సాహిత్య రచనలు సాగించుకోలేక పోతున్నానే, అని కుములుతూ ఉండేవాణ్ణి.

నీల్సన్ నాకన్న తెలివైనవాడు. నేను అతని ఎదుటబడి ఎదుర్కొనేందుకు సిద్ధంకాక ముందే, తను నన్నెదుర్కొన్నాడు. ఒక రాత్రి నీల్సన్‌ను ఒక స్నేహితుణ్ణి కలుసుకోవలసిందని నాకు కబురు చేశారు. దక్షిణస్పేటలోనే ఒక హోటలులో సమావేశం. ఒక పసిమి వర్ణపు వ్యక్తిని, నెపోలియన్ లాగా తయారయిన వాణ్ణి, ఒక "స్నేహితుడని" నీల్సన్ నాకు పరిచయం చేశాడు. అతనికి కళ్ల అద్దాలు ఉన్నాయి. ఎప్పుడూ ఏదో పెద్ద ఆలోచనలో ఉండేవాడిలా, ఆ బంపె పెదవుల్ని గట్టిగా మూసుకొని ఉంటాడు. అతి నెమ్మదిగా, చాలా ఆచీ తూచినట్లు, ప్రతిమాటకు, ఆ మాటలు మోయలేని ఏదో మహార్థం ఉన్నట్లు, మాట్లాడేవాడు. చాలా చప్పచప్పని విషయాలే మహా గంభీరకంఠంతో ప్రవచించేవాడు. తన పేరు స్మిత్ అనీ, వాషింగ్టన్ నుంచి వస్తున్నాననీ, ఇప్పుడున్న నీగ్రో సంస్థలన్నిటినీ, కూడ

గట్టుకొని ఒక సంయుక్త నీగ్రో మహాసంస్థను, విస్తృతంగా కార్యదీక్షలను సిద్ధింప చేసుకొనేందుకు, నిర్మించే ప్రయత్నంలో ఉన్నాననీ, వివరించాడు. ముగ్గురం ఒకళ్ల మొగాలు ఒకళ్లు చూసుకొంటూ కూర్చున్నాం. నాకు తుది అవకాశం ఒకటిఇచ్చి చూడబోతున్నారనీ, ఇది నేను స్వీకరించకపోతే ఇక ప్రత్యక్ష యుద్ధమేననీ నాకు స్ఫురించింది.

నాటకంలో అడిగినట్టు, అకస్మాత్తుగ, "వైట్, నిన్ను స్విట్జర్లాండ్ పంపిస్తాం. ఏమంటావ్" అని స్మిత్ అడిగాడు.

"వెళ్ళటం నాకూ ఇష్టమే, కాని నేను ఇక్కడ పనిలో మునిగి ఉన్నాను" అన్నాను.

"ఆపని ఆపుకోవచ్చునులే — ఇది చాలా ముఖ్యం" అన్నాడు నీల్సన్.

"యువజనప్రతినిధిగా వెళ్తావు. అక్కడనుంచి నువ్వు సోవియట్ యూనియన్‌కు కూడా వెళ్లవచ్చును" అన్నాడు స్మిత్.

"వెళ్ళాలంటే నాకూ చాలా ఇష్టమే. కాని ఇప్పుడు వెళ్ళటం వీలుపడదు. ఇప్పుడు వ్రాసుకొంటూన్న వ్రాతలు మధ్యలో ఆపుకోలేను" అని మనసులో మాట చెప్పేశాను.

ముగ్గురం నిశ్శబ్దంగా సిగరెట్ పొగలు వదులుతూ కూర్చున్నాం.

"నేను ఏం అనుకొంటున్నానో, నీల్సన్ నీకు చెప్పాడా" అని స్మిత్‌ను అడిగాను. స్మిత్ జవాబు చెప్పకుండా చాలా సేపు నావంక తేరిపార చూశాక. చివరకు తుపుక్కున ఉమ్మేసి "వైట్! నువ్వొట్టి మూర్ఖుడవు" అన్నాడు.

ఛఱ్ఱున లేచాను. స్మిత్ మొగం త్రిప్పేసుకొన్నాడు. ఒక్క పిసరుకోపం పెరిగితే అతని ముక్కుమీద గుద్దేసి ఉండేవాడిని. నీల్సన్ గుఱ్ఱు గఱ్ఱుమంటూ వకిలి నవ్వు నవ్వుతున్నాడు.

"తిట్లతో అవసరం ఉందా?" అంటూ వణికిపోతూ అడిగాను.

చిన్నప్పుడే, ఈమాటే, ఎవరన్నా అని ఉంటే, నెత్తురు వరదలయ్యేదాకా ఎల్లా పోట్లాడేవాడినో నెమరేసుకొంటూ నుల్చున్నాను. కాని ఇప్పుడు పెద్దమనిషినయ్యాను. కోపం సంబాళించుకోటం, ఉద్రేకాలు అణచుకోటం కొంత నేర్చుకొన్నాను. "శాంతించు - ఈమాత్రంతో ఎవిరితిరి కాకు!" అంటూ నన్ను నేను ప్రబోధించుకొన్నాను.

టోపీ నెత్తి పెట్టుకొని బైటికి నడిచాను. "గుడ్ బై" అన్నాను.

* * *

మరొక యూనిట్ సమావేశానికి హాజరయ్యాను. ఉపన్యాసకులలో నా పేరు చేర్చమని కోరాను. వెంటనే చేర్చారు. సమావేశానికి నీల్సన్ వచ్చాడు. ఎవాన్స్, ఎడ్ గ్రీన్లు, ఉన్నారు. ఉపన్యాసాలలో నావంతు వచ్చేటప్పటికి లేచి నిలబడి మాట్లాడసాగాను.

"కామ్రేడ్స్, గత రెండుసంవత్సరాల నుంచీ, ప్రతీరోజూ మీలో చాలామందితో కలిసి పని చేస్తూ, నే ఉన్నాను. కాని కొన్నాళ్ల క్రితంనుంచి, పార్టీలో నాపరిస్థితి క్లిష్టంగా తయారయింది. అల్లా ఎందుకయిందంటే దానికి చాలా పెద్దగాథ ఉంది. కాని అదేమీ ఇప్పుడు నేను చెప్పను. చెప్పే ప్రయోజనమూ లేదు. కాని నాక్లిష్టపరిస్థితికి ఒక పరిష్కారమార్గం నాకు గోచరించిందని హృదయపూర్వకంగా చెప్పకొంటూన్నాను. ఈనాడే, ఈరాత్రే, పార్టీ సభ్యుల జాబితాలో నాపేరు కొట్టేయ వలసిందని అర్థిస్తున్నాను. ఏవిధమైన పార్టీ తత్వ విభేదాల వల్లా నేనీమాట చెప్పటంలేదు. పార్టీ తీర్మానాలకు కట్టుబడి ఉండటానికి నాకు ఇష్టం తప్పిపోయింది. అదే, అసలు కారణం. పార్టీ ప్రభావంమాత్రం ఉన్న ఇతర సంస్థలలో నా సభ్యత్వం ఉంచుకోవాలనే ఆశిస్తున్నాను. ఆ సంస్థలలో పార్టీ ప్రోగ్రామ్ ప్రకారమే సంచరించుకో గలను. నేను ఏ సదభిప్రాయంతో ఈమాటలు అంటున్నానో ఆ సదభిప్రాయంతోనే వీటిని స్వీకరించగలరని ఆశిస్తున్నాను. బహుశా ముందెప్పటికో పార్టీనాయకులను కలుసుకొని ఏయేపనులు చేయటానికి నాకు ఎక్కువ సామర్థ్యం ఉంటుందో సంప్రదించుకోగలననుకొంటాను."

నేను కూర్చొనేటప్పటికి అంతా నిశ్శబ్దంగా గంభీరంగా కూర్చొని ఉన్నారు. నీగ్రో కార్యదర్శి అలజడిపడి నీల్సన్, ఎవాన్స ఎడ్ గ్రీన్ల వంక పక్క చూపులు చూడసాగాడు. చివరకు "కామ్రేడ్

బ్రిటిష్ నివేదిక మీద ఏమైనా చర్చ జరగవలసి ఉందా ?" అని అడిగాడు.

"కామ్రేడ్ బ్రిటిష్ నివేదికపై చర్చను వాయిదా వేయాలని ఉపపాదిస్తున్నాను" అన్నాడు నీల్సన్. ఏకగ్రీవంగా అంతా నీల్సన్ మాటకు అనుకూలంగా ఓటు చేశారు. ఆ నిశ్శబ్ద మధ్యంలో చుట్టూ కలయచూశాను. లేచి నా టోపీ అందుకొన్నాను.

"ఇక నేను వెళ్ళివస్తాను" అన్నాను.

ఎవరూ మాట్లాడలేదు. ద్వారం తీసి నడిచి బైటపడి చీకట్లోకి నడిచాను. భుజాలమీదినుంచి ఒక పెద్ద బరువు వదిలిపోయినట్లుగా అనిపించింది. స్వతంత్రుడనయ్యాను. ఆ అవటంలోకూడా చాలామర్యాదగా, సూటిగా ప్రవర్తించాను. ద్వేషం తెచ్చుకోలేదు. పడిన బాధల ఊసు ఏమాత్రమూ ఎత్తలేదు. ఎవరినీ నిందించలేదు. మునుపటి విశ్వాసాలను వేటినీ కాదనలేదు.

మరునాటి రాత్రి ఇద్దరు నీగ్రో కమ్యూనిస్టులు మాయింటికి వచ్చారు. యూనిట్ సమావేశంలో జరిగినదేమీ తెలియనట్లే నటించసాగారు. జరిగినదంతా నెమ్మదిగా వాళ్ళకు చెప్పకున్నాను.

"నువ్వు చెప్పేదానికి నీల్సన్ చెప్పేదానికి ఎక్కడా అతికటం లేదే" అంటూ ఆ రావటంలో ఉద్దేశం ఏమిటో బైటపెట్టుకొన్నారు.

"నీల్సన్ ఏం చెప్పాడు." అని అడిగాను.

"నువ్వు ట్రాట్స్కీయిస్టు ముఠాతో లాలూచీ అయావనీ ఇతర పార్టీ మెంబర్లనుకూడా పార్టీ వదిలేసి నీతో కలిసిరావాలని ప్రబోధించావనీ చెప్పాడు."

"ఆ !" అని తెల్లబోయాను. "పచ్చి అబద్ధం. నా సభ్యత్వం వదిలించాలని మాత్రమే కోరాను. రాజకీయవిషయాలు ఏమీ ఎత్తనే లేదు" అన్నాను. కూర్చుని ఆలోచించటం మొదలు పెట్టాను. "చూడండి. బహుశా పార్టీతో విడిపోవటం ఇంతకన్న నిక్కచ్చిగా, అఃకతికలు రాకుండా చేసుకోవాలనుకొంటాను. నీల్సన్ ఇల్లా వ్యవహరిస్తే, రాజీనామా పంపుకోవాలనుకొంటాను."

"రాజీనామా ఇవ్వటానికి వీల్లేదు" అన్నారు.

"ఏం, ఎందుచేత ?" అని అడిగాను.

"కమ్యూనిస్టుపార్టీనుంచి ఎవళ్ళూ రాజీనామా యివ్వటానికి వీల్లేదు."

వాళ్ళవంక చూసి నవ్వాను.

"ఏమిటి పిచ్చిగా మాట్లాడుతున్నారు" అన్నాను.

"నువ్వు రాజీనామా పెట్టేట్టయితే, నీల్సన్ ముందే నిన్ను పబ్లిక్‌గా పార్టీనుంచి బహిష్కరించి, నీకాకాస్త ఆశ్రయం కూడా లేకుండా చేస్తాడు."

నాకు మండుకొచ్చింది. నేను, యూనిట్ సమావేశంలో చెప్పిన స్వల్పవాక్యాలనే స్వీకరించలేనంత, బలహీనంగా, ఆత్మవిశ్వాసరహితంగా ఉందా, పార్టీ! ఈ కుటిలనీతులు ఎవరికి కావలసి వచ్చాయి? అంతలో చప్పున నాకు స్ఫురించింది. ఇది పూర్వపు రష్యాజారుల కాలంలో రష్యన్‌కమ్యూనిస్టుపార్టీ అజ్ఞాతవాసంలో పెరుగుతున్నప్పుడు, ఈ కుటిలనీతులనే పాలించింది. కమ్యూనిస్టుపార్టీ నన్ను నైతికంగా హతం చెయ్యాలని తలపెట్టింది—నేను తన ఆజ్ఞలకు కట్టుబడిఉండ నిశ్చయించలేదు కనుక! నా కామ్రేడులు, ఇక్కడి యథార్థ పరిస్థితులకు సంబంధం లేని, ఒక నాటకకలాపం, ఆడుతున్నారని నాకు స్పష్టమయింది.

"అబ్బాయిలూ! నీల్సన్‌తో చెప్పండి. ఉన్నదున్నట్లుగా వదిలిపెట్టి ఊరుకొన్నాడా సరేసరి! కాదూ నాతో తగాదా పెట్టుకొంటాడా, ఏమైనా సరే అంతు చూసితీరుతానని చెప్పండి. నేను బహిరంగంగా పోట్లాటకు రాలేననుకొంటున్నాడేమో— అదంతా వట్టిభ్రమ అని చెప్పండి" అన్నాను.

నా మాటలు నీల్సన్‌కు అందాయో లేదో తెలియదు. బహిరంగంగా నామీద నిందారోపణ లేవీ జరగలేదు. కాని పార్టీవర్గాలలో మాత్రం తుఫాను రేగింది. నన్ను స్వామిద్రోహిఅనీ, నిలకడలేని మనిషీ, నమ్మకం నిలబెట్టుకోలేక పోయాననీ ముద్రలు వేశారు.

నా కామ్రేడ్స్ నన్ను ఎరుగుదురు. నా కుటుంబాన్ని ఎరుగుదురు. నా స్నేహితుల నెరుగుదురు. నేను అనుభవిస్తున్న దుర్భర దారిద్ర్యం ఎరుగుదురు.

కాని నేను వ్యవహరించిన స్వతంత్ర విధానం అంటే ఉన్న భయాన్నిమాత్రం ఏనాటికీ నెగ్గలో

లేకపోయారు. ఆ "స్వతంత్రం", జీవితం, నా వరవరాలను ఎక్కించి, అస్థిగతం చేసింది.

౬

రిలీఫ్ అధికారులు నన్ను "సౌత్ సైడ్ బాయిస్ క్లబ్" నుంచి ఫెడరల్ నీగ్రోథియేటరు ప్రచార శాఖకు బదిలీచేశారు. పార్టీచర్యల సంరంభంలో పాల్గొనే అవకాశం కోసం ఆరోజుల్లో చాలా పరితపించాను. కానీ పార్టీకలాపం అంతా ఒకళ్ళనొకళ్ళు దుమ్మెత్తిపోసుకోటాలు, నేరారోపణలు, ప్రతినేరారోపణలూ—ఇల్లాగే ఉంటూండేదనే విన వచ్చేది.

"ఫెడరల్ నీగ్రోథియేటర్" అప్పటికి, మామూలునాటకాలు చాలా వేసి ఉంది. కాని అవన్నీ తెల్లదొరల మధ్యయుగపు నాటకాలే! వాటిలోనే దొరలను నీగ్రోలనుగా చేసి, కొన్ని ఆటవిక రంగాలూ, మంత్రతంత్ర ప్రకరణాలూ, కలిపి, ఆఫ్రికన్ వాతావరణం నాటకంనిండా క్రిక్కిరిసి పోయేట్లు కుక్కి, అస్తవ్యస్తంగా ఆడించేవారు. ఈ నాటకాల శాఖ చూసే ఆవిడ, ఒక పురోమనస్తత్వం ఉన్న ఆడఆమె. వర్తమాన నీగ్రోసమస్యలున్న మంచి నాటకాలు, కల్లోలాలు లేవదీస్తాయని చెప్పి, మామూడవన్నా చూసేవారు కారు. అక్కడ దాదాపు నలభైమంది నీగ్రోనటులు నటీమణులూ, తమ శక్తి సామర్థ్యాల ప్రదర్శనకు తగిన అవకాశం లేక కునుకుతూ కాలక్షేపం చేస్తూండేవారు.

ఇక్కడ ఇంతప్రశస్తమైన నటవాకాశాలన్నీ అంతా వృథాచేస్తున్నారని అనిపించింది. నీగ్రోల యాథార్థస్థితిని, మంచి రసవంతమైన నాటకాలతో, ఎవరూ ఇంతకుముందు ఊహించనంత ప్రశస్తంగా, ప్రదర్శించవచ్చుననిపించింది.

అధికారులకు తెల్పాను. ఆ తెల్లదొరసాని యాజమాన్యం మార్చాలన్నాను. ఆవిడపెట్టిన పద్ధతులుకూడా మార్చుకొని, యథార్థస్థితుల్లోకి రావాలని నివేదించాను. నామాట వింటామని అన్నారు.

నెలరోజుల్లో ఆవిడ మారిపోయింది. సౌత్ సైడ్ నుంచి "లూప్" అన్న పేటకు మారాము. అక్కడ మంచి నాటకంహాలు కూడా మాకు సమకూడింది. చార్లెస్ డిప్సీస్ అన్న అనుభవశాలియైన యూదు దర్శకుని, ఆ అధికారులకు చెప్పి మానాటక సమాజం దర్శకునిగా తెప్పించాను. డిప్సీస్‌తో దీర్ఘంగా చర్చించి, మేం చెయ్యగలపని యేదో, ఆ ప్రయోజనాలన్నీ వివరించాను. ఏకాంకనాటికలు మూడుకలిపి తొలి ప్రదర్శనం ఇద్దామని ఒప్పించాను. ఆ నాటికలలో పాల్ గ్రీన్ రచించిన "హిమ్స్ టు ది రైజింగ్ సన్" ఒకటి. అది చాలా ఉజ్జ్వలమైన,రసవత్తరమైన, ఏకాంక నాటిక. దక్షిణాదిని, నీగ్రోలకానిస దుఃస్థితిని చాలా గాఢంగా ప్రదర్శించిన నాటిక.

నేను చాలా ఉత్సాహ సంతోషాలతో ఉన్నాను. చివరికి ఈనాటికైనా నా ఆదర్శాలను భావాలను ఆచరణలో పెట్టిందుకోగలుగుతున్నాను. "నీగ్రో నాటకరంగాన్ని" ప్రబలంగా సృష్టించుకొని పెంపుచేసుకొనేందుకు అపారమైన అవకాశం నిజంగా లభించిందనే నమ్మాను.

పాల్ గ్రీన్ నాటకం కాపీలుకొని నటులకందరికీ ఇచ్చి వాళ్లవాళ్ల పోర్షన్లు చదువుకొని రమ్మన్నాను. మంచి ఉత్సాహంతో వినటానికి కూర్చున్నాను.

ఏం జరిగిందో తెలియదు. నీగ్రోనటులంతా "పెప్పెప్పె! మెమ్మెమ్మె!" అంటూ తపటపటం మొదలు పెట్టారు. చివరికి ఆపేశారు. డీప్సీసుకు భయమేసింది. ఒక నీగ్రోనటుడు లేచాడు.

"డీప్సీస్‌గారూ, ఈనాటకం మాకు చాలా సిగ్గుచేటుగా ఉంది. అమెరికన్ ప్రజలముందు ఇల్లాంటి నాటకం మేము ఆడలేము. అసలిల్లాంటి పరిస్థితులు దక్షిణాదిని ఉన్నాయని నేను అనుకోను. మమ్మల్ని ప్రజలు అభిమానించేటందుకు నాటకాలు మాకు కావాలండీ!" అన్నాడు.

"మీ కెల్లాంటి నాటకం కావాలి" అన్నాడు డీప్సీస్.

వాళ్లకు తెలియదు. ఇన్నాళ్లూ వీధిభాగోతాలలోనూ, హాస్యనాటకాలలోనూ వాళ్లు నటించారని వాళ్ల రికార్డునుబట్టి తెలిసికొన్నాను. ప్రసిద్ధనాటకరంగంమీదకి పనికిరారని వాళ్లను తోసేశారు. వాళ్లకు అదే ఆశయంగా ఉండేది. కాని ఈనాడు అవకాశం వచ్చేటప్పటికి ప్రజలు తమ్ము అభిమానించరేమో అని భయంతో తోసేస్తున్నారు. ఆ ప్రజలు, ప్రజల అభిమాన నిరసనాలకు వాళ్లకు కొలబద్దలు కూడా ఏమీ లేవు.

తాత్కాలికంగా—తాత్కాలింగా మాత్రమే అనిపించింది. చివరకు తెల్లవాళ్లు అనేమాటే నిజమేమో! నీగ్రోలు జన్మాంతం పసివాళ్ళేనేమో! ఎదుగు బొదుగూ ఏమీ లేదేమో!

"అల్లాగే, మీకు కావాల్సిన నాటకమే చెప్పండి. ఆడిస్తాను" అన్నాడు డీక్షీన్. తమ కోరికలు చెప్పుకొనే మాటలు వాళ్లకు తెలియనట్లు, పక్కన పేనుల్లా మాట్లాడకుండా కూర్చున్నారు. కొన్నాళ్లకు మళ్లీ థియేటరుకు వెళ్లేటప్పటికి, డీక్షీన్ను బర్తరఫ్ చేయించవలసిందని వాళ్లు ఒక పిటీషన్ తయారుచేయటం చూసి దిగ్భ్రాంతుడనైపోయాను

"మిత్రు లెవరో కూడా ఎరుగని అధ్వాన్న స్థితిలో ఉన్నారా" అన్నాను. నావంక ఉరిమి చూశారు. డీక్షీన్ను పిలిచి తీవ్రంగా సంప్రదించసాగాను.

"నన్నేం చెయ్యమంటావ్" అన్నాడు.

"వాళ్లను నీ ఆంతర్యంలోకి తీసికో. ఏదన్నా కష్టముంటే చెప్పుకొనే హక్కు వాళ్లకుందని ఒప్పించు." అన్నాను.

నామాట అతనికి నచ్చింది. అతను వాళ్లను సమావేశపరిచాడు. తనమీద పిటీషను పెట్టుకొనేందుకు వాళ్లకు తప్పకుండా హక్కుందనీ, అయినా ఏదయినా తన్ను అపార్థం చేసికొనిఉంటే ముఖాముఖి తనతో చెప్పి సంప్రదింపుల్తో చక్కదిద్దుకోటం మంచిదనీ తను అందుకు సుముఖంగా ఉన్నాననీ విశదీకరించాడు.

"మేం పిటీషన్ పెట్టున్నామని మీకు ఎవరు చెప్పారు?" అని ఒక నీగ్రో అడిగాడు.

డీక్షీన్ తెల్లబోయి నా వంక చూస్తూ నీళ్లు నమిలాడు. "మన సమాజంలో ఒక పితూరీకోర్ ఎవడో చేరాడు" అంటూ ఒక నల్ల అమ్మాయి అరిచింది.

సమావేశం అయాక వాళ్లల్లో ఒక ముఠా ముఠా నాగదికి వచ్చి, చాకులు పుచ్చుకొని, "ఇక్కడి నుంచి వెళ్లిపోయావా సరే సరి; లేకపోతే పొట్ట చీల్చేస్తామ్ జాగ్రత్త"అంటూ చాకును నా మొహంమీద ఆడించారు.

"వర్క్సు ప్రోగ్రెస్ అడ్మినిస్ట్రేషన్"లో నా స్నేహితులకు ఫోన్ చేశాను "నన్ను ఇక్కడి నుంచి వెంటనే బదిలీ చేయకపోతే ఖూనీ అయిపోతాను" అన్నాను.

ఇరవై నాలుగుగంటల్లో డీక్షీన్కూ నాకూ బదిలీ కాగితాలు వచ్చేశాయి. ఇంకో తెల్లవాళ్ల ప్రయోగ నాటకశాల ప్రచారకునిగా నన్ను బదిలీచేశారు. నా భావాలు భావాలుగా ఉంచుకోవాలి, లేకపోతే వ్రాసుకోవాలి, తప్ప, ప్రత్యక్ష ప్రయోగాలలోకి తేకూడదని బుద్ధి తెచ్చుకొన్నాను.

* * *

ఒకనాడు సాయంత్రం కొందరు నీగ్రో కమ్యూనిస్టులు మాయింటికి వచ్చి చాలా రహస్యవిషయం ఒకటి మాట్లాడాలని చెప్పారు. లోపలిగదిలోకి తీసుకుపోయి తలుపు బిగించాను.

"డిక్! రేపు ఆదివారం పార్టీసమావేశానికి నువ్వు రావాలి."

"ఎందుకూ—నేను మెంబర్ను కాను!"

"ఫర్వాలేదు—పార్టీవాళ్ళు రమ్మన్నారు!"

"కమ్యూనిస్టులు నాతో వీధిలో కనపడ్డా మాట్లాడరు. అల్లాంటిది, నేను, పార్టీ సమావేశానికి ఎందుకూ!"

ఎవరూ మాట్లాడలేదు. నాతో చెప్పాలని వాళ్ళకు లేదు.

"అసలు సంగతి తెలియందే రాలేను" కానేపు వాళ్ళల్లో వాళ్ళు గుసగుసలాడారు. చివరికి ఆంతర్యంలోకి తీసుకొందా మనుకొన్నారు.

"డిక్, రాస్ విచారణ జరుగుతుంది."

"ఏ నేరానికి?"

ఒక పట్టిక రాజకీయ నేరాలన్నీ, అతని మీద ఆరోపించినవి, లిస్టంతా ఏకరువు పెట్టారు.

"సరే! దానికీ నాకూ సంబంధం ఏమిటి?"

"రా! తెలుస్తుంది" అన్నారు.

"అంత వెఱ్ఱిమొహాన్ని కానులే!" అన్నాను.

"ఏమో! వంక పెట్టి పిలిపించి, నన్నే విచారణ జరిపి బహిష్కరించా మనేందుకు తంలేమో!"

కాదని ఒట్టువేసుకొని నచ్చచెప్పారు. రాస్ విచారణచూస్తే, పార్టీ, "కార్మికవర్గ-శత్రువుల" పట్ల ఎల్లా వ్యవహరిస్తుందో తెలుసుకొందువుగాని రమ్మన్నారు.

వాళ్ళు మాట్లాడుతున్న కొద్దీ, ఏ కొత్త విషయమైనా స్వయంగా చూడాలనే, నా సహజ ఉత్సాహం రేకెత్తింది.

"అబ్బాయిలూ! నీల్సన్ నామీద మోపిన నేరాలు నిజాలు కావు. ఇప్పుడు నేనొస్తే నేనే ఒప్పుకొన్నట్లు కాదా?"

"కాదు. తప్పకుండా రా!"

"సరే వస్తాను. కానీ ఏదన్నా మోసంకలిగితే నేను దెబ్బలాడి తీస్తానని చెప్తున్నాను. నాకు రాజకీయాలు తెలియవు. నిత్యం ఎవరి కొంపతీద్దామా అని పన్నాగాలు పన్నే నీల్సన్ ఏమేం మెరిపిస్తాడో ఊహించే చాణక్యం నాదగ్గిర లేదు." అన్నాను.

ఆ ఆదివారం మధ్యాహ్నం రాస్ విచారణ జరిగింది. సందుచివరా, వీధిసమ్మర్లంలోనూ లోపలి ద్వారాలవద్దకూడా, నిగూఢంగానే కామ్రేడ్లు కాపలాలున్నారు. నేను కనబడేటప్పటికి నన్ను అడావుడిగా లోపలికి పంపించారు. నరాలు బిగబట్టుకొన్నాను. ఇల్లాంటి సమావేశాల్లోకి వచ్చాక, సమావేశం అయేదాకా బైటికి పోకూడదని నియామకం ఉంది. ఎవరైనా మధ్యలో బైటికి వస్తే అందరినీ పోలీసులకు పట్టిచ్చే అవకాశముంటుంది గనుక.

హాల్ ముందు భాగంలో ఒక బల్లముందు ఒంటరిగా రాస్ కూర్చుని ఉన్నాడు. నాకు అతన్ని చూస్తే జాలివేసింది. కాని అతనికీ ఇదంతా ఉత్సాహంగానే ఉందేమో అన్న ఊహ ఆపుకోలేక పోయాను. ఎడారిలాగ మోడుపారిన అతని దుస్సహ జీవితంలో మహోత్కృష్ట సమయం ఇదొకటే నేమో!

కమ్యూనిస్టులు, "పండితులను—" విద్యావంతులను—ఎందుకు ద్వేషిస్తారా అని ఆలోచించుకోటంలో రష్యన్ విప్లవాన్ని గురించి చదివిన విషయాలు నెమరువేసుకొన్నాను. ఆ పాత కాలపు రష్యాలో, కోట్లకొలది అమాయక, బీద, జనాన్ని, కొద్దిమంది చదువుకొన్న పొగరుమోతు భూస్వాములు పీల్చి పిప్పిచేశారు. అందుచేత రష్యన్ కమ్యూనిస్టులకు, కుబ్సితాలను, విద్రోహచింతలను, విద్యతో సమన్వయించుకొని ఆలోచించుకోటం అలవాటైపోయింది. కాని పాశ్చాత్య ప్రపంచంలోని ఒక్క విశేషం కమ్యూనిస్టులకు అర్థం కాక వాళ్లని రభస పెట్టింది. స్వయం కృషిచే అలవడిన విద్యాపాండిత్యాలు, పాశ్చాత్యలోకంలో అతిసామాన్యాలు. ఇతరుల పీడనలో అణిగిపోయి, జ్ఞాన లేశమూ లేని నీగ్రో కూడా— నాలాంటివాడు కూడా—ఆసక్తి అపేక్ష ఉంటే చదువుకొని తననూ తన ప్రపంచాన్ని అర్థం చేసుకొనేందుకు అపార అవకాశముంది. ప్రత్యేకం ఇల్లాంటి—(నాలాంటి)—ప్రజలనే కమ్యూనిస్టులు అసలే అర్థంచేసుకో లేకుండా పోయేది.

విచారణ అతిప్రశాంతంగా, అతి సామాన్యంగా ఆరంభమయింది. ఒక కులంవాళ్లు నాలుగు ఇళ్ళ ప్రజ, నల్గురూ కూర్చుని, ఏదో చిన్న కొంగతనం చేసిన తమలో ఒకణ్ణి విచారించి కులతప్పు కట్టాన్న ఫాయిదాలోనే కామ్రేడులు వ్యవహరిస్తున్నారు. ఎవరి అభిప్రాయం వారు స్వేచ్ఛగా చెప్పవచ్చు. ఏ అభ్యంతరమూ లేదు. కాని, అంతటి స్వేచ్ఛ ఉన్నా, ఆ సమావేశానికుండే ప్రత్యేక మర్యాదలూ లాంఛనాలూ అన్నీ ఉన్నట్టు, ఆ గౌరవ లాంఛనాల ఆసక్తి మానవునిలో సంఘ గామిత్వము, ఎంత ప్రాచీనమో అంతటి ప్రాచీనమూ ఐనట్లూ స్ఫురిస్తోంది.

కేంద్ర కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు ఒకడులేచి, ప్రపంచపరిస్థితినంతా సింహావలోకనం చేశాడు. అతని మాటలలో ఉద్రేకం ఏమీ లేదు. శాంతంగా, ఒక్కొక్కటే యధార్థవిషయాలను పూసలు గుచ్చినట్టు పేర్చుకొంటూ వచ్చాడు. జర్మనీ, ఇటలీ జపాన్‌లలో ఫాసిజమ్ దురాగతాలను మహోద్ధీకరంగా వర్ణించాడు. కాని మంచి పటుత్వమున్న రీతిలో చెప్పాడు.

విచారణ ఇల్లా ప్రారంభమయేందుకుగల హేతువులను కూడా నేను స్వీకరించాను. దేనికి, లేక ఎవరికి, హానికరంగా, రాస్ నేరాలుచేశాడో అది ముందు స్పష్టీకరించటం చాలా అవసరం. అందుచేత విన్నేవాళ్ళ హృదయాల్లో పీడిత మానవకోటియొక్క రూపచిత్రణం గాఢంగా ముందు హత్తుకుపోవాలి. ఆ చిత్రణమూ యధార్థచిత్రణమే. కార్మికుల జీవనపరిస్థితుల యాథార్థ్యం కమ్యూనిస్టుపార్టీకి తెలిసినంత క్షుణ్ణంగా ప్రపంచంలో మరింకే పార్టీకీ తెలియదు. కారణం కమ్యూనిస్టులు ఈవిజ్ఞానం అంతా ప్రత్యక్షంగా కార్మికులవద్దనుంచి సేకరించినదే.

తరువాతి ఉపన్యాసకుడు, ప్రపంచంలో ఒకే ఒక్క, కార్మికులప్రభుత్వమైన, సోవియట్ యూనియన్ విధ్యుక్త ధర్మాలను, క్రియాకలాపాన్ని వివరింపసాగాడు. సోవియట్ యూనియన్ ఎల్లా శత్రుమధ్యంలో ఇరుక్కుపోయిందీ, ఎల్లా పారిశ్రామిక మాటానికి ప్రయత్నిస్తున్నదీ, సమిష్టి భద్రత ఆదర్శం వైపు ప్రపంచకార్మికులంతా పురోగమించటానికి సహాయపడటంలో ఎంతెంతటి త్యాగాలు రహస్య చేసిందీ, అన్నీ వివరించి చెప్పాడు.

ఈ మిథ్యాప్రపంచంలో, ఏ ఒక్క విషయమైనా ఎంతమాత్రంగా "సత్యసమ్మతం" కాగలదో, అక్కడ చెప్పిన విషయాలన్నీ అంతటి "యథార్థ విషయాలే"—కానీ ఇంతవరకు ముద్దాయినిగూర్చి ఒక్కమాట రాలేదు. అతనూ అందరిలాగే వింటూ కూర్చున్నాడు. ప్రపంచసంక్షోభ చిత్తరువులో అతని నేరాన్ని ప్రవేశపెట్టటానికి సమయం రాలేదు. కామ్రేడుల మనస్సులలో ముందు "నిత్యసత్యాల"ను ప్రవేశపెట్టాలి. వాటి కొలమానంతో కామ్రేడుల తప్పొప్పులను కొలిచేందుకు ఆధారం చూపాలి.

ప్రపంచం చిత్రం...అమెరికాలోకి, చికాగో దక్షిణపు పేటల్లోకి, నీగ్రో జవాభా, వాళ్ళ కష్టాలు, బాధలు కిట్లల్లోకి...దిగి వచ్చి దిగివచ్చి, దక్షిణపేటల్లో నీగ్రో కమ్యూనిస్టుల విధ్యుక్తధర్మాలను వివరించుకొని, చివరికి అక్కడ సమావేశంలోఉన్న ప్రతి ఒక్కడూ ఒక మహాసైనికసంగ్రామంలో భాగస్థుడైనట్లు భావించుకొనే స్థితి ఆ వాతావరణంలో కల్పించబడింది. ఈచిత్రణం మూడు గంటలసేపు సాగింది. కాని ఈ మూడు గంటలలోనూ శ్రోతల హృదయాల్లో, ఒక నూతన వాస్తవిక దృష్టి, ఏర్పడి—ప్రపంచంలో మానవుని స్థానమేదో విదితమొనర్చినట్లయింది. చర్చి, దాని పుక్కిటి పురాణాలు, భక్తజనగాథలు, అదంతా వదిలేస్తే, మానవులను ఈ భూమికి చెందినవాళ్లనుగా, సాటి మానవకోటితో పాటుగా, మనుష్యులుగా సంభావించుకొనేటట్టుగా, చేయగలది, కమ్యూనిస్టు సంస్థ ఒక్కటే. అంతటి సామర్థ్యంగలసంస్థ మరింకోటేదీ ఈభూమిమీద లేదు.

సాయంత్రానికి రాస్‌మీద నేరారోపణలు ప్రారంభమయాయి. పార్టీనాయకు లెవ్వరూ చేయలేదు—రాస్, ముఖ్యమిత్రులు, అతన్ని బాగా ఎరిగున్నవాళ్లే, నేరారోపణలు మొదలుపెట్టారు. నిజంగా పెద్దదెబ్బే! రాస్ అణగారినట్లయిపోయాడు. ఆ నైతికభారాన్ని అతనిహృదయం భరించగల స్థితిలో లేదు. అతనికి ప్రతికూలంగా సాక్ష్యం చెప్పవలసిందని ఎవళ్ళనీ భయపెట్టలేదు. వాళ్లంతటవాళ్లే మనస్ఫూర్తిగా, తేదీలూ, సంభాషణలూ, సంఘటనలూ వివరిస్తూ వివరాలు చెప్తున్నారు. నెమ్మదిగా రాస్ చేసిన ఘోరాపరాధం బయల్పడి దృఢపడుతూ పెరిగి పెద్దదై నిలిచింది.

రాస్ తన్ను సమర్థించుకోగల అవకాశం వచ్చింది. తనపక్షాన్న సాక్ష్యాలకు స్నేహితులను అమర్చుకొన్నాడని చెప్పారు కాని ఒక్కసాక్షిని పిలవలేదు. వణకుతూనిలబడ్డాడు. మాట్లాడబోయాడు. మాటలు రాలేదు. మృత్యుసన్నిధినున్నంత నిశ్శబ్దంగాఉంది వాతావరణం. అతనిరూపం అణువణువూ నేరస్థుడని ఘోషిస్తోంది. బల్లఅంచులు ఊతచేసికొని పడిపోకుండా ఆగాడు. అతను, తనూ మనుష్యుడనేఅనుకొనే ఆహాతుపోయింది. అతని వ్యక్తిత్వమే తుడిచిపెట్టుకొని పోయింది. కాని ఏ మహాభవిష్యత్స్వప్నం మనుష్యులందరినీ ఏకంచేసిందో, ఆ మహాస్వప్నంలో భాగస్థుడై ఐక్యంఅనుభవించిఉండకపోతే, అతనంత అణిగిపడిపోయేవాడు కాడు.

హీనగద్గదస్వరంతో "కామ్రేడ్స్, ఈ నేరాల్నీ నేనుచేసినవే"అంటూ వెక్కులు పెట్టసాగాడు. అతన్ని ఎవరూ బలవంతం చేయలేదు—భయపెట్టలేదు. హాలుబయటికి పోయి మళ్ళీ కమ్యూనిస్టు మొహం చూడను అని స్వేచ్ఛగా వెళ్లిపోవచ్చును. కానీ వెళ్లడు. సామ్యవాదప్రపంచస్వప్నం, అతని రక్తంలో మాంసంలో జీర్ణించిపోయింది. ప్రాణం ఉన్నంతకాలం అతన్ని వదలదు.

తను చేసినతప్పులు వివరిస్తూ పశ్చాత్తాపం ప్రకటిస్తూ తను ఎల్లా మంచిగా కొడలచుకొందీ వివరించుకుపోతున్నాడు రాస్.

అక్కడ కూర్చుని ఆలోచిస్తున్నాను. తమకు జీవితం అంటేఘుణ్ణంగా తెలుసు ననుకొనేవాళ్ళు, మాస్కోవిచారణలపై అపనమ్మకాలు వెలువర్చేవాళ్లు, చాలామంది జ్ఞప్తికి వచ్చారు. కాని, ఈ అద్భుత విచారణను కళ్లతో చూసిఉంటే వాళ్ల అపనమ్మకాలు పటాపంచలయి పోయిఉండేవి.

రాన్ను మత్తుమందియ్యలేదు. మెలుకువ తెప్పించారు. కమ్యూనిస్టుపార్టీ అంటే భయంచేత కాదు అతను తప్పు ఒప్పుకున్నది. తనకు తను విధించుకోగల శిక్షలకు భయపడే అతనుతప్పులను ఒప్పేసుకున్నాడు. కమ్యూనిస్టులు తమ ప్రబోధంవల్ల అతనికి నూతన నేత్రాలు ఇచ్చారు. ఆ దృష్టితో అతని నేరాన్ని అతన్ని చూసుకోనిచ్చారు. అంతటితో తాము కేవలం సాక్షీభూతులై, అతని ఆత్మనిరసనప్రకటన వింటూ కూర్చున్నారు. అక్కడ సభ్యులలో అతను ఒకడు. వాళ్ల హృదయాలు అతనివి. అతని హృదయం వాళ్లది. అక్కడజాతి మత వర్ణ విచక్షత లేదు. ఒక పామరమానవుడు సాటివారితో ఆ ఏకత్వం అనుభవించాక, తప్పుచేసి వాళ్లనుంచి విడిపోవలసిన గతి పట్టేట్టయితే, లేచి "నేను తప్పుచేశాను క్షమించండి" అనవలసిందే. ప్రపంచనైతికసూత్రాల్లో ప్రప్రథమసూత్రం ఇది.—మహోగాఢమైనది.

నిజంగా ఇది మహిమాదృశ్యమే - కాని ఈ మహాశక్తే నన్ను ద్రోహిగా కట్టి చూసేటప్పటికి, గుడ్డిగా, అజ్ఞానంలో సంచరించేప్పటికి—మహాభీభత్స దృశ్యంగా నాకు కనిపించింది, వాళ్ళ సంకుచిత జీవితాల అంతర్యము—కమ్యూనిజంపేరైనా వినని నాటినుంచికూడా, దరిద్రులై పీడితులై వాళ్ళు బ్రతికిన బ్రతుకుల దౌర్భాగ్యమూ—అన్నీ కలిసి, నన్ను వాళ్ళకు శత్రువునుగా వాళ్ళు భావించుకొనేటట్లు చేశాయి. అమెరికన్‌జీవితం వాళ్ళ మనస్సులను పూర్తిగా కుళ్ళపెట్టేసింది. ఆ స్థితిలో మిత్రులెవరో శత్రులెవరో గ్రహించేస్థితిలో వాళ్ళు లేరు. వాళ్ళకే ప్రభుత్వఅధికారం ఉంటే, నన్ను ముద్దాయిగా ప్రకటించి ఉరిశిక్ష వేసి ఉందురని నాకు తెలుసు.- ఆ అజ్ఞానపథభావనలలో తాము న్యాయం చేస్తున్నారన్న గుడ్డినమ్మకంతోనే వాళ్ళు ఆ పని చెయ్యగలగని కూడా నాకు తెలుసును.

చివరిదాకా కూర్చోలేకపోయాను. ఆగది లోంచి బైటపడి—ఆ ముంతిపొగసంఘంనుంచి తప్పించుకుని—చల్లగాలిలో పడి స్వేచ్ఛగా గాలి పీల్చుకోవాలని ఆత్రంగా ఉంది. లేచి తలుపుదాకా వెళ్ళాను. ఒక కామ్రేడ్ నావంక చూసి తల అడ్డంగా తిప్పాడు. "నువ్వు ఇప్పుడు వెళ్ళటానికి వీల్లేదు" అన్నాడు.

కోపంతో అరిచాను. "నేను ఇక్కడనుంచి బయటికి పోతున్నాను."

ఒకళ్ళవంక ఒకళ్ళం ఉరిమిచూశాం. ఇంకో కామ్రేడ్ పరుగెత్తుకొంటూవచ్చి నన్ను పోనీమని వదిలాడు. వాళ్ళకు దెబ్బలాడాలని లేదు, నాకు అంతే.

ఆరాత్రి చికాగోవీధుల్లోబడి—ఆ చలిలో, ఆ నైరాశ్యంలో, ఏకాకితనం అనుభవిస్తూ "ఒంటరిగాడినై నిలవటం నేర్చుకోవా"అనుకొంటూ ఇంటికి చేరాను. వాళ్ళు నన్ను వదిలేసినందుకు జన్మంతా వాళ్ళను తిట్టుకొంటూ ఏడుస్తూకూర్చోవాలని అనిపించే మాదిరి బాధ కలుగలేదు. బహుశా బాల్యంలో కలిగిన అనుభవాలే రక్షించాయేమో. రాత్రంతా పల్లకిల పడుకొని "వాళ్ళు నన్ను కాదన్నా, నేను వాళ్ళ పక్షాన్నే ఉంటా" అనుకొంటూ గడిపాను.

౧౦

"ఫెడరల్ ఎక్స్పెరిమెంటల్ థియేటరు" నుంచి నన్ను "ఫెడరల్ రైటర్స్ ప్రాజక్టుకు" బదిలీ చేశారు. అక్కడ "గైడ్—పుస్తకాలు" వ్రాస్తూ పొట్టపోసికోవలసి ఉండేది. అక్కడ చాలా మంది కమ్యూనిస్టురచయితలుండేవారు. "విద్రోహితో మాట్లాడం" అన్న కమ్యూనిస్టు ప్రమాణం వాళ్లల్లో చాలామంది రుచి తప్పకుండా పాలించారు. వాళ్ల పక్కనే కూర్చుని వ్రాసుకోవాల్సి వచ్చేది. వాళ్ల పక్కనే టిఫిన్లు తీసికోవలసి వచ్చేది. వాళ్ల ప్రక్కనే నిలిచి ఎలవేటర్లలో పోతూ ఉండవలసి వచ్చేది. వాళ్లమాత్రం అటూ యిటూ మౌనంగా సూటిగా మొగాలు పెట్టికొని పోతూండేవారు.

కొన్నాళ్లు పనిచేశాక, వ్యాపాల పర్యవేక్షక ఉద్యోగం తాత్కాలికంగా నాకు అప్పచెప్పారు. వెంటనే రాజకీయ గొడవలు, చిక్కులూ, తయారయాయి. ఒక్కనాడు ప్రాజెక్టు నిర్వహణాధికారి నన్ను పిలచాడు.

"రైట్! ఇక్కడ నీకు స్నేహితులు ఉన్నారా?" అని అడిగాడు.

"నాకు తెలియదు! దేనికి."

"కాదు! నువ్వు తెలిసికోటం మంచిది."

"అంటే అర్థం."

"కొందరు నువ్వు అసమర్థుడవన్న కారణంచేత నిన్ను తీసెయ్యాలంటున్నారు."

"ఎవరువారు?"

నాపాత కామ్రేడులు కొందరిపేర్లు చెప్పాడు. నిజమే! చివరికి అంతవరకూ వచ్చింది. నానోటి దగ్గిర కూడు తీసెయ్యటానికి ప్రయత్నిస్తున్నారు.

"వాళ్ల ఫిర్యాదులమీద ఏంచెయ్యదలచుకొన్నారు" అని అడిగాడు.

"ఏమీచెయ్యను!!" అని చిరునవ్వునవ్వి, "ఏంజరుగుతూందో నాకూ కొంత తెలుసును. ఈ ఉద్యోగంలోనుంచీ వాళ్లునిన్ను తరిమెయ్యటం జరగనీయను

అన్నాడు. కృతజ్ఞత చెప్పుకొని లేవ బోతున్నాను. అతని మాటల్లో ఏదో వెలికఉన్నట్లుంది. "ఈ ఉద్యోగంలోనుంచికూడా నా! అంటేమీ అర్థం?"

"నీకు నిజంగా ఏమీ తెలియదా?"

"ఏమిటి తెలిసేది...మీర చేసేదేమిటో నాకు తెలియటం లేదు."

"ఫెడరల్ థియేటర్ నుంచి ఎందుకు వచ్చేశావ్."

"అక్కడ నాకూ నీగ్రోలకూ పడలేదు. వాళ్లు నన్ను తరిమేశారు."

"ఎవళ్ళప్రోత్సాహం లేకుండానే వాళ్లు స్వయంగా అంత తలపెట్టారనుకొన్నావా?" అంటూ వ్యంగ్యంగా అన్నాడు.

మళ్లీ కూలబడ్డాను. పరిస్థితి భీభత్సంగా కనిపించింది. అతనివంక నోరువెళ్లబెట్టి చూస్తున్నాను.

"ఇక్కడ నీకేం భయంలేదు. నీపని నువ్వు చూస్కో. వ్రాస్కో!" అన్నాడు.

"నమ్మశక్యం కాకుండా ఉంది" అని గొణిగాను.

"మర్చిపో!" అన్నాడు.

ఒకనాడు వీధిగుమ్మంలోకి వచ్చేటప్పటికి రోడ్డుమీద వలంటీర్లు పికెటింగ్ లైన్‌లో అటూ ఇటూ కదులుతున్నారు. వర్కర్స్ప్రోగ్రెస్ సంస్థలో, రచయితలకు, కళాకారులకు ఎక్కువ జీతాలియ్యాలని జండాలు పట్టుకొని నినాదాలు చేస్తున్నారు. అంతే 'ఎవడూ తిన్నగదాటి పోకూడదు' అనేమాదిరి పికెటింగ్ శ్రేణికాదది. గుమ్మంలోనుంచి పక్కకు కదులుతున్నాను.

"అదుగో స్ట్రైకర్, ట్రాట్స్కీయిస్టుబద్మాష్," "ఒరేయ్—నీసంగతి తెలుసురా!" "వైట్—ప్రజాద్రోహి" అంటూ అరిచారు. నా పైప్రాణాలు పైన పోయినట్లయినాయి. ఈస్థితికూడా వచ్చింది. అమెరికా మహానగరాలలో రెండవదైన చికాగో నడివీధుల్లో నన్ను పబ్లిక్‌గా బూతులు తిట్టుతున్నారు. నిస్సారుడనైపోయాను.

* * * * *

రోజులు గడిచిపోయాయి. నా పనులు నేను చేసుకొంటున్నాను. నేనున్న యూనియన్‌లో షాప్ చైర్మన్‌గా ఎన్నికయ్యాను. నన్ను అడ్డుకోలేక పోయేటప్పటికి పార్టీ ఆ యూనియన్‌నే బద్దలుకొట్ట ప్రయత్నించింది.

౧౯౩౬ మేడే. మా యూనియన్‌ల సభ్యులంతా బహిరంగ ఉత్సవంలో పాల్గొనాలని యూనియన్ నిశ్చయించింది. ఎక్కడ ఏసమయానికి ఎవరు పారేడ్‌లో చేరవలసిందీ అన్నీ ముందే అచ్చువేసి ముందే తెల్పారు. మధ్యాహ్నానికి నేను చేరవలసిన చోటుకు చేరాను. మా యూనియన్ వాళ్లు ఒకళ్లూ కనబడలేదు. వీధిలో అటూ ఇటు తిరిగి అందర్నీ అడిగాను.

"వాళ్లా, వాళ్లు ఒక పావుగంటక్రిందే వెళ్లిపోయారు. నువ్వుకూడా మార్చి చెయ్యదలచుకొంటూ మాతో రా" అన్నాడు ఒక నీగ్రో. అతనికి కృతజ్ఞత తెలిపి ముందుకు నడిచిపోయాను.

ఇంతలో ఎవరో నా పేరు పిలిచారు. అటు చూశాను. దక్షిణపేట కమ్యూనిస్టుపార్టీ శ్రేణి మార్చి చేసేందుకు సిద్ధంగా బారుతీర్చి నిలచిఉంది.

"ఇల్లారా!" అంటూ పాతపార్టీ స్నేహితుడొకడు పిల్చాడు. వెళ్లాను.

"ఏం! ఇవాళ నువ్వు మార్చి చెయ్యటంలా?" అని అడిగాడు.

"మా యూనియన్ వాళ్లు దాటి వెళ్లిపోయారు."

"అయితే! మాతో రా! లైనులో నిల్చో-!"

"ఏమో నోవక" అన్నాను. గడచిన పార్టీసమావేశం-నాకు "శత్రువు"గా బిరుదు—అన్నీ మననం చేసుకొంటూ.

"ఇవాళ మేడే! దా బారులో నిల్చో!"

"అంత మంచిది కాదేమో!" అన్నాను.

"ఏరా! పిరికి పుట్టిందా. ఇవాళ మే డే" అంటూ చెయ్యిపట్టుకొని లైన్‌లోకి తన ప్రక్కకు లాగాడు. కాసేపు కుశలప్రశ్నలు వేసుకొంటూ నిలచాము.

"మా లైన్‌లోనుంచి బైటికి పదూ" అంటూ ఒక అరుపు వినబడింది. వెనక్కి చూశాను. డిస్ట్రిక్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు, తెల్ల కమ్యూనిస్టు, సీ పెట్టీ నావంక ఉరిమి చూస్తున్నాడు.

"నేను...ఇవాళ మే డే—నేనుకూడా మార్చి చెయ్యాలనుకొంటున్నాను" అన్నాను.

"బైటికి పో ముందు!" అని అరిచాడు.

ఘర్షణ జరగాలని నాకు లేదు.

"నన్నితడు ఆహ్వానించాడు" అని నన్ను పిలచిన స్నేహితునివంక చూశాను. అతను భయంతో మొహం తిప్పేసుకొన్నాడు. "అతనితో నన్ను పిలచానని చెప్పు" అని స్నేహితునితో మళ్ళీ అన్నాను.

"ఆఖరిసారి చెప్తున్నాను. బైటికి పదు" అని పెట్టీ అరిచాడు.

నిజంగా కదులుదామనే అనుకొన్నాను. కాని అనేక ఉద్రేకాలు ఒక్కసారి మైకం కల్పించాయి.

కాలు కదలలేదు. పెట్రీకి ఇంకో తెల్ల కమ్యూనిస్టు తోడయాడు. నా మెడ పట్టుకొన్నాడు. విడిలించుకొన్నాను. "వెయ్యి తియ్యి" అని అరిచాను. నాలుగు చేతులూ ఎత్తి నన్ను దూరంగా విసిరేశారు. మొగం చెక్కుకుపోకుండా చేతులమీద ఆపుకొని ఆగాను. నెమ్మదిగా లేచి నుల్చున్నాను. పెట్రీ వాళ్ళూ నావంక ఉరిమి చూస్తున్నారు. బారులుతీరిన తెల్ల, నల్ల, కమ్యూనిస్టులంతా, నా మొహమే ఎరగనట్టు నిశ్చలంగా చూస్తున్నారు. నా చేతులు చెక్కుకుపోయి నెత్తురుకారుతూ మంటలెత్తున్నాయి. ఇల్లా జరిగిందని నమ్మలేకుండా ఉన్నాను. మూవా క్లెండరిమధ్యా పబ్లిక్‌గా నన్ను పట్టుకొని ఇద్దరు తెల్ల కమ్యూనిస్టులు నామీద చెయ్యి చేసుకొన్నారు. నల్లకమ్యూనిస్టులు వింత చూస్తూ కిమ్మనకుండా ఊరుకొన్నారు. అక్కడి నుంచి కదలలేకపోయాను. బుఱ్ఱ ఖాళీ అయిపోయింది. కాని దిబ్బలాటే దృష్టి లేదు. ఆ శాల్యస్థితి దాటిపోయింది.

కమ్యూనిస్టుపార్టీ బారులు, అకస్మాత్తుగా కదిలి ముందుకుపోయాయి. సుత్తీ కొడవలీ చిహ్నాలతో ప్రపంచవిప్లవచిహ్నాలైన ఎఱ్ఱ జెండాలు, మే డే వాయువుల్లో ఎగురుతూ సాగిపోయాయి. ఊరేగింపు మేళతాళాలు గీతాలు వాయువును నింపేశాయి. ప్రజాసమూహపు పదధ్వనులతో భూమి గ్రక్కదలాడి పోతూంది. స్త్రీలు, బాలురు, వృద్ధులు, యువకులు, అనేక ముఖాలు, ఒకే చూపుతో, బారులు దీర్చి, నన్ను దాటిపోయాయి.

ఉత్సవం వెనుకాతలే కదలి, లూప్ దాకా వెళ్లి, ప్లాజా పార్కులో ఒక బెంచిమీద కూర్చున్నాను. ఆలోచించే శక్తి లేదు. కాని ఒక నిర్వ్యాజ దృగ్విశేషం ఒకటి నాలో అంకురిస్తూంది. అనేక స్వల్ప విషయాలు సమీకరణమై, ఒక దృక్పథాన్ని, ఒక జ్ఞానమార్గాన్ని నాలో ఏర్పరచసాగాయి. "నిజంగా వాళ్లు అంధులు" అంటూ నాలో నేను చెప్పుకోసాగాను. "అపరిమితమైన శక్తిపీడలో అంధులైపోయారు" అని చెప్పుకొన్నాను.

సిగరెట్ వెలిగించాను. గాలిలో విప్లవగీతాలు కదిలివస్తున్నాయి.

"ఆకటి చిచ్చుల నరకపు
చీకటిలో కుళ్ళుతున్న
పేదలార సాదలార
నిదుర లెండి
కదలిరండి—"

నేను వ్రాసిన కథలన్నీ జప్తిచేసుకొన్నాను. కమ్యూనిస్టుపార్టీకి, గౌరవనీయమైన, కీర్తినీయమైన స్థానం ఇచ్చిన కథలు. అవి పూర్తిచేసి ఉన్నందుకు మనసారా సంతోషించాను. మళ్ళీ అల్లాంటి కథలు వ్రాయలేను. జీవితం విషయంలో, మళ్ళీ అంత నిశితంగా, లోతుగా, సుకరంగా ఆలోచించలేను. అంతటి మనస్ఫూర్తితో మళ్లీ ఏ ఉద్రేకాన్నీ చిత్రించలేను. అంతటి సంపూర్ణవిశ్వాసాన్ని మళ్లీ దేనిలోనూ కలిగించుకోలేను.

"శ్రేష్ఠతమపులోకం- నవ
సృష్టి జరుగుతోంది, లెండి"

ఊరేగింపు సాగిపోతోంది. జండాలు ఎగురుతున్నాయి. ఆకాశమయకంఠాలు గీతికను సాగిస్తున్నాయి.

ఒక్కణ్ణి ఇంటికి బయలుదేరాను. నిజంగా ఏకాకి ననిపించింది— ఈ మహాప్రపంచంలో, ఇంతటి బలీయసామ్రాజ్యమైన అమెరికాఖండ భూభాగపు వేలను పారలాడే జీవకోటిలో, జీవితంలో మహా అజ్ఞేయమైన విషయం, మానవహృదయ మనిపించింది. ఈ మహాఖండంలో మానుషంతో బ్రతికే మానవ జీవనమే, మనుష్యుల కేమాత్రం తెలియనివిషయం అనిపించింది. ఈ దుస్సహ బాధాసంకీర్ణతతో నే, ఈ చిమ్మచీకటిలో ఒక్క స్ఫులింగాన్ని, ఒక్క వెలుగు కణాన్ని, బహుశా విసరగలనేమో అనిపించింది. ఈ ప్రయత్నం కేవలం ఒక కోరిక కాదు. బ్రతికనిల్చుకొంటే బ్రతుకుకు అవసర ఉపాధి.

ఈ చీకటిలోకి శబ్దాలను విసురుతాను. ఎక్కడైనా ప్రతిధ్వని వినిపిస్తుందేమో నని చెవుల్లో ప్రాణాలు పెట్టుకొని వింటాను. ఏమాత్రం చిరుస్వనం, ఎంత హీనంగా వినబడ్డా చాలు. ఇతర వాక్యాలు—పురోగమించండని, జీవితంతో పోరాడండని—మన అందరిని నమిలి పిప్పిచేస్తూ మానవునిలో జీవితంకోసం ఉన్న దాహం - నిజ స్వరూపం వివరించే వాక్యాలు, అభిభాషణకు అందక హృదయాలలో నిండిఉండే "మానవత్వ" భావనను ఉజ్జ్వలంగా నిలిపే వాక్యాలు, ఈ కాళరాత్రిలోకి దొర్లిస్తాను.

(వరమీయని వేలుపు శీర్షిక క్రింది కథనాలు, కమ్యూనిస్టుపార్టీలో సభ్యులయి వెలికివచ్చిన ఈ ముగ్గురి కథనాలతో ప్రస్తుతానికి ఆపివేస్తున్నాము— సం॥)

"ఏకో రసః కరుణ ఏవ"

★

శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రి

ఈనాట భవభూతి మహాకవి ఉత్తరరామచరిత్ర తృతీయాంకము తుదగావించిన యీ క్రింది కరుణరసవర్ణనములోనిది :—

"ఏకో రసః కరుణ ఏవ నిమిత్తభేదాత్
భిన్నః పృథక్పృథగివాశ్రయతే వివర్తాన్
ఆవర్తబుద్బుదతరంగమయాన్ వికారాన్
అంభో యథాసలిలమేవహి తత్సమస్తమ్."

నా యనువాదములోని దీని తెలుఁగిది :—

"కరుణరస మొక్కటే వేఱుకారణముల
వేఱువేఱు విధంబుల మాఱుచుండు
సలిల మొక్కటె బిందు తుషారభంగ
బుద్బుదావర్త రూపముల్ పొందునట్లు."

శృంగారవీర కరుణాద్భుతహాస్య రౌద్రబీభత్స భయానక శాంతములు నవరసములన్న మాట యేనాడో పుట్టినది. వాటికి వత్సల రసమును చేర్చి పదిరసములని కొందఱన్నారు. వత్సల శాంతములను విడిచి రూపక రసము లెనిమిదని కొందఱన్నారు. అంతేకాని, తమ కభీష్టమైనదానిని పురస్కరించుకొని యొకటే రస మన్న ప్రాచీను లెవరును కనరారు. అట్టియెడ నవ రసభరితమైన యాదికావ్యమగు రామాయణ మెన్నో పాళ్లు పఠించినవాఁడును వాల్మీకిమహర్షి పరోక్ష శిష్యుకుఁడైన యీ కవీంద్రుడు పై నిర్ణయము గావించుట యందలి విశేష మేమో యించుక పరిశీలింతము.

శృంగార ప్రధానముగా మాలతీమాధవమును వీరప్రధానముగా మహావీరచరిత్రము నిర్మించియు, నీ కవి యుత్తరరామచరిత్ర రచియించునాటికి రస తత్త్వము చక్కగా పరామర్శించి సర్వప్రాణి సహజమైన కరుణమునకు తప్ప శృంగార వీరాదులకు రసత్వమే సిద్ధింపదన్న నిశ్చయముతోనే పై నిర్ణయము గావించినట్లు పైకి కనబడుచున్నది. ఇట్టి రస నిర్ణీతి మఱియొకఁ డున్నాఁడు—తన రామాయణ చంపువులో శృంగారముతో వీరకరుణాద్యన్యరసములను గూడ సహృదయరంజకముగా వర్ణించినవాఁడయ్యు, తన యాస్థానమందలి ధనంజయుని దశరూపకము లోని రసప్రకరణము పఠించినవాఁడయ్యు, శృంగార ప్రకాశమను రసలక్షణము నిర్మించునాటికి రస స్వరూపము చక్కఁగా పరామర్శించి, సృష్టిలోని స్త్రీపురుషాత్మకమైన సకలజంతుసంతతి ప్రవృత్తియు రతిప్రకృతిక మగుటంజేసి శృంగారమునకు తప్ప తక్కిన వీరాద్భుత కరుణాదులకు రసత్వమే సిద్ధింప దన్న నిశ్చయముతోనే 'శృంగార ఏక ఏవరసః' అని యొక్క మాటతో రసనిర్ణయము గావించినట్లు కన వచ్చుచున్నది—ఇట్లు పరస్పర విరుద్ధములైన యీ రెండు నిర్ణయములలో నేది గ్రాహ్యము? ఏది త్యాజ్యము? అవియు, ఈ రెంటినిబట్టి తక్కిన వీరాద్భుతాదులు రసములు కాకుండపోవలసినదేనా? అవియు, రెండు సందేహములు పాఠకులకు కలుఁగక పోవు. అవి ప్రకృతమైన కరుణమునుగూర్చి చర్చించుటలో కొంతవఱకు తొలఁగకపోవు.

సుఖోత్సాహ భయశోకాదుల యనుభవమందు లౌకికరసముకంటె నలౌకికమైన కావ్యరసము మిక్కిలి విలక్షణమనుచు లాక్షణికులు రసము నిట్లు నిర్వచించి యున్నారు. సహృదయుల చిత్తముల నంటి యణఁగి యున్న రతిహాసశోకాదికమైన స్థాయిభావము కావ్యము చదువునప్పుడో వినునప్పుడో యభినయించు నప్పుడో, యుద్రిక్తమగుచు నభివ్యక్తమై రేఁగుట యున్నట్లు, హృదయమున ప్రవేశించినట్లు, సర్వాంగములను కౌఁగిలించినట్లు తన్మయత్వము కలిగించి తక్కిన ప్రపంచమును మఱపించి వారిచే బ్రహ్మానందమువలె నాస్వాదింపబడెడి యలౌకిక చమత్కారిరూపైన శృంగార హాస్య కరుణాదికము రసమనబడుచున్నది. అది మున్నెప్పుడో యున్న నాయికా నాయకాదులందుండునది కాదు. ఇప్పుడు వారి వేషములు తాల్చిన నటులయం దుండునది కాదు 'ఆయుర్ఘృత' మనుచో, ఆయుర్వృద్ధికి హేతువైన యాజ్య మాయువనబడినట్లే పాత్ర కవిహృదయాంతర్గతమైన రసము పైకి పొంగుటకు కారణమైన కావ్యము రసవంతమనబడుచున్నది గదా యని దానియందుండునదియు కాదు. అది సామాజికనిష్ఠము. రత్యాదిస్థాయి విశిష్టమగు భగ్నావరణ చిదానందమే రసము—ఆ యానందము సుఖాస్వాదమునకే కాదు, దుఃఖాస్వాదమునకును గోచర మగును—

ఈవిధముగా లాక్షణికుల నిర్వచనములును, బహువిధములుగా నాయా మహాకవుల లక్ష్యప్రదర్శన విధానములును శృంగారాదు లెనిమిదియు రసములే యని విద్వల్లోకమున దృఢవిశ్వాసమును గొల్పియుండ దానిని పూర్తిగా నిర్మూలము గావించుటకే వీరీ నిర్ణయములు చేసియుందురా? కాదు. అయితే మాటేమి? "లోకో భిన్నరుచిః" అని యున్నదిగదా! వీరికి కరుణ శృంగారములం దున్న యభిమానముతో డి యభినివేశమే యందుకు కారణమందము. "సుఖ మెక్కువై ఆస్వాద్యము, అది శృంగారమందే యున్నది. వీరాద్భుతాదులం దది యున్నదనుకొనుట భ్రాంతి" అనుచు భోజుడు వాటి రసప్రతీతిని తొలగింపబూనుట, అవి శృంగారమువలె సుఖాస్వాదరూపములు కావని నిరూపించుటకుగాక వేఱేమి? అది యటుండనిండు. ప్రకృతమైన కరుణానిర్ణయము చెప్పుకొందము.

భవభూతి శృంగారవీరములనుగూడా చక్కగా వర్ణించినా, కరుణయందని కెక్కువ యభీష్టము. మాలతీమాధవములోని శృంగారమును మఱపించి యందలి నాయికానాయక మరణోద్యోగకరుణమును, మహావీరచరిత్రలోని వీరమును మించి యందలి సీతావిరహదుఃఖితుడైన శ్రీరాముని కరుణమును ప్రేక్షకుల కెక్కువగా తన్మయత్వము కలిగించునట్లు వర్ణింపబడిన దనుట నిజము. అట్లంగముగా వర్ణించుటతో తనివి తీఱకరామ యుత్తరచరిత మెత్తుకొని కరుణమును కడముట్ట వర్ణించి చరితార్థుడయ్యెను. ఆ కరుణ రసావేశమే పూర్వోక్తనిర్ణయమునకు మూలమని భావించి, అట్టి యావేశమునకు హేతువేమో, వెనుక సూచించినదానినే యిప్పుట నొకింత వివరింతము.

జీవుడు దేహధారియై పుట్టుచు దుఃఖించును నడుమ దుఃఖించును శరీరము విడుచుచు దుఃఖించును. ఇది ప్రాణిసహజము. ఇందువల్లనే జననమరణ ప్రవాహాత్మకమైన సంసారము దుఃఖమయమన్నమాట పుట్టినది. దీనినే యొక వేత్త యిట్లు విశదీకరించియున్నాడు.

"జన్మదుఃఖం జరాదుఃఖం జాయాదుఃఖం పునఃపునః,
సంసారసాగరే దుఃఖం తస్మాత్ జాగ్రతి జాగ్రతి"

దీనినిబట్టి లౌకికరసములలో మొదటిది కరుణమని విస్పష్టము. మొదటిదే కాదు, తుదకు శృంగారవీరాదు లన్నిటికిని గతి యిదియే. ఇందుకు మఱియొక మాట:—

పూర్వజన్మపుణ్యపాపకర్మవాసనలనుబట్టి ఐహికజీవితము సుఖదుఃఖమిశ్రమైయుండునని పెద్దలు కొందఱు మాటవరుస కన్నారుగాని, తాత్త్వికదృష్టితో పరిశీలించిన వేత్తలందఱు నది సుఖాభాసముకాని సుఖము కాదనియు మఱి మరీచికాజలమువంటిదనియు నిరూపించియే యున్నారు. అది లోకానుభవసిద్ధమే. దారపుత్ర రాజ్యాదులవలని సుఖ మెట్టిదో చవిచూచి గాఢవిరక్తిని పొందిన గౌతమబుద్ధుడు "సర్వం దుఃఖం దుఃఖం" అనుచు శోకమయమైన మానవజీవితమం దానందాత్మకమైన సుఖానుభవము ముమ్మాటికి కల్ల యని గంటకొట్టి చెప్పలేదా? ఇంకెందుకు? క్షణికముగానో మూర్ఖత్వముచేతగానో తాత్కాలికముగా సుఖభ్రాంతిని గొలుపు రత్యుత్సాహాది భావములు రసములన్న వాడుక యెట్లో వచ్చినదిగాని, వానియందు నిర్దుష్టమైన సుఖమున్నదా? ఆ భావములకు స్థాయిత్వమున్నదా? సముద్రతరంగచంచలమైన జీవ మెక్కడ? దుఃఖపర్యవసాయులైన రత్యుత్సాహాదులవలన సౌఖ్య మెక్కడ? ఈ మాట శృంగారాదులకే కాదు, లౌకికమైన కరుణమునకును చెల్లునదే. దారపుత్రాది వియోగమున విలపించువారియందును వారిని దుఃఖించుచు నూఱడించువారియందును ప్రత్యక్షముగా గోచరించు కరుణము సుఖాస్వాదరూపమని యెవ్వరేని భావింతురా? ఈదృశమైన రసతత్త్వమును సమగ్రముగా ననుభవమునకు తెచ్చుకొన్నవాడు మన భవభూతి, వేదాంతవిజ్ఞానసునిశ్చితబుద్ధి, శుద్ధాద్వైతుడు. లౌకికకరుణమువలె దుఃఖాత్మకము గాక కావ్యకరుణము సుఖాత్మకమే యగునని చెప్పిచూపి సామాజికుల నానందపరవశులం గావించిన కళ్యవాణి. ఆ లౌకికాలౌకిక రసరహస్య విజ్ఞానమునకు ఫలమే "ఏకో రసః కరుణ ఏవ" ఇత్యాది శ్లోకము.

ఇది కరుణవర్ణనముగాని కరుణలక్షణము కాదు. ఈ కావ్యమును సకల నాటకశిరోరత్న మనిపించిన కరుణరస మెందు విభిన్నగతుల వెల్లివిరిసి ప్రేక్షకుల హృదయములను తనలో లయముగావించెనో, ఆ పంచవటీ రంగములోనిదియును. అందలి సీతారాముల సమావేశము చింత్య మత్యద్భుతము. సీతకు తెలిసియు రామునికి తెలియకయు నున్నవారి దుఃఖాలాపములు రాతిని కరగించునవి. అట్టివారి యవస్థలను చూచి ప్రేక్షకులు తన్మయులగుట యాశ్చర్యము కాదు. సీతకు తోడుగా వచ్చిన దీ దేవత యగు తమసయే "అవురా యేమి సంఘటనము!" అనుచు విస్మయవిషాదవివశయై యప్పటి తన యనుభవము నిట్లావిష్కరించినది. కవీంద్రుడు పాత్రముఖమున పలికించిన యీ వాక్యములలో మానవజీవితమంతా దుఃఖమయమన్న లోకానుభవమును; శోకమూర్తులైన సీతారాముల చేష్టలందును మాటలందును గోచరించుచున్నట్లున్న, శృంగా

రామ్యుతాపములు కరుణవికారములుగాని రసాంతరములు కావన్న యుపదేశమును, రెండు నిమిడి యున్నవి. ఇది యిటులుండ నీ తృతీయాంకము మొదట మురళాపాత్రముఖమున కవి యనిపించిన మాట లివి:—

"అనిర్భిన్నో గభీరత్వా దంతర్గూఢఘనవ్యథః,
పుటపాక ప్రతీకాశో రామస్య కరుణో రసః.

గీ. ధీర గంభీరుఁడగుటచేఁ దెలియరాక
యుండి లోపలఁ గుతకుత యుడుకుపట్టి
రాము కరుణరసంబు దురంత తాప
కారియై పుటపాకసంకాశమయ్యె.

ఇట్లీ తృతీయాంక మాద్యంతము కరుణస్థాయి యైన శోకము తప్ప మఱియొక భావమే గోచరింపదు- తండ్రి మిథిల కేగెనని దుఃఖించు జానకిని రాముఁ డూఱడించుటతో నారంభమైనయీ నాటకమం దెక్కడ పట్టిన నక్కడే కరుణము ప్రత్యక్షమగుట నిజమే కాని, లవ చంద్రకేతు వీరాలాప శస్త్రాస్త్ర ప్రయోగములందు వీరము కనవచ్చుచున్నది. అద్భుతము నందందు గోచరించుచున్నది. ఇది కరుణాద్భుతమిశ్రమని యంతర్నాటకసూత్రధారుచే చెప్పినాడు. అట్టియెడ నీ వీరాద్భుతములు కరుణాంగము లనక కరుణవికారము లనఁదగునా? తగదు. కావున నాటకమంతయు కరుణరస ప్రధానమనియు, "ఏకో రసః కరుణ ఏవ" అను వాక్యము తృతీయాంకమునకు మాత్రమే సమన్వయించుననియు భావింపనగును. దీనినిబట్టి భవభూతిమతమున శృంగార వీరాదులు రసములు కావనెడి యపవాదముకూడా నిరస్తమగుచున్నది. రాళ్ల నేడ్పించిన భవభూతి కరుణరసోపాసకులలో నగ్రేసరుఁ డనుట నిరాక్షేపమే కాని కరుణైకత్వవాది కాఁడు. గోవర్ధనుడు కావించిన స్తుతితో దీనిని ముగింతము—

"భవభూతే స్సంబంధా, ద్భూధరభూరేవ భారతీ భాతి
ఏతత్కృతకారుణ్యే, కిమన్యథా రోదితి గ్రావా?"

మందలింపు

'సాహితీవర్ధన'

అలుకలు మాన వేటికి శశాంక! అమాయిక మా కుముద్వతీ
లలన; త్వదీయదర్శన విలంబన మోర్వని లేమొగందలో
కలగిన యూహడంతి మొనకమ్ముగ రాల్చిన బాష్పబిందువుల్
జల జల వచ్చి చెక్కిళుల చారలు గట్టె సుధాకళానిధీ!

ఈ వసుధాతలమ్ము వెలిగింపగ తూరుపుకొండగద్దెపై
నీ వొక యింత తోచి కరుణింపగ, నిర్మలరాగమూర్తివై
పోవుచు నవ్వి, కన్నులరమోడ్చెడు నీ ప్రణయార్ద్రజీవి నే
లా వెతబెట్టి రాకల విలంబనముక్ బొనరింతువో శశీ!

తీయని యూహలల్లు సుదతీహృదయమ్మది విప్రయోగ బా
ధాయుతమై తపింపగ సుధానిధి నీవు సహించెదేలొకో,
రేయి నొడంగ నీవె సవరించెదు ప్రేయసి నిట్లు ఖిన్నగా
జేయగ నౌనె? భావ్యమె శశీ! ఇది నీ యటువంటివానికిన్.

ఆ లలితాంగి మంద మలయానిల సంహతినైన నోర్వఁగో
జాలని సౌకుమార్యముల చాన, మరింక తదీయమానసం
బే లలితత్వకోటికి గమించినదో! వెతబెట్ట బోకుమీ
ఏలిక నీవు కోపమున కెచ్చటనో తుది యుండగావలెన్.

ఆమె మొడేంద గూఢము సుమా! ఇది నీవు గ్రహించినావొ లే
దో మరి, వేదనాభరముతో కృశియించుటె గాని సుంతయున్
నీ మది నొవ్వ మాచెలి ఘనీకృత రోషవచఃప్రసంగ దీ
క్షామతిగా, పరాఙ్ముఖిగ గన్పడెనే? ఒకనాడు నేనియున్ -

వగపున క్రుంగి, దీనముగ బాష్పములోడ్చి, కలంగు మాచెలిన్
సొగసుల రాణులై సలచుచున్ వలపించెడు పూలకన్నియల్
దిగులుగ జాలి జాలి గను తేరి కనుంగొని యాడుకొందు రే
వో గుస గుసల్ పదింపది 'అపూర్వపు జవ్వని' యంచు వింతగా.

ఈ యవమానపున్ భరము నే గతి మానవతుల్ సహింతురో
యీ! యమృతంపుపంట!! తనియింపగ రమ్ము సదా సుధావచ
శ్శ్రీయుత రాగవల్లికల ప్రేయసి నింక; వృథాపవాద బా
ధాయితజీవిగా మను ప్రియాంగన జూచుచు నెవ్వ డోర్చెడిన్.

అతివ హృదంతరాళమునయందలి ప్రేమరసప్రవాహ సం
తతరమణీయ మందగమన మ్మనుభూతిని గాంచనేర్చు నా
చితి గల జాణయా ప్రణయ శీలికి జీవితసీమనందన
ప్రతతులు కొల్లలం చెఱుగవా? ఇది యేమిటి వింత పోకడల్.

ఏమి వృథా కృధామతివి! ఈ గతి సంధితమిస్రపున్ గుహా
సీమలలోన దాగెద విసీ!! ఇక నాకును కంఠశోష లే
లా? మృదుమానసమ్ము ప్రియురాలిదె తీపని కాన్క వెట్టి, నీ
వీ మధుమాసశోభ గతియింపగ నీకును శుష్క పద్ధతిన్.

ఏల విలంబనమ్ములు శశీ! ఇక లెమ్ము! వసంతపూజకున్
వేళయతిక్రమించె, నకవీయసమై ప్రణయప్రభాత్తరే
ఖాలలితమ్ముగా రసజగత్తు సృజించు వసంతదేవు పూ
జాలయమల్లదే! కదలుమయ్య కుముద్వతి గూడి చెచ్చెరన్.

పెద్దకథ:

బూచీ

★

శ్రీ బలివాడ కాంతారావు

౧౧

"దారి తప్పి వచ్చావా రమణా!" ఉమ భర్త విని కాలే వచ్చే రమణరావును ప్రశ్నించింది. రమణ గతుక్కుమన్నాడు.

లక్ష్మణరావు నవ్వుతూ "ఏమిటా ప్రశ్న?" అన్నాడు.

"ఇంతకాలం జాడే కనపడందే!"

"నే నిదివరకే చెప్పేనుగా, మాతమ్ముడు మెత్తగావుంటాడేగాని గట్టివాడని..."

ఉమ మెల్లగా నవ్వింది. రమణరావు తలవంచుకొని నిల్చున్నాడు.

"సాయంత్రం ప్రయాణం పెట్టుకొని పన్రెండు వరకూ వీధిలో ఏం చేస్తున్నార"ంది భర్త వేపు తిరిగి.

"ఏం చేశాను? దొంగను పట్టి తెచ్చానుగా... ఈ వేళ మాతమ్ముడు పెళ్లికూతురిలా... అబ్బా!! రాటానికి ఎంత సురిపించావంటావ్?"

"పెళ్లికూతు రెందుకవాలి? పెళ్లికొడుకు సిగ్గుపడడాయేం?"

"జ్ఞాపకం తెచ్చుకో—ఆరోజున ఎవరు సిగ్గుపడ్డారో?"—ఉమ వెక్కిరించింది.

రమణరావు ముఖం బాగా క్రిందికి వంగిపోయింది. సంకోచంతో మన స్సంతా కొట్టుకపోవటంమూలాన పాపయేడుపు నిద్రలో యేదో వింటున్నట్టుండటానికి. లక్ష్మణరావు "రా తమ్ముడూ"అంటూ మేడమెట్లు పైకిపోయాడు.

ఉమ యీపరిస్థితిని గ్రహించిందేమో దగ్గరగా వచ్చి "ఏం రమణా! అదోలా వున్నావ్!"

"ఏమీ లేదు" సర్దుకొని ముఖం త్రిప్పాడు.

"పాప ఒకటే ఏడుపు. ఏం మంత్రం వేశావోకాని... చెంగల్పట్టు మాతో రాకూడదూ?"

ఈ ఆహ్వానం రమణరావులో ఒక్కసారిగా ధైర్యాన్ని చొప్పించింది. "రాకేం—వస్తాను సెలవు చూసుకొని." ఉమ నవ్వి "నా ముఖం చూసి చెప్పు రమణా" అంది ఉత్సాహంగా.

రమణరావు వెలుగులేని నవ్వునవ్వి తలెత్తి ఉమ వేపు చూసి "తప్పకుండా వస్తాను" అన్నాడు.

ఇంతలో పాప పరుగెత్తి 'చాచా'అంటూ కేకలు వేసుకొని వచ్చింది. ఇద్దరూ యే జన్మలోనో పూర్తి కాని అనుభూతిని అనుభవిస్తున్నట్లున్నారు. రమణ కంటిరెప్పలు చెమ్మగిల్లాయ్. మాటాడటానికి పెదిమల గగుర్పాటుతో శక్తిలేకుండాపోయింది. ముసలాయన అప్పుడే వస్తూ 'యేం వోయ్! రొక్కడా అగపడ లేదే.'

ఈ యింటిలో తను భయపడే విషయం తెలియ నట్లే సంచరిస్తున్న వాళ్లందరినీ చూశాక సరిగా నిల్చోగలిగాడు. ఈసారి మాట్లాడటానికి ఆయనలో పట్టుదలా ఉత్సాహం, రేకెత్తాయ్. లక్ష్మణరావు అన్నట్లు మనిషి వాగినంతమాత్రాన వానిలో యేదో గొప్ప వుందని కాని, వాగనంతమాత్రాన వానిలో గొప్ప లేదనీ మాత్రం అనలేం. కానీ మాటాడవలసి నప్పుడు మౌనం దాలిస్తే, లోకువకూ, అనుమానాలకూ తావిస్తుందని అన్నాడు.

"ఆఫీసుపని తొందరలో రాలేదు."

"ఆ పట్టుదల మనిషిలో వుంటే మంచిదే. మనం జీతానికి పని చెయ్యకూడదోయ్. ఈ రోజుల్లో కష్ట పడేవాళ్ళకి అన్యాయాలు జరుగుతున్నాయని అను కొని మనం వాళ్లలో కూడితే, మనిషి అంతరాత్మ

ఉన్నవాడు కాబట్టి ఎప్పుడో ఒకనాడు మానసికంగా నైనా శిక్ష అనుభవిస్తాడు.

రమణ బదులు చెప్పలేదు. కాని లోలోన గర్వ పడ్డాడు. మీదికిపోయిన ఉమ కేక వేసింది.

పాప నెత్తుకుని తలదించి మెట్లు ఎక్కుతూంటే పాప చటాలున

"బూచీ పిన్ని అదిగో చాచా" అంది. రమణ తల సిగ్గుతో బరువెక్కింది. కాళ్లు కదప లేకపోయాడు.

"పిన్ని! అన్నీ అబద్ధాలే—బూచీ, బూచీ అటా..."

ఈ, అటా, లానే తన మనస్సు అసంపూర్ణమైన ఆలోచనలతో నిండిపోయింది.

"చాచా, బూచీ పాపాయిల్ని పెద్దవాళ్లని బిస్కట్లలా నమిలేస్తారు కదూ?."

దీనికి జవాబులేదు, "చెప్పు చాచా!" అంటూ ముఖంలో ముఖం పెట్టి పీక గట్టిగా మెలి వేసింది.

"ఏం తమ్ముడూ అక్కడ నిల్చున్నావ్? మీదికి రా" అరిచాడు. గదిలో తులసి లేదు. మేడమీదికి వెళ్లాడు. ఉమ, తులసి ఒక సోఫాలో కూర్చున్నారు. లక్ష్మణరావు గదిలో యిటూ అటూ పచారుచేస్తూ, తులసి ప్రక్కనే వున్న కుర్చీ చూపించాడు రమణ రావుకు. రమణ సందేహిస్తుంటే పాప దిగి తన చిన్న పేముకుర్చీ, ఆ కుర్చీ దగ్గరగా లాక్కుని కూర్చుంది. ఆ కుర్చీమీద కూర్చోవటం తప్పించి గత్యంతరం లేక కూర్చున్నాడు.

ఉమ రమణను ఉద్దేశిస్తూ "ఆ వోలా వున్నావేం" అంది. ఈ ప్రశ్నకు సమాధానమిచ్చే బాధ్యత తనదన్నట్లుగా, లక్ష్మణరావు కలుగ జేసుకుని "నే చెప్తాను, నువ్వు ఒక విషయం వప్పు కుంటే"

"మీరేం చెప్పక్కర్లేదు" అంది ఉమ.

"అయితే నువ్వు అసలుసంగతి తెలుసుకోలేవు. నీకే నిజం కావాలనుంటే, ఆడవాళ్లుకూడా తప్పులు చేస్తారని ఒప్పుకో,"

తనని కొన్ని రోజులనుంచి ఆవరించిన అను మానం ఎలాగో తొలగిపోతుందని వుత్సాహంగా "వొప్పుకుంటాను, చెప్పండి" అంది ఉమ.

ఆ వేళకు తులసి రమణ వేపు కళ్లువిప్పి చూడ టం అదే తొలిసారి.

లక్ష్మణరావు అటూయిటూ పచారుచేస్తూ మొద లెట్టాడు. "యిది ఒక ఆదర్శ ప్రేమకు సంబంధిం చిన విషయం! యిలాంటివి జ్ఞాపకం వస్తే చాలా బాధగా వుంటుంది ఎంచేతంటే నాకు తెలుసు. ఉమ లేనప్పుడు నేనెంతగా బాధపడ్డానో, ఉమ ఉన్న ప్పుడూ అంతగానే బాధపడ్డాను. ప్రేమను వర్ణించే వాడు వ్యాఖ్యానించేవాడు వుత్త వెఱ్రివాడు. ఈ సంసారం అనేది ఒక సాగరం. ఆ గగ్గోలు సర్వకాలా లలోను యేదో ఒక స్థాయిలో వుంటూనే వుంటుంది. అది కోయిల అరుపని తృప్తిపడటంగాని, గార్దభస్వర మని చిరాకుపడటంకాని మనలో వుంది..."

మెల్లగా "ఏం అక్కా తలపట్టుకున్నావ్" అంది తులసి- అప్రయత్నంగా. రమణరావు ఉమ వేపు చూడబోయి తులసి వేపు చూశాడు. ఎవరిదృష్టీ తనవేపు లేకపోవటంతో "ఈ కాలంలో నిజంచెప్తే, అందరకూ కోపమూ, తలనొప్పీనీ! భావకవిలా హిమ వత్ శిఖరాన్ని, వేదాంతిలా సముద్రపులోతుల్ని, చూసేవాడే, యీ కాలంలో అసలైన ప్రేమికు డౌతున్నాడు. నేలా భూమిని చూసి బ్రతికి పని చేసి మాటాడేవాడి పెళ్ళానికి తలనొప్పిరాదూ?"

ఉమ బలవంతాన నవ్వుని ఆపుకొని చెయ్యి అక్కడనుంచి తీసి వేసింది.

"ఆకలౌతూంది వడ్డిస్తారా?" అంటూ, రమణ దగ్గరగా వచ్చి, చెవులో యేదో చెప్తోన్న పాప దగ్గ రగా వంగి వింటున్నాడు. రమణ అంతా విని ఫక్కున నవ్వి పాపను ఎత్తుకొని నిల్చుండి పోయాడు.

"ఏం చెప్పింది రమణా" అంది ఉమ.

"వాళ్లనాన్న చాలా కథలు చెప్పతాడట"

"సబ్బాలా డబడబ వాగమంటే—కోతలు కోస్తా...... ఉం."

"ఎవరూ చెవులు మూసుకోరేం?..." అని, "నాకూ వచ్చు కథలు"......

పాప చప్పున "చాచా మంచి కథలు చెప్తాడు నాన్నా...నిఫ్ఫూ విను నాన్నా"

లక్ష్మణరావు నవ్వి "ఈ వేదాంతివెఱ్ఱిలో పడిపోలేదూ నే! చిన్నాన్నని పిలవ నేర్పిస్తున్నావ్ గా! యిక్కడే వుండిపో!!"

తులసి ఆ త్రోవనే జారిపోతూంటే...చిన్న కొంటెచూపు పారేసి "ఆ...ఆ...లే తమ్ముడూ భోజనానికి........."

ముసలాయన ఈ వేళ చాలా వుత్సాహంగా వున్నారేమో భోజనందగ్గర చాలా విషయాలు చెప్పకుపోతున్నారు. వ్యంచిచదరంగం పెట్టుకొన్నారు. రమణను నేర్చుకోమని బలవంతం చేస్తున్నారు. లక్ష్మణరావు మామూలుధోరణిలోనే "మనిషికి యీ నిత్యజీవితంలో కష్టాలు కొంతసేపు మరచిపోవాలంటే యేదో ఒక వ్యసనం వుండాలి. తాగేవాళ్లంకాం. చీట్లాటదాసులం కాం, మరి యిదైనా......"

ఉమ అడ్డొచ్చి "పుస్తకాలు చదవటం!"... ముసలాయన కలుగచేసుకొని "చదరంగం ఒక వ్యసనం అంటావేంరేయ్" అన్నారు.

లక్ష్మణరావు నవ్వాడు సమాధానంగా. మాటలు మార్చి ఉమనుద్దేశించి "తులసేది !......ఆ ప్రశ్న మీ చెల్లెలకు వేస్తే?"

"అదేమో నిన్నటినుంచి అదోలావుంది."

భార్య మాటలకు "ఏం కోపం వచ్చిందా ?"

"వస్తే మరెవరిమీద వస్తుంది...మీమీదే రావాలి......"

"అంతకంటే, యింకేం భాగ్యం కావాలి? ఆడవాళ్లు పైకి కోపంగావుంటే, లోన అభిమానంగా వున్నారన్నమాట!"

రమణ చిన్నినవ్వునవ్వి లక్ష్మణరావు ముఖం వేపు చూశాడు. "ఏం తమ్ముడూ అంటేనా?"

రమణముఖం చిరునవ్వుతో వెలిగింది.

"పాతివ్రత్యానికి మంచితమ్ముణ్ణే సంపాదించారు."

ఉమ కోపంగా మూతి ముడుచుకొని, రమణ దగ్గరగా వచ్చి "మజ్జిగ పోసేదా రమణా!" అంది. కావాలన్నట్లు తలవూపాడు. మజ్జిగ పోస్తూండగా లక్ష్మణరావు అన్నాడు. "ఏది సత్యం...ఏది నిత్యం! ...ఏదో అనంతంగా గడపటానికని యీ భూమిమీద మనుష్యరూపాలతో వ్రాలాం. ఈ చిన్న కాలంలో, కాంతులతోనూ, కష్టాలతోనూ, నష్టాలతోనూ, మూతివిరుపులతోనూ, మన ఆనందాన్ని మన చేతులతోనే ఖూనీ చేసుకోవటం...!"

ఉమ తీక్షణంగా చూసింది భర్తవేపు—యీ హాస్యాలకు వేళాపాళా లేదన్నట్లుగా...రమణ నవ్వకుండా వుండలేకపోయాడు. ముసలాయన మెల్లగా జారిపోయారు.

"తమ్ముడూ — మొగాళ్లు మొగుళ్లైనోయ్... అసలు విషయం చెప్పకుండా ఏడిపిస్తున్నాం... చూశావా."

ఉమ చిరాకుగా "తులసీ" అని కేక వేసింది. మళ్లీ మళ్లీ కేక వేయగా "హు" అనే పలుకు వినబడింది.

"యిలా రా" అని మళ్లీ కేక వేసింది.

తులసి వచ్చి తలవంచుకొని నిలుచుంది. భార్యను మాటాడటానికి అవకాశం యివ్వకుండా నే- "ఏవమ్మా! మరదలు పిల్లా!! కాస్త మజ్జిగ పోస్తావామ్మా! మీ అక్కగారికి కోపంవచ్చింది...!!"

తులసి మాట్లాడలేదు—ఉమ జలపాతం పడేటట్లు మజ్జిగపోసింది. అన్నం కలుపుతూ "మీకు నామీద కోపంవచ్చినట్లు, మీ అక్కగారు సెలవిస్తున్నారు. మనం మామూలు మనుష్యులం—తెలిసో తెలియకో తప్పులు చేస్తూంటాం...నువ్వు మామూలు మనిషివే...నీ జీవితకాలంలో నీకు తెలియకుండానే ఉద్రేకంతోనో, అజ్ఞానంతోనో, తప్పు చేస్తావ్... క్షమించమనటానికి పిలిపించాను..." తన ఉద్దేశాన్ని బహిర్గతంచేసి యీ మనిషివైపు రమణ చూసి, పెద్ద నిట్టూర్పు విడిచాడు.

ఉమ వెక్కిరిస్తూ "ఇక వూరుకోండి" తులసి వేపు తిరిగి...'మాడే పెద్ద లెక్చర్లు కొట్టున్నారు... నే నేమైనా అంటే నవ్వేస్తారు".

తులసి మాట్లాడకుండానే వచ్చినత్రోవను జారిపోతూవుంటే వుమ నోరు అవులించి చూసింది. లక్ష్మణరావు పకపకనవ్వి..."ఆడవాళ్ల కోపాన్ని పట్టించుకోనేవాడు - మగవాడే కాడంటాను...ఏం తమ్ముడూ అంటేనా?" రమణరావుకు నవ్వాలో యేడవాలో యేం చెయ్యాలో తెలియక బేజారెత్తిపోయాడు.

౧౨

ముసలాయన భోజనం అయ్యాక మేడమీదకు వెళిపోతూన్న లక్ష్మణరావును పిల్చారు. రమణకూడా ఆయనను అనుసరించాడు.

"ఆడగలను కానీ, సాకీరకం చదరంగంమీద ఆట్టే నమ్మకం లేదండీ.౬.ఇది యీ శతాబ్దానిది కాద న్నాడు." లక్ష్మణరావు టేబులుమీద వున్న వాటిని చూసి.

ముసలాయన ముఖమెత్తి "నీ వుద్దేశం ?" అన్నారు.

"ఆటంబాంబులు, హైడ్రోజన్ బాంబులు, మార్షల్స్, ఫీల్డు మార్షల్స్, రాజకీయ నాయకులు, మధ్యను చచ్చే అమాయకపు ప్రజలు వుండాలి, యీ శతాబ్దపు చదరంగంలో."

"బాగా నేవుంది—పోనీ రెండాటలాడతావా?"

"రా తమ్ముడూ" యెదురుగా కూర్చోబెట్టి రెండాట్లవరకూ అక్కడ వున్నాడు. రమణరావు కొంచెం తక్కువున్నవాడిమల్లే రెండు ఎత్తులు వెయ్యటంతో, మేడమీదకు వెళ్లాడు.

పాప ప్రక్కనే నిల్చుని ప్రశ్నలవర్షం కురిపిస్తోంది.

"సుత్రంమీద కూర్చోరేం చాచా ?".

"కూర్చుంటారు."

"అది సుత్రం కాదే—కాదు..."

చాచా దగ్గర, జవాబులు ఒకంతట రాకపోవటం చూసి మేడమీదకు ఒళ్లింది. నాన్న నిద్రపోతున్నారు. బూచీ పిన్ని ఒక్కత్తే కూర్చుంది. అమ్మకూడా నిద్ర పోతోంది. అక్కడ వుండటానికి మనస్కరించక మళ్లీ క్రిందకువచ్చి "చాచా" అంటూ బలవంతం చేస్తోంది. గడియారం మూడుకొట్టింది. లేవాలను కుంటే ముసలాయన యింకో ఆటలో యోశ్చేద్దామన్నారు; ఐదునిమిషాల్లో ఆటకట్టు. ముసలాయన పకపక నవ్వి "కొత్తివాడిలా ఆడిలేదోయ్...వారం రోజులు ఆడావంటే యెవరాకైనా కట్టేసావన్న మాట!".

ఇంత పొగిడ్తెను తిగకపోయినా, ముసలాయన యేదో స్వల్పలాభంతో పైకెత్తుతున్నారని గ్రహించక పోలేదు.

లేవాలనుకుంటే వసంత వచ్చింది. ముసలాయన ఆమెను మేడమీదకు వెళ్లమన్నారు. ఆమె వినకాల రమణరావును లాక్కెళ్లింది పాప. లక్ష్మణరావు అప్పుడే మేల్కొన్నాడేమో, వసంతవైపు విదానించి చూస్తున్నాడు. వసంత తులసిని వాదనలోనికి దింపటానికి ప్రయత్నిస్తోంది.

లక్ష్మణరావు ఉమ లేచాక నవ్వుతూ, "తమ్ముడూ! అలా నిల్చుండిపోయావేం—కూర్చో" అంటూ తులసిదగ్గరగా వెళ్లాడు. వసంత లేచినిల్చుంది. ఉమ దగ్గరగా వచ్చి "యీయనే..." అంది. పూర్తిగా చెప్పమన్నాడు లక్ష్మణరావు. వసంత నమస్కారమండీ అంది. లక్ష్మణరావు ప్రతినమస్కారం చేస్తూ నవ్వి—

"కవులు వర్ణించినతీరు వేరు- నేనే మిమ్మల్ని వర్ణిస్తే మీ తలనుండి పాదాలవరకూ వర్ణించను. ఎందుచేతంటే నా ఫ్రెండ్సు అంతా పరసులు—అందకత్తెలను చూసేవాళ్లాను."

"మాటలు కట్టిపెట్టండంది" కోపంగా ఉమ.

"ఆ అమ్మాయికి లేనికోపం — మధ్యనునీ కెందుకు"—అంటూ అటు తిరిగి "మీజడను వర్ణిస్తానండి...ఎంత కష్టపడ్డారో—ఆ గజం పావు జడకోసం—మా ఆవిడ రీటా వర్గైరా సెంటెడ్ ఆయిల్స్ వదిలే సుముహూర్తం ఏనాటికైనా దగ్గరపడుతుందని ఆశ..."

వసంత ఉమ పొట్టిజడవైపు చూసి సగర్వంగా నవ్వింది.

ఎదురుగా, మరచిపోలేని తాత వలుసతో దీక్షితమైన రమణముఖం చిప్పన చూసి, ప్రయత్నించి ముఖం యింకోవైపు త్రిప్పుకుంది.

లక్ష్మణరావు తన మామూలు ధోరణిలో పడిగానే వుమకు భరించలేనంత కోపం వచ్చింది. ఐదు నిముషాల పరిచయంతో ఆ అమ్మాయిని పరిగెత్తించటంతో ఉమ గట్టిగానే గొణుక్కుంది.

లక్ష్మణరావు యిటూ అటూ తిరుగుతూ "స్వర్గ సౌఖ్యం నరకంలో కత్తేగాని తెలుసుకోలేం. ప్రేమకు రోటుబోటు లేకపోతే దానికి విలువలేదు. అలాగే మీవారు మానిముద్రాంకితులైతే అప్పుడు వీకారి స్తావు—ఏమిటి యిలాంటి మాగవెంగుడు దొరికాని

...అప్పుడు నేను వరవీరాయని వేల్పునైపోతాను సుమా!"...

ఇంట్లో వున్నవాళ్లంతా వుమవేపు చూసి నవ్వారు. పాపకూడా నవ్వింది. "నీకేమిటో తెలిసింది" అన్నాడు లక్ష్మణరావు.

"చాచా, గట్టిగా నవ్వుతాడు నాన్నా"...

లక్ష్మణరావు ఫక్కుమని "తమ్ముడూ! భలే భట్రాజుని సంపాదించావోయ్!!" అంటూ కూతుర్నెత్తుకొని "అవునమ్మా! మీ చాచా నవ్వితే నవరత్నాలు రాల్తాయ్...సిగ్గుపడితే ఆడవాళ్లకే అభిమానం పుట్టుకొస్తుంది. చాలా మంచివాడమ్మా మీ చాచా!".

పాప మళ్లీ నవ్వింది. సాయంత్రం నాలుగ్గంటలైంది. వసంత వెళ్లిపోయింది. స్టేషనుకు బయలు దేరారు.

వాల్తేరు ప్లాటుఫారం—రమణ పాపనెత్తుకొని సెకెండ్ క్లాసు కంపార్టుమెంటు దొనరగా నిల్చున్నాడు. ఉమ, లక్ష్మణరావు, ముసలాయన యేవో మాట్లాడుకొంటున్నారు. తులసి పెట్టెలో కూర్చుని రెండోవైపు ముఖం త్రిప్పింది.

పాప అప్పుడప్పుడు యేదో సందేహం తీర్చుకోటానికి "చాచా" అని పిలుస్తూ పైకుబికి రాబోతూన్న కన్నీటికి అడ్డొస్తుంది. అక్కడే ఒకనాడు చిలకలాపలికి కన్నీరు తెప్పించింది. యీ వేళ అక్కడే చాచా, చాచా, అంటూ తియ్యగా పలికి కళ్లల్లో నీరు వుబికిస్తూంది.

పాప ముఖంవైపు చూస్తాడు. ఒళ్లంతా గగుర్పాటు కెందటంలో మళ్లీ ప్లాటుఫారం, అగపడుతుంది. పాప యేకో ప్రశ్న వేస్తుంది. జవాబు చెప్పటానికి ధైర్యం తెచ్చుకోక విధిలేదు.

"అయితే యనుకు నవ్వాడా చాచా.?"

"అవునమ్మా... నవ్వేపాపలను చూసి నవ్వుతాడు."

"నేనెప్పుడూ నవ్వుతాను చాచా" అంటూ కిలకిల నవ్వుతుంటే గుండె మరింత బరువెక్కిపోయేది.

"సింహం జడిసిపోయింది కదూ..."

"అవునమ్మా — సాతివాహనుడూ - నీలాంటి చిన్నపాపాయే కదూ! ఆ పాపాయికి భయమే లేదు"

"సింహం చూపించవు చాచా"

"ఇప్పుడు నిన్ను చూసి సింహం యేడుస్తుందమ్మా"

"సింహం యేడుస్తుందా?"

మొదటి అంత పెద్ద సమాధానం గద్గదస్వరంతో ఎలాగో యివ్వగలిగినవాడు, గుండె గట్టిగా పట్టుకున్నాడు. పేపర్లబ్బాయి కేకలు వేస్తున్నాడు. 'చా' అంటూ ఒక కుర్రవాడు అరుస్తున్నాడు. పాప 'చాచా' అంది. ఆ కుర్రవాడు యెదురుగా నిల్చొని యెన్నికప్పులు బాబూ అన్నాడు. అక్కర్లేదని సైగ చేసి "అవునమ్మా—సింహానికీ మనలాంటి ప్రాణమే...అదికూడా ఏడుస్తుంది."

"ఏహ్యే - సింహాలు మంచివే కావు..."

పెదిమలమీద నవ్వూ యేడుపూ ఢీకొన్నాయ్. ఉమ రైలెక్కుతూ—"దసరాకు వస్తావు కదూ" అంది. పాపముఖం వేపు చూస్తూ నిలబడిపోయాడు కాని జవాబీయలేకపోయాడు. లక్ష్మణరావు ఉమ ప్రక్కనే కూర్చుని "పిలు చూసుకొని ఒకసారి రా తమ్ముడూ" అన్నాడు. రావోయ్ బండి కదిలేవరకూ కూర్చో అన్నారు ముసలాయన. "చాచా రైలెక్కటం మా అంది" పాప.

ఉమకు దగ్గరగానే కూర్చున్నాడు. రైలు కూత వేసినా కదలాలని లేదు. లేచాడు. లక్ష్మణరావు పాపను గట్టిగా పట్టుకొన్నాడు. రమణ రైలుదిగి అందరికీ నమస్కారం పెట్టాడు. చాచా అని గోల పెడ్తూన్న పాపను పట్టుకొనే, మీ చెల్లెల్ని నమస్కారం అందుకోమను అన్నాడు. తులసి ముఖం త్రిప్పలేదు. లక్ష్మణరావు నవ్వి "నమస్కారం అందుకొనే సంస్కారమైనా మీ చెల్లిలో లేదు" అన్నాడు. తన హృదయంలో దొర్లుతూన్న మాట లెలా అందుకోగలిగాడని రమణ విభ్రాంతి చెందుతుంటే రైలు కదిలింది. పాప కేకలు హెచ్చాయి—నీరు నిలిచిన కళ్లతో పెట్టెవైపు చూశాడు. ఉమ కళ్లు తడిసిపోయి వున్నయ్.

౧౩

లక్ష్మణరావు సిగరెట్ మీద సిగరెట్టు ముట్టించి చీకటిలో మునిగే ప్రకృతివేపు చూస్తున్నాడు. చీకటిని చీల్చుకుంటూ రైలు పోతూంది. పాపయేడ్చి యేడ్చి నిద్రపోయింది. ముసలాయన చదరంగం సెట్టు తీసి, తులసిని బలవంతంచేశారు. లక్ష్మణరావు కాస్సేపు ఆడాడు. తులసికూడా వుమలా పరుపు మీద వారపడింది.

వాచీకి కీ యివ్వటాని లక్ష్మణరావు తీసేసరికే సరిగా రైలు ఆగింది. పది నిముషాలు తక్కువ తొమ్మిదైంది. ముసలాయన, తులసి నిద్రలో వున్నట్టున్నారు. ఉమ చప్పున లేచి కూర్చుంది ఆమె నిద్రపోలేకపోతూంది. ఆ కంపార్టుమెంటులో పైవారింకెవరూ లేరు. కీ యిచ్చాక లక్ష్మణరావు అడిగాడు "పడుకోరాదూ" అని. ఉమ జబాబు చెప్పలేదు. పాప పలవరింపులు యిద్దరూ విన్నారు. "చాచా దేశ్చే సింహాలు - మంచివే కావు." ఉమ వూపిరి పైకి పీల్చి పెదాలు బిగపట్టింది.

లక్ష్మణ రావన్నాడు "రమణని ఎప్పుడైనా తిట్టావా"అని.

"హూ" అంది వుమ.

"బహుశః : చెప్పుడు మాటలువినుంటావ్ ! ఆ బరంపురం నించి వచ్చిన ముసలాయన చెప్పింట్లా రనుకొంటాను."

"అవును. వాళ్ల పెదనాన్న చెప్పినమాట నమ్మలేము ?"

"నమ్మ లేమన్నావ్ ?"

"మెత్తగా వున్నవాళ్లు గొంతుకలు కోస్తారన్నాను"

"ఆలోచించకుండా అనుంటావ్, మాట అంటే పడే సహనం రమణకు వుందని! బహుశః నీకు ఆడవాళ్ల శీలం యెందువుండే గౌరవంబట్టే తొందరపడి వుంటావ్ !"

ఉమ మాటాడ లేదు. తరువాత యింకేమి అనుకోడు రమణ అని చెప్పావని కూడా చెప్పలేక పోయింది.

లక్ష్మణరావు సిగరెట్టు ముట్టించి అన్నాడు. "ఆ ముసలాయన దూరపుబంధువు. వరసకు పెదనాన్న, యేమైనా రమణ యే స్త్రీగొంతుకా కొయ్యలేదు."

"అహా" అంది వుమ.

"సవతితల్లి చాకిరీ చెయ్యించి, యీ మెత్తదనం అలవరిచినా, రమణలో చెప్పుకో తగ్గ గుణాలు వున్నాయి."

ఉమ భర్త వైపు మొఖం ఎత్తి చూసింది.

"భర్త అమాయకుడు. సినీమాల్లోని, శృంగారపు నవలల్లోని, కథానాయకుడిలాంటివాడు కాడు. నలుగురికష్టాలు వింటాడు. తన కష్టాలు నలుగురితోను చెప్పుకుంటాడు. భార్యకు కావలసింది కథానాయకుడు. ఆమెకు పొరుగున వున్న రమణ అగపడ్డాడు. ఆమెగురించి చెపుతూ రమణ అన్నాడు. "ఈ కాలంలో ఏకపత్నీ వ్రతులగురించి చెప్పుకోటం, వాళ్లద్రోవలో నడుచుకోవటం హాస్యాస్పదంగా వుంటుంది. కానీ నాకు బుద్ధివచ్చిన దగ్గరనుంచి ఆపట్టుదలమాత్రం వుంది." ఉమా నే నెందుకు రమణను హర్షిస్తానంటే మనిషిలో ఆ మాత్రం ఆత్మపరిశోధన వుండాలని. ఆదర్శాల వెనుక నూటికి నూరు పాళ్లూ పనులు జరపలేరు. ఆ పొరుగావిడ కౌగిలించుకుందంటే యెంత బాధపడిందో వూహించక్కర్లేదు. ఆ తొందరపాటుతో ఆమె భర్త కంట బడింది. రమణ, భర్త యిద్దరూ తూలనాడా రామెను. నిందమాత్రం రమణమీద పడింది. తండ్రి తలెత్త లేక యింటినుంచి పొమ్మన్నాడు......"

రైలు కదలటంవల్ల లక్ష్మణరావు భార్య చెవి దగ్గర నోరుపెట్టి మిగతా విషయం చెప్పాడు. ఇద్దరూ చాల రాత్రివరకు మాట్లాడి నిద్రపోయారు.

లక్ష్మణరావు నిద్రనుంచి మేల్కొనేసరికి తెలతెలవారుతోంది. తులసి అప్పటికే కూర్చుని తూర్పున ప్రకృతి సరుగును తిలకిస్తోంది. తలత్రిప్పి లక్ష్మణరావు మేల్కొనటం గమనించి చిన్న నవ్వును పెదాలమీదికి ప్రాకించింది. రైలు విజయవాడ స్టేషనులో ఆగటంతో లక్ష్మణరావు సిగరెట్టుపీకను పారేసి.

"ఏమమ్మా? ఏం కలగన్నావేంటి ?"

"నేను చెప్పవంది" తులసి.

"నాకు తెలుసు! నవ్వుతున్నావుగా, తియ్యని కలే!! పద్దమ్మా తియ్యని కలలుకన్నవారి కలలు కలలుగానే వుండిపోతాయి!"

"చాల్లెండి!" నేను మేల్కొనేవున్నానని చెప్పటానికి బదులు వున్న యీ మాటలు రాల్చింది.

"స్వానుభవంతో చెప్తున్నా! ఒకానొకప్పుడు విమానంమీద విహరించాను, అందమైన పెళ్లాంతో! కానీ యేమైంది?"

ఉమ వెక్కిరించి ముఖం త్రిప్పింది. తులసి ఫక్కున నవ్వి "మువ్వ దొంగవు బావా! అక్కని నా యెదురుగానే ఆడిస్తావ్! అంతే."

"ఏకాంతంగా భార్యని ఆడించేవాళ్లెవరైనా వున్నారా? వచ్చే తిమ్మడు ఎక్కడున్నాడోగానీ ...బహుశః నీలా కలలు కనేవాడు కాడని నా విశ్వాసం!"

"నీ విశ్వాసం మాటకేంగానీ—ఏమోయ్! కాస్త కాఫీ, గీఫీ మాట ఆలోచించావా?" ముసలాయన అందుకోవటంతో లక్ష్మణరావు లేచి నిల్చున్నాడు.

౧౪

రమణరావు దిగజారిన మనస్సులో వుత్సాహం ఒక్కసారిగా తొణికిసలాడింది. లక్ష్మణరావు వ్రాసిన వుత్తరం ఆయన మాట్లాడినట్లే వుంది. పాప విషయమై ప్రస్తావన తెచ్చి, ఒక వ్యక్తిజీవితంలోని విషమఘట్టాలని చర్చించాడు. "కొన్ని ముఖాలుంటాయ్. ఎలాంటివాళ్లకైనా ఆ ముఖం చూడగానే అదొకవిధమైన అభిమానం పట్టుకొస్తుంది. ఏ రోజైతే తొలిసారిగా నిన్ను చూశానో, ఆ రోజే అనుకొన్నాను, నీకూ నాకూ ఏదో సంబంధం వుందని" వ్రాశాడు.

ముఖ్యంగా తన జీవితాన్ని అర్థంచేసుకొని ఔన్నత్యాన్ని ప్రసాదించటం రమణరావు నమ్మలేకపోయాడు. "పైకి ఘరానాగా కనబడేవాళ్లే, కార్యవాదులు, గౌరవార్హులు, అనుకోవటం పొరపాటు. నిజానికి చెప్పవలసివస్తే సామాన్యమానవుల హృదయాల్లో అంతులేని ఆ వేదనతోపాటు అసలైన నిజాయితీ వుంటుందని, వాళ్లనే నమ్మటం నేర్చుకోవాలి ఇంకొక విషయం, ధనికవర్గాలు ఒకకూటమిగా వుండటం, మధ్యతరగతివాళ్లు మీదికి వచ్చే ఆర్థికస్తోమత లేకపోవటం, యీనాటి సంఘపు అనర్థాలు. రెండోది సాధారణంగా జరగని విషయం; అంచేత ధనికవర్గాలు దిగిరావలసిన అవసరం ఎంతైనా వుంది. ఇవన్నీ వాదనలు వుద్రేకాలూను. విప్లవం అన్నది వస్తేగానీ, మెదళ్లకు మేద లుండవు. ఈ విప్లవం కొందరి మెదళ్లలో పనిచేస్తుందని తులసితో వాదించాక తెలుసుకొన్నాను. ఈ విప్లవం ఒకరిమీద ప్రేమ అంకురించటంవల్ల రావచ్చు, లేదా మొదటినుంచీ వున్న విప్లవపంథా ఒకరిమీద ప్రేమను అంకురించనూ వచ్చు. సరే! పాప నీకోసం చాచా అని ఏడవకుండా వూరుకోలేదు. ముసలాయన నిన్ను చదరంగం ఆటకు రమ్మంటారు రోజూనిన్ను. నీ తెలివితేటలతో ఆటకట్టటం నేర్చుకోవాలి!"

ఐదుపేజీల ఆ వుత్తరంలో యింకా మరికొన్ని విషయాలు చర్చించాడు. ఆనెల 22వ తేది తులసి వచ్చేస్తూందంటే రమణ నమ్మలేకపోయాడు. యింకా మూడురోజులే వుంది. లక్ష్మణరావు తులసిని ముసలాయనను స్టేషనులో కలుసుకోమన్నాడు.

సరిగ్గా వెళ్లిన పదిరోజులనాటికే తిరిగి వచ్చేశారు. రమణను చూసి "వచ్చేవోయ్! లక్ష్మణరావు చెప్పాడులే నువ్వొస్తావని" ముసలాయన పలుకులకు మెల్లగా నవ్వి తులసివైపు చూశాడు. ఆమె తనవేపే చూస్తూండటం గమనించి, తల దించి, తలెత్తబోయాడు. కూలీలు సామాను మోసుకొస్తూంటే ముగ్గురూ గేటు దాటారు...

ఇంటిదగ్గర, ముసలాయనదగ్గర రమణ శెలవు తీసుకొంటూ చెప్పారు "రోజూ సాయంత్రం తప్పకుండా వస్తూండవోయ్. చదరంగం యీ పదిరోజుల్లోనూ బాగా అభ్యసించుకొంటాను."

ఇంతలో వసంత వచ్చింది. "ఏమిటే యీ యోచనలో" అంది తులసి.

"మామయ్యగారింటినుండి వస్తూ—తలుపు తీసుంటే వచ్చాను, ఏం? యింత వేగంగా వచ్చేశావ్?"

ముసలాయన అందుకొన్నారు. "కారణాలే వుంటాయ్ అమ్మాయ్. "తాతయ్యా! నా కిక్కడ

వుండాలని లేదు. వెళ్లిపోదా" మంది. వచ్చేశాం, నీకూ చదరంగం వచ్చుగా! రోజూ ఒకసారి వస్తూ!"

యీ ప్రతిమాటే ధోరణికి తులసి నవ్వింది.

"నే నిల్లు కదిలానంటే మా తులసితో చిక్కు తెచ్చుకొన్నానన్నమాటే! ఎవరో వస్తున్నా...... ఆలోచనకు అవకాశంవున్న యీ మెదళ్లెలా వుంటాయో పరీక్షిద్దామని."

ముసలాయన మాటలకు వసంత నవ్వి "రాత్రేం రోజూ వస్తాను" అంది.

౧౫

రమణరావు రోజూ వస్తున్నాడు. వసంత రోజూ వస్తోంది. యిద్దరినీ చదరంగంలో కూర్చోబెట్టి ముసలాయన చుట్టు వెలిగిస్తున్నారు. రోజూ రమణదే క్రిందిచెయ్యి.

వసంత వైఖరీ రోజురోజుకూ తనలో యేదో మార్పు తెప్పిస్తోందని రమణ గుర్తించకపోలేదు. ఆమెకు హెచ్చుగా మాట్లాడటమంటే సరదా. ముసలాయన ప్రోత్సాహం, రమణ మౌనం, ఆమెలోని యీశక్తి విజృంభింపచేశాయి. యేదైనా విషయం రొత్తితే రమణ అభిప్రాయం యిచ్చేవరకూ విడిచిపెట్టదు. నవ్వవలసిన సమయంలో నవ్వకపోయినా వూరుకోదు.

ఒక్కొక్కనాడు పిల్లిద్దరూ వాదనలోకి దిగవలసివస్తోంది. ముసలాయనకు వుత్సాహం యింతా అంతా కాదు. తులసిని పిలుస్తారు. ఆమె వచ్చి మౌనంగా, విచారంగా కూర్చుంటుంది కాని వాదించదు. ముసలాయన ఎన్నోవిధాల ప్రయత్నిస్తారు. అప్పుడు నవ్వేస్తుంది వెకిలిగా.

ఇలా వుంటువున్నా, రమణలో ఒక కాంక్ష అలా నిల్చిపోయింది. తను వుత్కృష్టమైన జీవితాన్ని— పవిత్రమైన ఆశయాలతో కాంక్షిస్తున్నాడు. ఈ కాంక్షతో తన గత జీవితాన్ని మరచిపోయి, భావిని గురించి ఆలోచించి మెసులుతున్నాడు.

ఇదివరలో నిరాశతో జీవించటం తప్పించి, ఆశతో మెసలే అలవాటు లేదు. యిప్పుడు తనలో యీ వేధమైన జీవితాన్ని అలవరుచుకొనే విధానం, మొదట తులసి, తరవాత లక్ష్మణరావు, వసంత, అంగరికంటే హెచ్చుగా పాప నేర్పింది. పాపను తను ప్రేమించేటప్పుడే అనుకొన్నాడు—భాగ్యవంతుల యిళ్లలోవుండే గౌరవం, వాళ్ల సంఘంలో రొడంగా ప్రతికటంవల్ల పైకి కనబడలేదనీ, ఉద్యోగాలలో వాళ్లకంటే తనేవిధంగాతీసిపోననీ, ధైర్యం పాపమాపటంవల్లే, "చాచా" అనే పదం పాపకు నేర్పించాడు. దానివల్ల ఫలితంకూడా కనబడింది. అలాంటి ధైర్యం యిప్పుడు ద్విగుణీకృతం కావటం వల్ల గంభీరతను అలవర్చుకొన్నాడు.

ఆ వేళ సాయంత్రం వచ్చేటప్పటికల్లా వసంత, ముసలాయన అప్పుడే ఒకాట పూర్తిచేశారు. ముసలాయన నవ్వుతూ "ఏమోయ్! చూశావా? నా ఆట కట్టేసింది. శేష! మా తులసికంటే తెలివైనదే!" అన్నారు. తులసి అక్కడే కుర్చీమీద పుస్తకం పట్టుకు కూర్చుంది. నిల్చున్న రమణరావు చిన్ననవ్వు నవ్వి—చేతిలోవున్న బాటా రబ్బరుబొమ్మ తులసి దగ్గరగా వున్న టేబిలుమీద పెట్టి ముసలాయన దగ్గరగా వెళ్లాడు. తులసి తలెత్తి ఎదురుగా వున్న కుక్కబొమ్మను చూసింది. ముసలాయన అన్నారు "అ దేమిటోయ్! కుక్కని తీసుకవచ్చావ్."

"పాప జ్ఞాపకానికి వచ్చింది. పాప యీ బొమ్మల్ని చూసి బూచీ అని పిలచేదిలెండి. యీ యింట్లో ఒక బూచీవుంటే బాగుంటుందని."

"ఉంచినీవోయ్—బాగుంది" అన్నారు ముసలాయన. తులసి అక్కడనుంచి లోనికి వెళిపోతూంటే—రమణరావు చూసీచూడనట్లు మెసిలాడు.

౧౬

వారంరోజులు గడిచింది. వసంత కొత్త జ్వరంతోనే ఆ వేళ సాయంత్రం వచ్చింది. ఆటలో పడిన రమణరావువైపు చూసి ముసలాయన నవ్వుతూ "నీమీద వసంత అభిప్రాయం అడుగు" అన్నారు. ఈ ధోరణి అత్మాభిమానాన్ని రెకెత్తించటంచేత "అడిగేదు అవసరం నాకులే"దన్నా కొత్తతీక్షణంగా.

"హాస్యాని కన్నానోయ్! అర్థం చేసుకోవాలి మరి" అన్నారు ముసలాయన పక్కున నవ్వి. అనవసరంగా కటుస్వరం వుపయోగించినందుకు రమణ సిగ్గుపడ్డాడు. తనెన్నో పుస్తకాలు చదివాడు. కానీ తను నలుగురి మనుష్యులతోను తిరుగలేదు; నలుగురి వుద్దేశాలను కనుక్కోలేదు. ఆలోచించగా తన కొకటి

తట్టింది. చిన్నప్పుడు అమ్మ, నాన్నా అని, రాను రాను యింటా బయటా మాటలెలా నేర్చుకొన్నాడో, అలాగే జీవితంలో యింటా బయటా నలుగురిలో మెసలి బ్రతకటం నేర్చుకోవాలని. తను మొన్న మొన్నటివరకూ తన చుట్టూ ఒక గోడని కట్టుకున్నాడు. అదే తన ప్రపంచం, అకంపే యింపను కొని తృప్తిపొందేవాడు. ఆ గోడలు బ్రద్దలుకొట్టింది తులసి. తన లోకువ దాస్యాన్ని ఎత్తిపొడిచింది. విశాలప్రపంచంలో సంకుచితంగా బ్రతకటం చితికిపోటానికేగాని, పురోభివృద్ధికిమాత్రం కాదు. ఈ సంకుచితత్వ విధానానికి అలవడ్డవారు అల్ప సంతోషమనే నినాదాన్నే కాకుండా, ఒక పిరికితనాన్ని అలవరుచుకొంటారు. ప్రపంచంలో కొందరు మారుమూలల్లో ఎందుకు బాధపడుతున్నారో, దానికి నివారణమార్గ మేమో ఆలోచించే అవసరమైనా వాళ్ళకుండదు. ఈ సంకుచితత్వవిధానం యెదుటివాళ్ళ కష్ట, నిష్ఠూరాలకూ విజ్ఞానానికీ, పురోభివృద్ధికీ, చెవులు, కళ్ళు, నోరు, సర్వేంద్రియాలు మూసుకొనేటట్లు చేస్తుంది.

రమణరావు తనజీవితంలో మొదటిరోజులనుంచి వాడుక చేసే బ్రతుకుతోనే యీ సంకుచిత విధానానికి అలవాటుపడటం చేత, తులసి మొదట పరిపట్టిన ప్రతీ చుపానులా అనిపించింది. పెంకితనంతో కూడిన ఆమె సౌజన్యం పాపగా తనకూ యింటిలో తొలిసారిగా నిశిచిపెట్టేటప్పుడే అర్థంచేసుకో గలిగాడు. ఉమ తన అనాయకమైన అభిమానంతోను లక్ష్మణరావు సోదర వాత్సల్యంతోనూ, తన జీవితం నలుగురిలోనికి తీసుకువచ్చారు. ఇప్పుడు వసంత తన జీవితంలో రుషాను రేగించినా వున్నతంగా మెసలే అవకాశాన్ని కల్పిస్తోంది. తనొక్కప్పుడు అనుకొన్న ఏకపత్నీత్వం సాధ్యమయ్యేది, పెళ్లిచేసుకొని ప్రేమిస్తేనే కిలాగుందని యిప్పుడిప్పుడు అనుమానపడేటట్టు చేస్తోంది. తనకు అలా అనుమానపడటానికి కారణం తులసిలో రోజురోజుకూ కనిపించే విభిన్నమైన ప్రవర్తనలే. ఈ విభిన్న పరిస్థితుల్లో తన హృదయాంతరాళంలో వున్న కోర్కెకు తను దాసుడైనా పైకి గంభీరంగా మెసలటానికి అవకాశం యిచ్చింది వసంత. రమణరావు యీ వారం రోజుల్లో తులసికంటే వసంతనుగురించే హెచ్చుగా ఆలోచిస్తున్నాడు. ఇద్దరి తత్వాలలో, అభిప్రాయాలలో విభిన్నతను పూర్తిగా గుర్తించలేకపోయినా, యెదుటగా కనబడే ఒక నగ్నసత్యాన్ని మనస్సులో సమర్థించకుండా వుండలేకపోయాడు. తను యింతకాలం యీ కలుపుగోలుతనం లేక ఈ సంఘంలో బహిష్కరించినవాడిమల్లే బ్రతికాడు. కానీ యీనాడు మనసులో నాలుగుమాటల్లోని, ఒకటైనా పైకి అనగలుగుతున్నాడు కాబట్టి నలుగురిలో కలసిమెలసి వుంటున్నాడు.

రమణకు తప్పించి యీ హాస్యం హాస్యంగానే సమసిపోయింది. అందరూ మౌనంలో యేదో మనసులో అనుకొన్నారు. కొంతసేపయ్యాక అందరికీ ఆశ్చర్యం కలిగేటట్లు, "యీ వేళకు అటెటొస్తిదామన్నారు" ముసలాయన.

"ఏం" అంది వసంత.

"నీ ఒంట్లో నీరసంగా వుంది. మెదడుకు శ్రమ యిచ్చావంటే జ్వరం ముదురుతుంది."

"ఫర్వాలేదంది" వసంత.

"అమ్మాయ్! చదువుకున్నావ్! మన జాగ్రత్తలో మనం లేకపోతే శరీరం పాడవుతుంది. అపత్కాలంలో యీ రాతలగీతల నమ్మిక మన కేమీ సహాయం చెయ్యలేవు. మన ధార్మికదృష్టి శక్తి మనల్ని రక్షిస్తాయ్. జాగ్రత్తో భయం నాస్తి అన్నారు మన పూర్వులు. భౌతికదృష్ట్యా మనం ఆలోచించటం నేర్చుకోవాలి. మన జాగ్రత్తలో మనం అన్ని విషయాల్లోను వుండాలి."

దీనికి నిదర్శనం నా ఆరోగ్యమే అన్నట్లుగా ముసలాయన లేచి నిట్రాటల్లె ఎవరూ మాటాడలేకపోయారు.

ఆ మరునాటి రోజు సాయంత్రం రమణారావు వచ్చేసరికి ముసలాయన యింటిదగ్గర లేరు. తులసి అంగిటి గదిలో కుర్చీమీద కుక్కబొమ్మ పట్టుకొని కూర్చుంది. రమణను చూడగానే ఆ బొమ్మను టేబిలుమీద పెడుతూ తల దించింది. రమణ నిమిషమాత్రం నిల్చొని గుమ్మందగ్గరకూ వచ్చి "మీ తాతగారు ఎక్కడకు వెళ్లారు?" అని ప్రశ్నించాడు.

కొంచెం ఆలస్యంగానే "క్లబ్బుకి వెళ్లింటారు" అనే సమాధానం రాగానే తలత్రిప్పి ఆగి "మీతో ఒక విషయం చెప్పాలనుకొంటున్నాను." అన్నాడు.

"అనుకోవటం ఎందుకు ? చెప్పాలని వుంటే చెప్పొచ్చు" పైకి చిరాకు లేశమాత్రం వ్యక్తపరచకుండా యీ మాటలు వ్రాల్చింది. రమణరావు కాస్త దగ్గిరగా వచ్చి "ఆవేశ ఉద్రేకంతో చేసిన పనికి క్షమించండి."

తులసి యెటువంటి ఆర్భాటం చూపించలేదు. అవ్యక్త మధురభావాలతో మనస్సంతా యీ పరివర్తన వల్ల నింపుకుంటున్న రమణరావు వేపు క్రేగంట చూపును చూసి ఆయన హృదయంలోనికి వర్ణించలేని తృప్తిని పట్టిస్తూ నవ్వింది. రమణముఖం నవ్వుతో తేటపరచి మెల్లగా నిదానంగా ఆమెవైపు చూశాడు. తులసి మనస్సులో సిగ్గు చొచ్చుకపోయింది. మగవాడి ఎదురుగా సిగ్గుపడటం ఆమెకు యిదివరకు యెన్నడూ తెలియదు. ఈ విషయంలో అలాంటి చూపువల్ల స్త్రీ పొందే అనుభూతులు ఒకటి తరువాత ఒకటి వాటంతట అవే సహజంగా ఆమె హృదయంలో చొచ్చుకపోతున్నాయ్. తులసి యొక్క మార్పును రమణరావు వినియోగించక పోలేదు. నిశ్చితమైన చూపులతో ఆమెను బంధించ బోయాడు. తులసి తన అసహాయతను తెలుసుకొని కొంత మనోనిగ్రహాన్ని తెచ్చి పెట్టుకుంది. మొదట గాంభీర్యానికై ప్రాకులాడినా, మనసు దీనికి యెదరగా వెళ్లే దీపంలా వుంది. కంగారును కప్పి పుచ్చటానికి గంభీరవదనయై "ఆటకి యెవరూ లేరేమో !" అంది.

తగ్గట్టుగానే రమణ ప్రయత్నించి "వసంత యింటికి వెళ్దాం ?" అన్నాడు.

"ఎందుకు వెళ్లాలి?" అంది తులసి.

రమణ మందహాసంతో "స్నేహం యీ ప్రశ్నను రానీయదను కుంటాను. మీరు వెళ్తే ఆమె వేగంగా కోలుకుంటుందని నేను ఆశిస్తున్నట్లుగా చెప్పండి. వస్తాను." అంటూ ఆగకుండా ప్రయత్నం మీద వెళ్లి పోయాడు.

తులసి వసంతయింటికి ఆలోచించి బయలు దేరింది.

౧౭

మరుచటిరోజు వసంత రాఘవయ్యగారింటికి మూడు గంటలు కాకుండానే వచ్చింది. ముసలాయన యింకా నిద్రపోతూ వున్నారు. తలుపు తీసిన తులసి వసంతను లోనికి పిలిచింది. ఇద్దరూ మేడమీదకు వెళ్ళారు. చాలాసేపటివరకూ ప్రయత్నించినా పెదాలు కదపటానికి మాటలు దొరకలేదు. తులసి యీ పరిస్థితిని అదుపులోనికి తెచ్చుకోటానికి ఒక సంచిక వసంత యెదురుగా వేసి, యింకొక సంచిక మీద తన దృష్టిని పోనిచ్చింది.

వసంత నీరసంతోపాటు యేదో ఆవేదనతో బాధపడుతూందని తులసి గుర్తించకపోలేదు. ఆమె ప్రయత్నపూర్వకంగానే మౌనాన్ని అలవర్చుకుంది. మనసులో పొందే అనుభూతుల్ని ముఖంలో దాచటానికి సంచికమీద దృష్టిసారించి వెకిలినవ్వు వెదజల్లుతోంది.

ఆమె ఆపేగాలనుకున్న విషయం హృదయంలో గిలిగింతలు పెట్టటంవల్ల వసంత వెకిలినవ్వు నవ్వింది. కొద్దిసేపట్లో పైన నిర్వేద ప్రశాంతతను మెల్లగా భంగపరిచేటట్టు అంది. "నిజం చెప్పు తులసీ." అసలు విషయం చెప్పటానికి సాహసించలేదు గానీ, గ్రహించిన తులసి గంభీరవదనయైంది. కొంతసేపటికి కాని వసంత నీరసపడ్డ మోములో మళ్లీ మొదటికాంతి వెలగలేదు. ఈ కాంతి ఆమె ప్రయత్నంమీద పిచ్చిగా చిరునవ్వు తెచ్చుకోటంవల్ల వచ్చింది. "నువ్వే కల్పించి చెప్పావుకదూ?"

ఏదో పెద్ద మాటలు వ్రాల్చబోయి క్లుప్తంగ "లేదు" అంది తులసి. వసంత ఆలోచనలోపడి తన అప్పటి పరిస్థితిని అవగాహన చేసుకొని అమాయకంగానే అంది. "నాతో ఒకసారి రమణ చెప్పాడు. ఎందుకులే చెప్పే నేనేదో......"

"ఏం చెప్పాడు?" తులసి యీ ప్రశ్నవేసి మళ్లీ నొచ్చుకుంది. "చెప్తే నాకేదో సంబంధం వుందను కొంటావ్. ఎందుకమ్మా నా దసు వేదో వాది." తులసి పొడినవ్వు నవ్వి "అదిగో నే, మళ్లీ అబలనై పోతున్నావ్. నేనేం బలవంతం చెయ్యలేదుగా."

"నమ్ముతావో లేదో అని అలా......"

"నేనొకర్ని యీ వేళ నమ్మానంటే జీవితకాలం నమ్ముతాను."

వసంత హహహా అంటూ నవ్వింది. తులసి యీ నవ్వుకు నుండిపడి, ఆ నవ్వు ఆగాక హేళనగా "నీ జ్వరం విరహతాపజ్వరం అనుకున్నానే!" అంది.

వసంత మళ్లీ నవ్వుతూ లేచి జడ త్రిప్పుతూ "నిజం చెప్పావే. ఎప్పుడైనా నీకుమాత్రం రాక పోతుందీ?"

తులసి సమాధానంగా పెదవులనుంచే నవ్వింది. మనసులో పిచ్చిగా యింకో పిచ్చిదాని గురించి ఆలోచించుకుంది.

ఇద్దరూ క్రిందికి వెళ్లేసరికి ముసలాయన చుట్ట వెలిగించి దీర్ఘాలోచన చేస్తున్నారు. వసంతను చూడగానే "ఏమమ్మాయ్! జ్వరం పోయినట్లేగా!" అన్నారు వుత్సాహంతో.

"పోకేంచేస్తుందీ?" అంది వసంత నవ్వుతూ.

"ఈ జ్వరం యెందుకొచ్చిందీ? పెళ్లిచేసుకోబోతోంది తాతయ్యా!"

"లేదు, లేదు" అంది వసంత ఖండిస్తూ.

ముసలాయన నవ్వుతూ "పెళ్లంటే పైకి యెంత అసహ్యత చూపిస్తావో లోపల అంత అభిమానం చూపిస్తావమ్మా. మీకు తెలీదు కాని ఆ మూడు ముళ్లలో యెంత మహత్యం వుందనుకొన్నారు. భార్యాభర్తలు ఆ మూడుముళ్లలో పవిత్రతను దృష్టిని పెట్టుకుంటే ప్రపంచంలో యేమారుమూలలలో వున్నా ఫరవా లేదు."

ఈముసలాయన మాటలు వసంతకు వేదాంతంలా వుంది. కాని తులసికి తెలుసు యిదంతా తాతయ్య జీవితానుభవమే అని. మనుష్యులను నమ్మటం తాతయ్యకు మొదటినుంచి అలవాటు.

ఎటువంటివాళ్లవనీ వాళ్లకు వ్యక్తిస్వాతంత్ర్యం వుండితీరాలనీ, ఆ స్వాతంత్ర్యాన్ని అన్యాయానికి అవినీతికి వుపయోగిస్తే అన్నివిధాలా యెదుర్కోవాలని తులసితో చెప్తూండేవాడు. ఆ ఒక్క కూతురు దుర్గను చూసుకొని యేకాంతంగా పవిత్రంగా బ్రతికాడాయన.

ఈ మాటలు పూర్తికాకుండానే రమణరావు వచ్చాడు. ముందు వసంతవేపు తరువాత ముసలాయన వేపు చూసి "యింకా ఆట మొదలెట్టారు కాదేం?" అన్నాడు.

"మన జీవితరంగమే ఒక చదరంగంబోయ్. ఈ ప్రపంచంలో సృష్టించబడ్డ విభిన్న సిద్ధాంతాలకి మధ్య సంఘర్షణలు, మన నిత్యజీవితంలోని బ్రతుకుబాటల మీద జరుగుతుంటాయ్. ఈ సంఘర్షణద్వారా ఒక సందేశాన్ని గ్రహించుకొని బ్రతకడమనేది యీ రోజుల్లో జరగకుండాపోతోంది. అనుమానాల బాధతో బ్రతకటమో, సిద్ధాంతాల సంఘర్షణకు చచ్చిపోవటమో తప్పించి గత్యంతరము లేకపోతోంది."

ముసలాయన చుట్ట మళ్లీ నోటిలోకి వెళ్లినా, అందరూ మౌనముద్రాంకితులయ్యారు. కొంతసేపయ్యాక ముసలాయన మళ్లీ అన్నారు. "అధికారం, డబ్బు, సామాన్యులలోని, అనాథులలోని ఆశయాలను ఆవేదనను గుర్తించనంతకాలం దక్షిణవేపే ప్రయాణం చేస్తాయ్...భాగ్యవంతులలో కొందరు అధికార్లలో కొందరు, సామాన్యుల, పేదవారి కష్టనిష్ఠూరాలను పంచుకోబట్టి, ఆ తెగలు నిలిచి వున్నా యిప్పటికి. ఏం వోయ్ రమణా అంటేవా?" అన్నారు.

రమణ యీపలుకుల సరళితో శరీరం గగుర్పాటు చెందటంవల్ల కళ్లతోనే సమాధానం యిచ్చాడు.

పలుకులకు బహిర్గతంగాని ఆవేదనేదో ముసలాయనకు చుట్టుముట్టిందని ముగ్గురూ గ్రహించారు. తుదకు తమకు తామె మౌనంగా విమర్శించుకోటంలోనే మెదడులు పనిచేశాయి. యీ వేళ ఆటలో తులసి పాల్గొందికాని అట్టే ఆసక్తి చూపించలేక.

౧౮

ఆ వేళ ఆశాపూరితమైన హృదయంతో వచ్చిన రమణరావుకు వసంత హృదయంలో స్వాగత వాక్యాలు చెప్పుకుంది. ఎదుటి హృదయంలో యింకో స్త్రీ ప్రతిబింబము ఆరాధించబడుతోందని పొరపాటునైనా వూహించలేకపోవటం, ఆమెలో వెలిగిన ఆనంద దీప్తికి కారణం. తన ఆరోగ్యం తులసిద్వారా అడిగిన ప్రేమమూర్తి గంభీరంగా నిశ్చలంగా వున్నట్లు కనబడ్డాడు.

మూడురోజులనుంచి హృదయంలోకి నవ్విన తులసి ఆ హృదయసీమను విడిచి పెట్టటంలేదు. ఈ తులసి పూరిత పరిపూర్ణహృదయంలో ఆరాటం లేక

పోలేదు. మనసులో మధురస్రవంతులతోపాటు, అగ్నిజ్వాలలు కూడా రేగటంచేత గుర్రం శకటం అయిపోతోంది. బంటు రేడుగా పోతున్నాడు.

గోడగడియారం పదిగంటలు కొట్టడం ముసలాయన ఉలిక్కిపడి లేవటం జరిగింది.

“కొంచెప్పట్లో వస్తానని చెప్పాను. హైదరాబాదునుంచి పెద్ద ఆటగాడు వచ్చాడుట. తులసి పెద్దాపురింటికి వెళ్లింది. యిప్పుడే వచ్చేస్తుంది. మీరు ఆడుకుంటూండండని” ముసలాయన వోణీ మీద వేసుకొని చేతికర్ర పట్టుకొని వెళ్ళారు.

ఆ యింట్లో వున్న యిద్దరి మనసులు, ఆ ముసలాయన మానవులను నమ్మే మహోత్కృష్టమైన మనస్సుకు జోహారులు అర్పిస్తున్నాయ్.

ఈ యింట్లో తులసి ప్రస్తుతం లేదని తెలుసుకున్న రమణ హృదయంలో నిరీక్షణాన్వితమైన నిరాశ ఆవరించింది.

వసంతికు కుడిచేతిలోని ఒకే ఒక బంగారు గాజు బరువై పోయింది. కష్టపడి ఎత్తువేసింది. రమణ మెల్లగా అన్నాడు “తొందరపడి మంత్రిని యిచ్చేస్తున్నారు.”

వసంత నాలిక కరుచుకొని బంటుని యథాస్థానంలో పెట్టింది. రమణ బహిర్గతమైన వసంత మనోవాంఛితలను గుర్తించకుండానే, ఆ గదిలోనే అదే స్థలంలో మూడురోజుల క్రితం జరిగిన సంఘటనను కళ్లయెదురుగా పెట్టుకొన్నాడు. కళ్లు చదరంగం మీద వున్నా, మనస్సు యెత్తుగురించి ఆలోచిస్తున్నట్లుగా ముఖం సూచిస్తున్నా, లోపల తులసి హృదయంలోకి నవ్విన నవ్వు మనోజ్ఞంగా ప్రదర్శితమౌతోంది. తులసి తన వేపు చూసిన చూపు, తృప్తి పొందిన ముఖకళ, మళ్లీ మళ్లీ ప్రతిబింబితం కావటం చేత, లేతనెలవులలో ముఖం దీప్తితమైంది. వసంత ఆ కాంతిని కళ్లారా చూసి హృదయకుహరంలో ఒక్క మెరుపు మెరిసినట్లుకాగా ఆ కోమలవదనంలో ప్రతిబింబిస్తున్న సుకుమారమైన కాంతి, బలీయమైన తత్తరపాటుతో నిట్టూర్పులతో నీరసించి యెత్తువేస్తున్న రమణ కుడిచెయ్యిని రెండుచేతులతో దబ్బున పట్టుకొని ముఖాన్ని చేతులపై ఆని, వూపిరి బిగపట్టింది.

రమణ కొన్ని క్షణములు, బాధ, బరువు, గాబరాతో నిశ్చేష్టుడయ్యాడు. ఉలకడు పలకడు. తన బాధను, ప్రేమను అనురాగాన్ని కన్నీటిలో ఒక యౌవని నివాళించుకొంటోందని కొంత సేపటికి కానీ గుర్తించే పరిస్థితిలో లేకపోయాడు.

ఒక హృదయంలో యిరివర్తించి పిలుపనని మధురక్షణాలు ఇంకో హృదయంలో వర్తించి నిలులేని సంశయపు సెకండ్లు.

కానీ ఆ సంశయం కొద్దిక్షణాలకు ఆమెపై గౌరవంగా, అభిమానంగా మారిపోయింది. వసంతిను చూచి తనెప్పుడూ అసహ్యించుకోలేదు. ఈ నిముషానికికూడా ఆమెయందుండే గౌరవం చెక్కు చెదరలేదు.

నిజంగా నిముషం దొర్లకపోయింది. రమణ మెల్లగా ఆమె తలమీద చెయ్యివేసి పట్టిన గొంతుకలోనుంచి ఆమెను నిరాశతో క్రుంగిపోనిచ్చే హృదయఘోషను వెళ్లగ్రక్క లేకపోతున్నాడు. నీరు వుబికి కళ్లకు పొడగుపాటి ఆ జడలోని చిన్న మల్లెగుత్తి అగపడింది. ఆ గుత్తి వదజల్లే సువాసన యెడారిలో అత్తరుపోసినట్లుంది.

అప్పుడు తలుపు త్రోసుకొని యీ దృశ్యాన్ని చూసిన తులసి క్షణకాలం కొయ్యబారిపోయింది. కీయిచ్చి నడిపించిన రబ్బరుబొమ్మలా నడుస్తూ లోపలకు వెళ్లిపోయింది.

తలెత్తిన వసంతిముఖం కన్నీటిచే వుబ్బివుంది. పెదాలు ఆ చేతికి ఘట్టిగా హత్తి మరీ విడిచిపెట్టింది. రమణలేచి ఖిన్నునిలా వెళిపోతూంటే వసంతి వ్యధిత హృదయంతో చప్పున లేవబోయేసరికి టేబులుమీది చదరంగం పిక్కలు సగం నేలమీద చెదిరాయి.

ఇంకా ఆ లోకంలో వున్న వసంతి తులసి మాటాడేవరకూ ఉలిక్కిపడలేదు. తులసి బలవంతాన తెప్పించుకొన్న శాంత గంభీరస్వరంతో “ఇది సంసారుల యిల్లు! మళ్లీ కాలు పెట్టకు” అంటూనే అక్కడినుండి వెళిపోయింది. వసంతిలో యింతవరకూ ఉన్న దుఃఖం ఒక్కసారిగా ప్రవహించుకపోయింది. పిచ్చిదానిలా హృదయంలో వేనకు వేలసార్లు దుఃఖపు నగవును వెళ్ళగ్రక్కుకుంది.

ఆ [illegible]డుగుపాటి జడను లాక్కుంటూ, ఆ జుత్తు పీక్కుంటూ, ఆ మల్లెగుత్తును విసరికొట్టింది. ఆ టేబిలుమీద పడి ఒక నిముషం, ఒక గంటలో కార్చే కన్నీరు కార్చింది. మళ్లీ వుద్రిక్తురాలై "యిది సంసారుల యిల్లు - నేను" అని పదేపదిగా అంటూ మెల్లగా యేడ్చుకొంటూంది.

తులసి వచ్చి ముఖం ఎత్తకుండానే "తొందర పడి అనేశాను క్షమించవే వసంతం!"

వసంత తలెత్తింది. తులసి కళ్లలో నీటికీ తన కన్నీటికీ యేదో సంబంధం లేకపోతే యీ మాట లేవీ దొర్లవి కావని గ్రహించిన వసంతం "వస్తానే" అంటూ వెళిపోయింది.

తులసి కాళ్లదగ్గర పడున్న మల్లెగుత్తును వీధి కాలవలో విసిరి తలుపు గడియ వేసి తలుపుకు అంటుక పోయింది.

౧౬

ఆరాత్రే రమణరావు హోటలులో భోంచేసి వేగంగానే వచ్చాడు. అప్పుడే వచ్చిన ముసలాయన భోజనంకూడా పూర్తయింది. కాస్సేపు ముసలాయన అటవిశేషాలు చెప్పాక పరుపుమీద చారబడ్డారు. మళ్ళీ లేచి యింకో చుట్ట వెలిగించి మాటలు పొడిగించారు.

"సాయంత్రం ఆ ఆట ఎవరు కట్టారు?"

రమణ జవాబుకు తడబడ్డా 'నేను' అనగలిగాడు.

"ఎన్నాళ్లకి విన్నానోయ్. వసంత ఆటను కట్టటం. —చాలా తెలివైనపిల్ల సుమా!"

ఆలోచనలో మౌనముద్రాంకితుడైన రమణ వేపు చూడకుండానే మళ్ళీ అన్నారు "మనసులో యేవుంటే అది పైకి అనేవరకు నిద్రపట్టదు. కల్ల కపటంలేని పిల్ల—నవ్వుల బండి."

రమణ ముఖం ప్రక్కకు త్రిప్పి నీరసస్వరంతో "వస్తానండి" అన్నాడు. "రేపు వస్తావుకదూ" అన్నారు ముసలాయన. "హూ" అంటూ శెలవుతీసుకొని వెళిపోయాడు.

వరుసగా మూడురోజులు సాయంత్రం వచ్చి రాత్రి తొమ్మిదివరకూ వున్నా తను ఎదురుచూసే ముఖం అగపడలేదు. ముసలాయన రమణకంటే ఆతృతతోనూ నీరసంగాను వున్నట్లు అగపడటంచేత యీ కాలంలో హెచ్చునిశ్శబ్దంగానే గడచిపోయేది. వసంత రాకపోవటానికి కారణం యెవరూ చెప్పటంలేదు. ఆయన మనసును యేదో వూరికి వెళ్లివుంటుందని సంబాళించుకున్నారు. వసంత నాలుగోరోజు సాయంత్రం వచ్చింది. రమణరావు ఈవిషయం తెలుసుకున్నాక ఆశ్చర్యపడలేదు. ముసలాయన వుత్సాహంతో "వచ్చావ్ అమ్మాయ్. తొందరగా వూరికివెళ్లవలసి వచ్చిందా?"

రమణ మనస్సు పొంచి వింటున్న తులసి మనస్సు చివుక్కుమన్నట్లు "లేదు. తులసి మీ యింటికి రావద్దంది. కానీ మిమ్మల్ని చూడాలని మనస్సు పుట్టటంచేత వచ్చాను. నమస్కారం. సెల విప్పించండి."

తులసి మండిపోయిన మనస్సు ముందుకు కాలిడమని ప్రేరేపిస్తున్న సమయానికి ముసలాయన నవ్వు వినపడింది. వెనువెంటనే "మా తులసి రావద్దందా? హాస్యాని కనుంటుంది. ఇంకా దానిమాటలు అర్థంచేసుకోలేదమ్మాయ్" ఒక నిట్టూర్పు విడచి అనబోయే మాటలు ఆపుకోటానికి చుట్ట నోటిలో పెట్టారు.

చప్పున యేదో స్ఫురణకు తెచ్చుకున్న వసంత నవ్వి కూర్చుంది. పైకి నవ్వుతూనే "మీ తులసి నన్ను రావద్దనిందని నే నంటే మీ రెలా నమ్మారండి? మా మేనత్తకు బాగులేదని కాకినాడనుంచి, వైరువచ్చింది వెళ్లి యిప్పుడే రావటం!"

ఇది అబద్ధం అని తెలుసుకున్నవాళ్లు ముఖాలు యెత్తలేకపోయారు. ముసలాయన అన్నారు "కులాసాగా వుంది కదూ!" అని.

"ఉంది మళ్లీ నేను రేపువెళ్లి వారంరోజులైనా వుండవలసి వస్తుందేమో!"

ముసలాయన ఆ మేనత్తవిషయం అడగటం వసంత తొట్రుపాటును అణచుకొని జబాబుచెప్పటం అయ్యాక ముసలాయన బలవంతంచేసినా ఆగక శెలవు తీసుకొని వెళ్లిపోయింది.

ఆ వారం రోజుల్లోను వసంత అగపడలేదు. రోజూ రమణరావు వస్తున్నాడు. ముసలాయన అనుభ

వాలతో ప్రపంచపుతీరు కూడా రమణ చెవుల్లో వేసి అభిప్రాయాన్ని కూడా అడుగుతున్నారు. రమణరావు యిదివరలో అనుమానంతో క్రుంగిపోకుండా తనకు తోచింది చెప్తున్నాడు. ఈ చెప్పటమైనా పైకి ప్రయత్నంమీద గంభీరాన్ని తెచ్చుకుని. లోలోన తులసి మార్పుకు నొచ్చుకోకపోలేదు. ఒకనాడు తులసి ఒంటిగా కూర్చుని వెకిలిగా నవ్వుకోవటం ఆ నిముషంలో ముఖం గంభీరమై, మళ్లీ మరుక్షణంలో నే దుఃఖముఖ మవటం గుర్తించాడు. ఈ మార్పుకు ప్రధానకారణం తన సందేకు నాటుతున్నా చెప్పే అవకాశం దొరకలేదు. ఒకప్పుడా అవకాశాన్ని వినియోగించుకోవాలన్న విషయంలోకూడా సంశయంలో పడిపోయాడు. ఆరాటం అన్నది, ఆనందం దుఃఖంలో మేళవించి అనుభవించుట మనేది, తన జీవితంలో యీ రోజుల్లో నే.

ఈ రోజుల్లో నే ముసలాయన దేని విషయమయ్యో ఆతృతపడుతున్నట్లు గ్రహించాడు. పోష్టు బంట్రోతు వచ్చేటప్పుడు "చూడునాయనా ఆవుత్తరాల్లో ఢిల్లీనుంచి యేదైనావుందేమో" అనేవారు. ఆవారంరోజుల్లోనూ ఒక వుత్తరమూ అల్లునిదగ్గర నుంచి రాలేదు.

ఆ వుత్తరం వచ్చినరోజున చీకటి పడ్డాక రమణరావు వచ్చాడు. మనస్సిలావున్నా ఆఫీసు పని తప్పే పరిస్థితిలో లేదు. అది తప్పాలని దొంగరాత లేవీ బాయాలనీ కూడా మనస్కరించలేదు. ఆ వేళ వచ్చేసరికి ముసలాయన ఒక వాలు కుర్చీలో చారబడివున్నారు. తులసి అచ్చటలేదు. కాని ఒక క్రొత్త మనిషి అగపడింది. ఆమె చిట్టెమ్మ, వంటమనిషి.

ఏలూరినుంచి వచ్చిందేమో కష్టసుఖాలు ముసలాయనతో చెప్పుకుంటూంది.

రమణకూర్చున్నాడు. ఆమెమాటలు ఆపివేసి "తులసమ్మ ఒక్కర్తె వంటింట్లో వుంది. మళ్లీ వస్తాను బాబూ" అంటూ వెళిపోయింది. ముసలాయన "యీ వేళ నీ భోజనం యిక్కడే నోయ్" అన్నారు.

వద్దని అనాలనుకున్నా అనలేకపోయాడు. ముసలాయనకు కొంచెం పొడి దగ్గుతో సహా ఆయాసంగా కూడా వుంది. వీధిలోనికి వెళ్లి వచ్చాక అలా కూర్చునేసరికి చిట్టెమ్మకబుర్లు చెప్పటం మొదలుపెట్టింది. దగ్గుతూనే యింతవరకూ విన్నారు. ఆయన రెండోసారి ఆ వేళవచ్చిన వుత్తరం చదివాక తులసి కోసం కేక వేశారు. తులసిమాటాడకుండా నిల్చుంది. "చూశావా? మీ అమ్మ యేంచేసిందో?"

తులసి జవాబు చెప్పలేదు. రమణరావు నిరీక్షణగా చూశాడు.

"నీకు వ్రాసినవుత్తరం అదే ధోరణిలో వుందనుకుంటాను సరేకానీ! నేనీరాత్రి భోజనం చెయ్యనమ్మా. రమణని భోజనానికి వుంచేశాను." అన్నాడు.

తులసి యీమాటలకు జవాబు చెప్పలేదు. "ఏమమ్మా అలావున్నావ్" నవ్వుతూ మళ్లీ ఒకసారి దగ్గి "ఓహో! అలాగా! ఆ ఎంబాసిడర్ నే అన్నట్లే దొరుకుతున్నాడులే" తులసి చప్పున వెళిపోయింది గాని రమణ గతుక్కుమన్నాడు.

ఆఫీసులో ఒకరితో విరోధం లేకుండా రెవరైనా నోరు జారేసుకుంటే కలిపేస్వభావంగల రమణను "ఎంబాసిడర్" అని పిలుస్తూంటారు. సంశయంతో నిండిన మనస్సుతో నే భోజనందగ్గర కూర్చున్నాడు. చిట్టెమ్మ వడ్డించింది. దగ్గరగా నిల్చుని ఎంతో పరిచయమున్న మనిషితో మాట్లాడుతున్నట్లుగా, కులగోత్రాలనుంచి కుశలప్రశ్నలవరకూ వేస్తుంటే ముక్తసరిగా జవాబులు చెప్పక వీలులేకపోతూంది. మజ్జిగ కావాలన్నాడు చివరకు విసిగి. చిట్టెమ్మ మరి కొద్దిగా అన్నంకలిపాక పోస్తానంటోంది. ఈ బలవంతంతో మనసులో విసుక్కున్నా కలిపాడు. చిట్టెమ్మ మజ్జిగకోసం వెళ్లేటప్పుడు పెద్ద నిట్టూర్పు విడిచి గొంతుకదగ్గర చేతితో నిమురుకుంటూనే తలెత్తి చూశాడు. ఎదురుగానున్న గదిలో చీకటిలో తలుపుచాటున దాంచి నిలుచుని చూస్తున్న తులసి అగపడింది. మళ్లా రెప్పపాటులో ఆమె అగపడలేదు. "మజ్జిగ రెక్కడపెట్టావమ్మా" అన్న కేక వినబడింది. కాస్సేపటిలో వంటయింటిలో తులసి నిల్చోవటం గమనించాడు. మజ్జిగఅన్నం సగం విడిచిపెట్టి లేచిపోయాడు.

భోజనం అయ్యాక ముసలాయనతో మాట్లాడుతూ కూర్చున్నాడు. "లక్ష్మణరావన్నది నిజమేనోయ్. భాగ్యవంతుల అమ్మాయిలు పేదవాళ్లా సాము

న్యూ[illegible]యిన యువకుల్ని ప్రేమించటం పుస్తకాల్లోనూ సినీమాల్లోను తప్పించి నిజానికి లేవు. ఉన్నత విద్య నభ్యసించిన భాగ్యవంతులపిల్ల కొన్నివేల కట్నం పోసైనా భాగ్యవంతుల యింట్లోకి వెళ్తానంటుంది. యీ జబ్బు సామాన్య కుటుంబాల్లో చదువుకున్న పిల్లల్లోనూ ప్రవేశించింది."

ముసలాయన దగ్గురావటంవల్ల ఆగారు. మళ్లీ మెల్లిగా అన్నారు. "మన దేశం నిజంగా దరిద్రమైంది కాదని నా వుద్దేశం. భాగ్యవంతుల ఆర్థిక పరిస్థితికీ సామాన్యుల పేదవాళ్ల ఆర్థిక పరిస్థితికీ, తూర్పు పడమరలకు వున్నంత దూరముంది. ఒకరు పర్వతాగ్రంలో వుంటే యింకొకరు గోతిలో వుంటారు."

ఈ వేళ ముసలాయన దగ్గుతో బాధపడుతూనే హృదయాన్ని విప్పటానికి, యేదో వుంటుందని బహుశః ఢిల్లీనుంచి వచ్చిన వుత్తరంలోని విషయాలే యీ యన్నిలా కలవరపరుస్తున్నాయని రమణ అనుకొన్నాడు.

పదిగంటల రాత్రివరకూ ఆయన ఆగి ఆగి మాట్లాడుతునే వున్నారు. రమణ లేచి సెలవు తీసుకొ పోటప్పుడు కూర్చొమని సైగచేసి "నన్ను కప్పటి నంత డబ్బు గడించి దచ్చారు మా పెద్దలు. సద్వినియోగం చేసినా యింకా యింకా వుంది. ఇస్తాను. నీకు కావలసినంతడబ్బు యిస్తాను. చాలా మంచికుర్రవాడివి. చదువుకో...నువ్వు పెద్దవాడవై — పేదవాళ్లని పెద్దవాళ్లని చెయ్."

రమణకళ్లు అశ్రుపూరితను లయ్యాయి. విచారంలో రేగిన ఆనందంవల్ల ముఖం ప్రక్కకు త్రిప్పుకొన్నాడు. ముసలాయన రమణ వేపు చూడనట్లుగా నే చూశాడు.

"జీవితంలో ఒకర్ని మర్యాదగా చూస్తే, ఆయన పవిత్రంగా వున్నన్నాళ్లూ చూడాలి. మా అల్లుడు యిప్పుడు పెద్దవా డయిపోయాడోయ్! వెళ్లు నాయనా చాలా రాత్రయింది."

ఈ చివరి పలుకులు లోని అంతరార్థం, మళ్లీ మొదటి పరిస్థితికి తీసుకురావటంచేత, యెలాంటి మనస్సుతో వచ్చాడో అలాంటి మనస్సుతోనే యిల్లు కదిలాడు,

౨౦

కాలగర్భంలో పదిహేనురోజులు క్రుంగిపోయినయ్. ముసలాయన శరీరంలో స్వస్థత చేకూరింది. కానీ యింకా బయటికి కదలలేదు. పదిహేనురోజుల క్రితం వున్న వుద్దేశం యీ వేళ రమణలో లేదు. ఒక ప్రక్క కోపం రెండో ప్రక్క కన్నీరు. ఈ రెండూ అనురాగంవల్ల వుత్పన్నమైనవని తెలుసుకోలేక పోలేదు. అయితే బహిర్గతమైన కోపం పైకి కన్నీరుగా మార్చేటందుకు తనేమి చెయ్యాలనే ఆలోచనలో పడిపోయాడు. తను తులసికి చెప్పాలనే వుద్దేశాన్ని విరమించుకొన్నాడు.

వసంత విషయం ముసలాయన వాకబుచేస్తూనే వున్నారు. నిజం చెప్పిన రమణరావు మళ్లా యెందుకు చెప్పేవని విసుక్కున్నాడు, కూడాను. వసంత మాత్రం ఆ యింట్లో అడుగుపెట్టననే పట్టుదలను మాత్రం సడలించుకోవటం లేదు.

వానజల్లు ఆ వేళ వచ్చిపడటంచేత రమణ బాగా చీకటి పడ్డాక వెళ్లాడు. ముసలాయన చుట్టవెలిగించి యేకాంతంగా యేదో ఆలోచించుకుంటున్నట్లున్నారు. కుర్చీదగ్గర గాలాగి కూర్చోవోయ్ అన్నారు.

రమణ కొంతసేపటికి కాని కూర్చోలేదు. ముసలాయన యే విషయం ఎత్తకండా చుట్ట పూర్తయ్యేవరకూ అలానే కూర్చున్నారు. తరవాత అన్నారు "కాలం మారిందోయ్. రాజులు, మహారాజులే మామూళ్లలు మనుషు లవుతున్నారు. కాని......"

తన ఆత్రుతకు తగ్గట్లు అసలు విషయం చెప్పకండా వుండడంచేత రమణకు విసుగ్గా వుంది.

ముసలాయన మెల్లగా అన్నారు. "లక్ష్మణరావుకు మాట యిచ్చాను. వుమ కూడా మరీమరీ చెప్పింది. ఆ మాట నిలబెట్టుకోవటానికి అన్నివిధాలా ప్రయత్నించాను. కన్నవారి యిష్టంగానీ......నా మాట వాళ్లిప్పుడు యెందుకు వింటారు? ఇద్దరూ ఢిల్లీనుంచి త్వరలో వస్తున్నారట. ఎవరో పెద్దయింజనీరుకు పదివేల ముడుపుతో తులసిని అర్పించుకొంటారట బోయ్!" ఇన్నాళ్లూ యిద్దరి నడతలో కలిగిన మార్పు

లకు కారణం ఎప్పటికప్పటికి గ్రహిస్తూ ముసలాయన యీ చివరిమాటలు బహు కష్టంమీద అన్నారు.

రమణ ముసలాయనకు తన ముఖం అగపడకూడదని ప్రక్కకు త్రిప్పేసరికి పొంచి వింటూన్న తులసి అగపడింది. కళ్లొక్కసారి మూసి తలదించాడు. లేచి తడబడుతూనే "నమస్కారండీ.........నమస్కారం" అన్నాడు. ముసలాయన విడిచిపెట్టకుండా దగ్గరగా వచ్చి భుజంమీద చెయ్యివేసి సాగనంపుతూ "నీలో సహనం వుందోయ్. యీ కాలంలో యీ గుణం వున్నవాడు గొప్పవాడని నమ్ము. యింటరు ప్యాసయ్యావుకదా. నీకు సీటు తెప్పించే పూచీ నాది. ఆ యింజనీరులా దోచే బదులు ఒక డాక్టరై ప్రజాసేవ చెయ్యకూడదమూ?"

ఎటువంటి జవాబూ రమేష్ నించిగానూ లేదు. ముసలాయన విడిచిపెడ్తూ "శెలవు తప్పక రావాలి" అన్నారు. జవాబుకోసం నిరీక్షించిన పెద్ద మనిషి తలుపు వేసుకొని మెల్లగా పరుపువద్దకు పోతూ "యింక నా తులసమ్మ యిష్టం" అంటూ గొణుక్కున్నారు.

మూడు రోజులు గడచింది. సర్వస్వం పోయేటప్పుడు జీవచ్ఛవంలా వుండే నిర్భాగ్యుని మల్లే రమణరావు యిల్లు కదలలేదు. ఆతృతగావున్న ముసలాయన వసంతను చూసి ఆశ్చర్యపడ్డారు. వచ్చిన వసంత యెంతో ప్రయత్నంమీద నవ్వటం మాటాడటం అలవరుచుకుంది. అది పరిహద్దు లెరుగని విచారంవల్ల వచ్చే వెకిలినవ్వు. ఇటూ అటూ అనే ఆందోళనతో వుండిన జీవితపు ఘడియల్లో నిరాశ పెనవేసుక రావటంవల్ల జనితమైనపిచ్చి చూపు ఆమెది. ఆమె ప్రేమించిన వ్యక్తి జీవితం ఆమె అనుకున్న దానికన్న వుత్కృష్టమైనదని గ్రహించిన నిముషాల్లోనే, అతను తనను లేశమాత్రం ప్రేమించలేదని తెలుసుకున్నాక వచ్చాక దుఃఖాన్వితమైన ఆవేశ మిది.

ముసలాయన చాలా మర్యాద చేస్తున్నారు. మర్యాద తెలియని మూర్ఖురాలిలా వసంత పకపక నవ్వుతోంది. "ఏం అమ్మాయ్ అలావున్నావ్" అన్నారు ముసలాయన. "ఎలా వున్నాను కోతిలా వున్నాను...కనిపిస్తున్నాగా." వసంతమళ్లీ నవ్వింది. ముసలాయన తులసికోసం కేక వేశారు. వసంత మళ్లీ నవ్వి "మొసపట్టుకు గెంతేరుగా...ఆ అసలు సంగతి మరిచిపోయాను...ఎలా వుంది నా పిచ్చి వేషం!"

ముసలాయన ఘట్టుపడ్డారు. తులసివస్తోందని గ్రహించి వసంత తన బాధ్యతను తెలుసుకొని గబగబ ముసలాయన దగ్గరకూర్చుని "ఈ వేళ మహిళా భవనంలో నాటకం వేస్తున్నారు. అందులో నేను పిచ్చిదాని వేషం వెయ్యాలి. మీరే బాగుందంటే అందరూ మెచ్చుకు తీరవలసిందే అని యిలా..." ఈ మాటలతో పిచ్చిగా నవ్వుతూనే అంది.

ముసలాయన ఫకాలుమన్నారు. "తప్పకుండా నీదీ ఫస్టుప్రైజు. ఎంత బాగా పెట్టావమ్మా!"

"బాధ" పైకి ఒక్కసారే అని లోన వందసార్లు ప్రతిధ్వనించేటట్లు అనుకుంది. చివరకు అక్కడ నిలుచున్న తులసినిచూసి "ఇదిగోండి ఆరు దగ్గరా తీసుండి. తులసిని పంపిస్తారని వచ్చాను!" "వెళ్లమ్మా" అన్నారు ముసలాయన. తులసి నే రానంది. "వసంత వేషం వేసేటప్పుడు పక్కకుంటూ ఎలాగ వుంటావ్. వెళ్లమ్మా, వెళ్లు" అన్నారు ముసలాయన.

తులసి అక్కడనుంచి వెళ్లినా గదిలోనికి తిరిగి రాలేదు. వసంత గబగబ మేడమీదకు పరుగెత్తింది. "నేను పెంకిదాన్నే...పిచ్చిదాన్ని కూడాను. రానంటే యీ వేళ విడిచిపెట్టేదిలేదు." వసంత మాటలకు తులసి జవాబు చెప్పలేదు. కానీ ఆ బలవంతంవల్ల వున్నపాటున బయలుదేరక వీలులేక పోయింది.

ఇదివరకు చూడని సందులగుండా వసంత తులసిని తీసుకవెళ్తోంది. తులసి చివరకు మౌనాన్ని విడనాడి యిలా త్రిప్పటంలో ఆమె వుద్దేశాన్ని అడిగింది. వసంత నవ్వు వెంటనే గంభీరవదనమైంది. కొద్ది నిముషాలు గడిచాక "యిదిగో యీ యింటిని గుర్తుపెట్టుకో" అంది. సందురోడ్డు సిమెంటుదైనా గృహిణుల ధర్మమా అంటూ చెత్తా చెదారం రోడ్డు పక్కన కుప్పలు పడివుంది. వసంత చూపినయిల్లు చాలా చిన్నది. వసంత గబగబ ముందుకుపోతూంటే ఆమెను అనుసరించింది.

తులసికి యిదంతా అయోమయంగా వుంది. ఎక్కడ మహిళాభవనం — తా నెక్కడికొచ్చినట్లు! ఆమెకు సముద్రపుఘోష వినబడింది.

వసంతచూస్తూనే పరిస్థితిలో లేదు. తులసిలో వూరుకొనే శాంతంకూడా లేదు. చివరకు "ఒక్క నిముషంవూరుకో" అంది వసంత.

ఆనిముషంలో కెరటాలు మీదికి లేచి దిగజారి పోతున్న దృశ్యంవాళ్ల కళ్లయెదుట వుంది. వీచే పవనాలకి యిద్దరి తలలో ముంగురులు యెగురుతున్నాయ్. వసంతనవ్వింది.

తులసి అలా ఆమె వేపు చూస్తూ నిలుచున్నా, వసంతెముందుకు సాగిపోయి నిల్చి, "రావే యిక్కడ కావేపు కూర్చుందామంది" తులసి ముందుకు కాలు కదిపినా, మనసు వెనుకకు లాగుతోంది.

యిద్దరూ యేకాంత ప్రదేశంలో యిసుకమీద కూర్చున్నారు. మౌనం యిద్దరినీ మింగివేసింది. ఐతే వసంత తను నిర్వర్తించే విధికి ధైర్యం తెచ్చుకొనే ప్రయత్నం మాత్రం విడవలేదు. మహాసముద్రపు లోతుపాతుల్ని ఆమె వూహించుకొనే వరకూ జాకెట్‌లో దాచిన వుత్తరాన్ని తులసిచేతికి అందించలేకపోయింది. అందించేముందు తలను మడుపులమీద ఆన్చి ముఖం కప్పుకొని ధైర్యంలేని దీన స్వరంతో "నేను సంసారిని కానే తులసీ!......" తులసి నిశ్చేష్టురాలయి చూసి, ఆ మరుక్షణంలోనే ముఖం త్రిప్పింది. వసంత మెల్లగా తలయెత్తి క్రీగంటిగా చూసి మళ్లీ తలదించి "క్షమించు. నే నేదో అనవసరంగా వాగుతున్నాను. నువ్వు సుఖపడాలని నేను జీవితకాలం మనస్ఫూర్తిగా తలుచుకుంటాను."

ఈమాటలు ఆమె ఆగి ఆగి అంటూనే తులసి చేతికి వుత్తరాన్ని అందించింది. తులసి విప్పి అడుగున రమణ సంతకం చూసి వుత్తరాన్ని ముడిచింది. "చదువు. మళ్లీ మళ్ళీ చదువు. నీ దగ్గర ఒక పవిత్రమైన చిహ్నంగా ఆ వుత్తరాన్ని వుంచుకో" అంది.

తులసికేమీ అర్థం కావటం లేదు. వసంతకు రాసిన వుత్తరం చదవటానికి ఆమె యిష్టపడినట్లు లేదు. వసంత ముఖమెత్తి "నే నేదో నిన్ను మోసగించుదామని వచ్చే ననుకొన్నావా? లేదు లేదు. నిజాన్ని బయటపెడదామని...ఆ వుత్తరం నువ్వు చదివి తీరాలి...అప్పుడే నీ కొక విషయం చెప్తాను...... ఊ చదువు."

సౌజన్యమూ దుఃఖమూ మిళితమయ్యే స్వరం వినటంతో తులసి వుత్తరంపైకి దృష్టిసారించింది.

"ఆ వేళ మీరొక్కరే సోఫామీద వాలిపోతూంటే, మీకు వినబడేటట్లు రఘువయ్యగారు మీకు చూడాలని ఉత్సాహపడుతున్నారని చెప్పిన నాటినుంచి మీకు వుత్తరం వ్రాద్దామని నే నెన్నోసార్లు అనుకొన్నాను. మీరు మళ్ళీ నాలుగు సార్లు నా యింటిదగ్గర కలుసుకుని నా మంచిచెడ్డలు, బాగోగులుమీద శ్రద్ధ చూపించేటప్పుడు నా మనసు లోని విషయాలు చెప్పలేకపోయాను. ఈ చేతకానితనంవల్ల మీ కన్నీటిని కోపంగా మార్చేసేమో అని అనుమానపడి వుత్తరం వ్రాద్దామని నిశ్చయించుకొన్నాను కాని నేను యీ రోజువరకూ వ్రాయలేక పోయాను.

ఈ అనంతవిశ్వంలో అనురాగానుభూతితో బ్రతకాలని నాకుంది జీవితం యిటూ అటూ అన్న యీ ఘడియల్లో చచ్చిపోనని భగవంతునితో చెప్పుకుంటున్నాను. నాకీ నమ్మకంవల్ల వచ్చే శక్తితో యీ వుత్తరాన్ని మీకు వ్రాసి సంఘజీవినని తృప్తిపొందుతున్నాను.

నా తల్లి నా చిన్నవయస్సులోనే పోయింది. మారటితల్లి నానాచాకిరి చెయ్యించింది. మా మేనత్త యిదంతా చూసి నా తొమ్మిదవయేట ఆమె యింటికి బలవంతాన్న తీసుకవెళ్లింది. ఆమె దగ్గర రెండేళ్లు వుండి చదువుకున్నాను. నేను మొన్న మీతో అన్నాను. "నా జీవితంలో ఒక లక్ష్యం వుందని" అదిమాత్రం మీతో చెప్పే ధైర్యం అవాకు లేకపోయింది. ఈ విజ్ఞానం యిచ్చే చదువులన్నీ ఒకరు నొకరు నమ్మి అర్థంచేసుకొని జీవించటానికే పుట్టబడ్డాయని నా నమ్మకం. తమ పవిత్రహృదయాలతో ప్రియుని హృదయంలోనికి నవ్వే స్త్రీలకు ద్రోహం తలపెట్టేవాళ్లు, జీవితకాలం ప్రేమరాహిత్యం తెలుసుకోలేరు. మెదడు లేక పోవటంవల్ల నీతినియమాలు లేక మెసలే జంతువుల్లో ఒకడిగా లెక్కింపబడతారు.

నా వుద్దేశం యేమిటో మీకు విడమరచి చెప్పనక్కర్లేదని అనుకొంటాను. నే నీవిధంగా నా తొమ్మిదవ యేటనుంచే అనుకొంటున్నా. నే నప్పుడు పిడికిలి పట్టి బల్లగుద్ది అనుకున్నాను. "మా మావయ్యలా నేను చెయ్యను. నేను పెద్దయితే మా అత్తయ్య అన్నట్లు పెళ్లి చేసుకుంటాను. మా అత్తయ్యలా నా పెళ్లాం యేడవదు. యెందుకంటే మా మావయ్యలా పై ఆడవాళ్లని యింటికి తీసుకరాను." నే నలా ఆ వయసులో అనుకోడానికి మా అత్తయ్యకన్నీరే బలవత్తర కారణం. ఆమెను నే నెంతగానో పూజించేవాడిని. మామయ్య యింటికి గొడవతో ఆడవాళ్లు వచ్చేవారు. మా అత్తయ్య యేడుస్తూనే వాళ్లమర్యాద చేస్తుండేవారు. మా అత్తయ్య వాళ్లకి భోజనం కాఫీ యిచ్చేది. నేను వంటయింట్లో ఆమెకు సహాయం చేస్తూండేటప్పుడు ఆమె కళ్లలో నీరు చూసేవాడిని, యేడ్చేవాడిని. నన్ను గట్టిగా పట్టుకొని యేడ్చి

ఎన్నో బుద్ధులు కూడా చెప్పేది మా అత్తయ్య. నన్నిలా చెయ్యొద్దనేది. ఈ ఆడవాళ్లు రావటంవల్ల అత్తయ్య కష్టపడుతోంది. నేను పెద్దయితే పై ఆడవాళ్లను యింటికి తీసుకురాను అనుకొనేవాణ్ని. కాని రానురాను నా కర్థమయింది, మా అత్తయ్య యెందుకేడ్చేదో. నా జీవితంలో అందుచేతనే ఒక లక్ష్యం పెట్టుకోగలిగాను. ఇలా పెట్టుకోవటంవల్లనే కామోసు నేనెన్నో అడ్డంకులను యెదుర్కొవలసి వచ్చింది.

నేను యింటను పూర్తయ్యాక తలపులు చాలా దుర్భరంగా గడుపుతున్నాను. పొరుగింటావిడ నా విషయమై చాలా జాగ్రత్త తీసుకొంటోందని, రానురాను ఆమె నాకోసం సర్వస్వం ధారపోయటానికి సిద్ధపడుతోందని తెలుసుకొన్నప్పటికి నాకెంతో కష్టమనిపించింది. అయితే ఆమె పిచ్చిదయిపోయిందని కొన్నాళ్లకిగాని తెలుసుకోలేకపోయాను. ఆమె పిచ్చిలో తన భర్త కళ్ళెదుట పడింది. నాకొక వేపు రాజ్యలక్ష్మి (ఆమె)మీద కోపం రెండోప్రక్క ఆమెకన్న వారి విషయం తెలుసుకొబట్టి జాలివేసి, నేనే ఆమెను పిలిచానని నాదే తప్పని అరచినా లాభం లేకపోయింది. ఆమెను కన్నవారింటికి పంపించారు. మా నాన్న కోపానికి మా పిన్ని మంత్రాలు తోడయినాయ్. నిలుచున్న పాటున నన్ను యింటినుంచి పొమ్మన్నారు. బయలుదేరాను. మా యింట్లో మా అమ్మ బ్రతికివున్నదగ్గరనుంచి ఒక పనిమనిషి వుంది. ఈ గందరగోళంఅంతా వింటేమో నేను కొంతదూరం వెళ్లాక వెనక పరుగెత్తుకు రావటం చూశాను. నా చిన్ననాటు కేసు తెచ్చి నా చేతికిచ్చి దగ్గరనున్న రెండు రూపాయలు నాచేత పెట్టి మా అమ్మను తల్చుకొని యేడ్చింది. మా అమ్మకు యీమెకు భేదమేమిటా అని యేడుపు ఆపుకోలేకపోయాను. సరాసరి యీ వూరు వచ్చాను. వచ్చిననాడే మెయిన్‌రోడ్డుమీదనుంచి వెళిపోతున్నాను. నా ముందుగా వెళిపోతున్న ఒకాయన రోడ్డుమధ్యను జొన్నుకిళ్లీ వుమ్మేశాడు. నేనూ అప్పుడే రోడ్డుమీద వుమ్మేశాను. ఒక పెద్దమనిషి నా యెదరగా వస్తున్నారు. నా ముందుగా వెళ్తున్నాయనతో "తప్పు రోడ్డు మీద వుమ్మెయ్యకూడదు" అన్నాడు. "నీ కెందుకు పోవయ్యా!" అని నిర్లక్ష్యంగా వెళిపోయాడు. ఆ మాటలే నాతో అనేసరికి నాకు సిగ్గువేసింది. నా చదువంతా వృథా అనిపించింది.

"క్షమించండి తెలియక చేశానన్నాను." ఆ పెద్దమనిషి నా భుజంమీద చెయ్యివేసి "మాకు నాయనా! ఈ దేశంలో రోగాలకి యీ ఉమ్మే కారణం! అంటూ యేవేవో ప్రశ్నలు వేశారు. కసుపుమాటలోంటే యేం చెప్పానో యేంటో యింటికి తీసుకొనిపోయి తనతో భోజనంకి కూర్చోపెట్టారు. ఆయనే నన్ను వుద్యోగంలో వెయ్యించారు. ఆయన పేరు కస్తూరి నరసింహంగారు రిటైర్డు సబ్‌జడ్జి. ఇప్పుడు మద్రాసులో పెద్దకొడుకు దగ్గర వున్నారు. ఉద్యోగం అయ్యాక నాలుగేళ్లయింది. కష్టపడి నెలకు పది రూపాయలు రాజ్యలక్ష్మికి పంపిస్తున్నాను. ఈ సంవత్సరంలో తన కాళ్ళమీద నిలబడే శక్తి వచ్చిందని నాకెంతో తృప్తి కలిగింది. ఆమె వుద్యోగంలో చేరి తనకన్న వారిని పోషిస్తుంది. ఒక తప్పునైనా క్షమించటం మనిషికి లక్ష్యం కాకపోతే యీ సంఘంలో అవినీతి పెరగటానికి యెంతైనా అవకాశం వుంది. తులసి నా ఒక్క తప్పు క్షమించకపోతే నేనీనాడు మీకు వుత్తరం వ్రాసేవాణ్ని కాను.

తులసిని గురించి సొమ్ముగా వ్రాయలేను. ఆమె గురించి నేనెంత వున్నతంగా తలస్తున్నది చెప్పే భాష వ్రాయలేను. ఈ తలపులవలనే నిన్న మీరొచ్చి "నన్ను ప్రేమించానంటే" చాలన్నా, నా అంతరాత్మ ఒప్పుకోలేదు. నా జీవితం దుర్భరమైన దారిద్ర్యం, కష్టాలతోనే యెదుటివాళ్ల కరుణకు అనురాగానికి, ప్రేమకు పాత్రమైంది. యింతకంటె అదృష్టమనేది యేమీ వుంటదనుకోంటాను. మీరు, తులసి, రాఘవయ్యగారు, నరసింహంగారు, మా పనిమనిషి, మా అత్తయ్య, రాజ్యలక్ష్మి, ఉమ, లక్ష్మణరావు, పాప, వీళ్ళందరి అభిమానం తలచుకొనేటప్పుడు నా గడచిన జీవితం ఒక ఎడారి కాదని, ఫలపుష్పభరితమైన ఒక ఉద్యానవనమని అనుకుంటాంటాను.

ఐతే తులసిని గురించి కొంతైనా చెప్పదలచుకొన్నాను. నా యీ కళ్లతో ఆమెకంటె అందగత్తెలను చూశాను. కానీ ఆమెను చూసిన మొదటిరోజునే యెందుకో నా హృదయం చలించింది. ఆరోజు సాయంత్రం రాజ్యలక్ష్మి దగ్గరనుంచి వుత్తరం వచ్చింది. పరీక్షలు అయినట్లు వ్రాస్తూ చాలా వేదాంతం వ్రాసుకొచ్చింది. ఇప్పటికి ఆమెను గౌరవించకుండా వుండలేను. ఆ ఒక్క తప్పు తీసుకొని ఆమె జీవితం కాల్చివేస్తే, యీ సంఘంలో యెందరి కళ్ళో బలవంతాన కప్పి, నోరు బలవంతాన మూయించి సంచరించేవాళ్ల సంగతేమిటి? ఆ వేళ వుత్తరం నా హృదయాన్ని ద్రవీభూతం చేసింది. ఇంట్లో రాత్రి యేడుగంటలవరకూ యెలాగో కూర్చోకలిగినవాడిని, యిక కూర్చోలేక బయటకువచ్చి,

యింటిద్దు ఆరోడ్డు అనక తిరుగుతూ, ఒక రోడ్డు మలుపు తిరిగేసరికి ఎలక్ట్రిక్ స్తంభం అడ్డొచ్చింది. అప్పుడే ఆ మలుపుతిరిగి యెదురుగావచ్చిన తులసిని చూడలేదు. నేను చెయ్యాలని చెయ్యలేదు. స్తంభానికున్న దీపపు వెలుగులో ఆమె ముఖం వేపు ఒక్కసారే చూసి, నామీద నాకే అసహ్యం వేసి, గబగబ వెళిపోయాను. తులసి ఆ మరుచటిరోజున "బూచీ" అని కేకలు పాపచే వెయ్యించేది. ఎన్నో సార్లవమాన బాధ భరించలేకపోయాను. ఒకరోజున మా పెదనాన్న వస్తున్నానని వుత్తరంవ్రాస్తే వారిని స్టేషనుకు మెయిల్‌కు వెళ్లాను. అక్కడకూడా తులసి నన్ను యేడిపించింది. వీళ్లా మా పెదనాన్న కోసమే రావటం నా కాశ్చర్యం వేసింది. రాఘవయ్యగారు, మా పెదనాన్న సరికి సరియైన చేతులు, యిద్దరూ ఒక దగ్గరే చదువుకున్నారట, అదీకాకుండా వీళ్లకు దగ్గర బంధువులలో ఒక అబ్బాయి, వాళ్లదగ్గర వాళ్ళ అమ్మాయి మెడలో మూడుముళ్లూ వెయ్యటంవల్ల బంధుత్వంకూడా యేర్పడిందట. ఈ విషయాలన్నీ నాకు తెలియవు. మా పెదనాన్న వరసకు పెదనాన్న. ఎప్పుడూ వుత్తరం వ్రాయనిమనిషి. నన్ను స్టేషనుకు రమ్మని వ్రాశాడంటే అభిమానంవల్ల కాదు. వాళ్లు బంట్రోతుకన్నా అధ్వానంగా చూసేవారు. ఇది నే చెప్పడైతే గ్రహించానో, మాటాడకుండా పని చేసేవాడిని. అప్పట్నించీకూడా నలుగురియెదుట తన అహంభావాన్ని చూపించేవారు. ఒకరి క్రింద సేవచెయ్యటం నాకు ఎంతో సరదా. మనిషి తాలూకు మనస్సు, మేధస్సు యెంత గొప్పదైనా, లోకువ, దాస్యం మనిషిని అథఃపాతాళంలోకి అణచి వేస్తుందని లక్ష్మణరావు నాతో ఒకసారి అన్నాడు. నా మంచిని ఆయన లోకువ దాస్యంక్రింద తీసుకున్నారు.

సరే! యెదుటివాళ్ల కష్టనిష్ఠూరాలని గుర్తించనివాళ్ల గురించి హెచ్చుగా యెందుకు చెప్పటం. తులసి మూడు నాలుగురోజులవరకూ, నా వేపు చూసి కొఱకొఱలాడుతునేవుంది. నేను ఆమెకు చాలా మర్యాద యిచ్చేవాడిని. ముఖ్యంగా ఆడవాళ్లను నన్ను నేను గౌరవించుకొనేకంటే, హెచ్చు గౌరవించటం నాకు పరిపాటి. చాలా భయపడ్డ వాడిలా మెసిలాను. ఆమెతో చెప్పి చూద్దామని నామనసు తహతహలాడింది. నేచెప్పదలైతే నెమ్మదిగా ప్రతి మాటకూ చెప్పానో, ఆమె లోకువక్రింద తీసుకొని పరిహసించింది. ఈనాటికైనా తులసి తన తప్పును గుర్తించుకొనివుంటుంది. అపరిహాసమే ఒకమగాడు చేస్తే బహుశః చెయ్యి చేసుకొనేవాడి నేమో. ఆమె పెంకితనాన్ని అణచటమెలా అని నామనస్సు పని చేస్తున్న సమయంలోనే, వుమవచ్చి తులసిని మందలించి నన్ను, పాపని మంచి చేసుకోమని సలహా యిచ్చింది. అప్పుడు నాకో ఆలోచన తట్టింది. నేను తులసిమీద యెదురు దెబ్బతియ్యాలని అనుకొనేసరికి తులసి మారిపోయింది. నాగుబాముగా కనిపించిన తులసి నాకెంతో ప్రసన్నమైన హృదయంలా అగబడింది. ఇంట్లో నన్నొక్కణ్ణి పాపతో సహా విడచి పెట్టి ఆపాపచేతనే నను సత్కారం పెట్టించేటప్పుడే నా కామె పరిపూర్ణహృదయం గోచరించింది. ఐనా పాపను నేను మంచి చేసుకొని తులసిని యేడిపించాలనే కోరికమాత్రం చంపుకోలేదు. చాచా అని పాపచేత పిలిపించుకొని తులసిని యేడిపించాను. ఆమె యెంత చిరాకుగా వుంటే నాకంత ఆనందంగా వుండేది. ఆమె వ్యూహ పక్షంలో విహరించి, నోటిలో ఘోషని, బుర్రలో మెదడుని వుపయోగించుకొనే టప్పుడు నేనామెకు జోహారు లర్పించకుండా వుండలేకపోయాను. నేను చిన్నప్పుడు సవతి తల్లి పిల్లలను ఆడించిన నేర్పు వృథాకాలేదు. పాపను నాపాపగా చేసుకొనే చాకచక్యం నాలో లేకపోతే బహుశః యింతివరకూ వచ్చేదికాదు.

లక్ష్మణరావు రావటం, నా తిరుపున మాట్లాడటం నాలో యెంతో మార్పు తెచ్చింది. మేం యిద్దరం యెన్నో విషయాలు మాట్లాడుకొనేవాళ్లం. నాజీవితం చాలావరకూ ఆయనతో చెప్పుకున్నాను. నావుద్రేకంలో నేనొకనాడు తులసియందు అమానుషంగా ప్రవర్తించాను. ఈపనికి నేనిప్పటికి విచారిస్తున్నాను. లక్ష్మణరావు ఆమరుచటిరోజున నన్ను బలవంతాన తీసుకవెళ్ళకపోతే తులసి మళ్లీ గుమ్మంలో కాలుపెట్టను అన్నందుకు, సిగ్గుతో ఆయింటికి వెళ్లడం మానివేసేవాడినే. ఆ ముందు రోజు జరిగిన విషయం లక్ష్మణరావుతో చెప్పలేదు. కాని యెదుటివాళ్ల హృదయాలు తెలుసుకొనే సమర్థత కలిగినమనస్సు అతనది. నాలో ధైర్యాన్ని చొప్పించాయ్ ఆయన మాటలు. ఆమాటలే బహుశః తులసిలో కూడా మార్పుని తెచ్చివుంటాయ్.

నేను అసలు విషయాన్ని మరచి చాలా హెచ్చుగా వ్రాస్తున్నానని తెలుస్తున్నాను. నేను తులసిని గురించి యేమి వ్రాయకపోయినా తులసిని గురించి తెలుస్తూనే వుత్తరం వ్రాస్తున్నాను. ఆమె అందం, డబ్బు, సంస్కారం, నన్నిలా పిచ్చివాడిని చెయ్యలేదు. ఆమెలో ఒకవిన్నమైన ఆవేశాన్వితమైన ప్రేమ నన్ను చుట్టివేసింది. ఆమె నన్ను ప్రేమిస్తోందని చెంగల్పట్టునుంచి తిరిగి వచ్చిననాడే తెలుసు

కొన్నాను. సరిగ్గా తెలుసుకొంటే తులసి మనస్సు గర్వించదగ్గ అభిమానయుక్తమైనది. మాకే ప్రపంచపు పరిసరాల్లో తృప్తిగా జీవించగల సంతోషి ఆమె. క్రిందటి జన్మ లన్నిటిలోను ఆమె నా భార్య అయి వుంటుంది లేదా అంటే వాయీ జీవితంలో అపూర్వమైన సంఘటనలతో ఆమెను కలుసుకోవటం జరిగేది కాదు. నే నామెను పొగడలేదు. మీరు చూపించిన అభిమానానికి కూడా నేను పొగడలేను. ఈ అభిమానాన్ని ఒక సోదరి నిండుహృదయంలో చూపించిన వాత్సల్యంగానే తీసుకొన్నాను. కానీ యీ విషయం తులసి యెలా తెలుసుకుంటుంది? నే చెప్పె ఆమె నమ్మదు. నేను ఎప్పుడు యెంతగా బాధపడిందీ, చెప్పినా ఆమె వినిపించుకోలేదు. దీనికి కారణం నేను విశదపరచి చెప్పుకొక్కలేదనుకొంటాను. ఆ ఘట్టం తులసి కళ్ళారా చూడకపోతే యీ వేళ నే నిలా ఆరాటపడే అవసరం వుండేదికాదు. నే నిలా చచ్చిపోనని భగవంతుడితో చెప్పుకొనే ధైర్యాన్ని కూడా తెచ్చుకొనే అవసరం వుండేది కాదు.

మీ రిలా సహాయం చెయ్యండని నే నలేను' కాని నా బాధను అర్థంచేసుకొనే చెల్లాయ్ వుందని గర్వపడుతూంటాను!

ఇదే!...

రమణరావు.

ఉత్తరం చదివిన తులసి మాట్లాడదు. మడుకులపై ముఖంపెట్టిన వసంత దుఃఖంతో బరువైన తలను యెత్తలేదు. ఎదురుగావుండే సముద్రం వీళ్లిద్దరికీ మూగదైపోయింది. ఇద్దరి కళ్లలోని కన్నీరు కాని, యిద్దరి హృదయాలుపొందే బాధను కాని, యిద్దరి మనస్సుల్లో ఒకప్పుడు ఆలోచనలంటూ మిగిలివుంటే చెప్పే చాకచక్యం యే కవికీ వుండదు.

వసంత తలయెత్తింది, సముద్రం అంతా ఒక చెరువులా వుంది. లిప్తలో లేచిన కెరటం కొండచిలవలా ఆమెమీదకు వురుకుతున్నట్లుంది. కానీ ఆమె కదలలేదు. ఒక అరగంటకు కానీ ఒక పెద్ద నిట్టూర్పుతో కళ్లల్లో కన్నీరు మనసులో ఆర్చుకపోలేదు. అప్పటికప్పుడే చీకటిపడింది.

"తులసీ! యేడుస్తున్నావే" అంది. చీరకొంగు కళ్లదగ్గర పెట్టుకొని. చుట్టూ తిరిగే లైట్ హౌస్ దీపపు కాంతిలో ఒక్కసారి తులసీ ధూళితో నిండిన బంగారు బొమ్మలా అగపడిందామెకు. అప్పుడే వసంత నవ్వింది. ఆ పిచ్చినవ్వును పొడిగిస్తూనే అంది. "చచ్చిపోను. నాలో మిగిలివున్నది ప్రేమకాదు. యీ కామాన్ని మోహాన్ని యే మగాడికో యిస్తాను. నిండుమనసుతో ప్రేమించి పూజించే భర్తను పొందావు. మీరు సుఖంగా బ్రతికాలని యీ సోదరి కాంక్షిస్తోందని చెప్పు......వస్తాను."

ఆ నిముషంలో నే అక్కడనుంచి లేచి చీకటి వెలుగుల్లో వెళిపోతున్న వసంత తులసి హృదయసీమలో పవిత్రంగా నిల్చింది.

యేనాడు తులసి రమణను కలుసుకుందో ఆనాటినుంచి యేడిపించాలనే పట్టుదల హెచ్చింది. రమణ వచ్చి క్షమాపణ కోరినవాటినుంచీ ఆమెలో రమణమీద అభిమానం పెరుగుతూనేవుంది. ఆమె యీ పదహారేళ్ల జీవితంలో యెందరి యువకుల్నో కలుసుకొంది. వాళ్ళతో గంటలకొద్దీ చర్చించింది. పెద్ద పెద్ద కుటుంబీకులలో తనలా చదువుకున్న యువతుల జీవితాలను చూసి ఆలోచించి అర్థం చేసుకొని ఒక నిర్ధారణకువచ్చి అనుకొన్నది. "ఈ ఒళ్లు కప్పుకోడానికి సిల్కు బట్టలక్కర్లేదు. ఈ కడుపు నింపుకోవటానికి పంచభక్ష్యపరమాన్నాలు కావాలా? నిండుహృదయంతో పూజించి ప్రేమించే భర్తకంటే స్త్రీకింకేం కావాలి? లోంగుబాటు మనసులోవున్నా పైకి తేలకపోవటమే ఆమెలో ప్రత్యేకత. తను యెంత హెచ్చుగా మగాడ్ని నమ్మాలనుకుంటుందో అంతకంటే హెచ్చుగా, తనని నమ్మే మగాడికోసం ఆమె నిరీక్షిస్తోంది. రమణతో మళ్లీ గుమ్మంలో కాలు పెట్టకన్నాడు ఆమె చిరాకుగా కేవుంది. ఆ రాత్రి తరవాత యిప్పటివరకూ, ప్రతిరోజూ నిద్దరపోయే వరకూ రమణనుగురించే తలచేది. లక్ష్మణరావు హైలులో వుమతో చెప్పిన మాటలు వినకపోతే ఆమె తెల్లవారే సరికే వచ్చేదికాదు. చెంగల్పట్టునుంచి అంత వేగంగా వచ్చేదికాదు. రమణశీలంమీద సటుతిరమైనవిశ్వాసం కుదిరింది. వసంత పిచ్చిగా భావావేశంతో వ్రాసిన ప్రియునికి అందివ్వని వుత్తరాలు ఆమె పుస్తకంలో చూసినవాడుకూడా ఆమెలో యీ విశ్వాసం చలించనేలేదు. ఈవిశ్వాసం ఆమెలో వుండబట్టే వసంత ఆరోగ్యం విషయం రమణ చెప్పమన్నమాటలు చెప్ప

గలిగిం ది. ఎప్పుడైతే కళ్లారా రమణ వసంతను లాలించటం చూసిందో ఆమె మనస్సు చితికిపోయింది. కాని ఆ చితికిపోయిన మనసులోకూడా నమ్మకం లేశమాత్రం లేకపోలేదు తొంగి తొంగి చూసేది కాదు. తాతయ్య 'మా తులసమ్మ యిష్టం' అని గొణుక్కున్నప్పుడు ఆమె యెంతగానో యేడ్చింది. ఈ వేళకి యీ సముద్రతీరాన చీకటిలో ఒంటిగా కూర్చొని ఏదో తెలిసీ తెలుసుకోలేని బాధతో అటుదుటించి పోతోంది. ఈ బాధావృతమైన ఆమె మనసులో యేమోమో పలవరించుకొంటోంది. చాలా సేపటివరకూ శరీరం గగుర్పాటు చెందినా ప్రేమ లాలింపుతో కూడిన రమణ శరీరస్పర్శకోసం తహతహలాడకపోలేదు. ఈ తహతహలో మనసు బాధతోనే కాకుండా యింకో ప్రక్క గతస్మృతులు జ్ఞప్తికిరాగా తియ్యని వలపుతలపుతో నిండిపోయింది.

గిలిగింతలు పెట్టిన హృదయంతో లేచి నిల్చుంది. రమణ యింటిదగ్గరగా వెళ్తున్నకొద్దీ ఆమె ఆగిపోవాలని అనుకుంటోంది. కాని తుఫానులో ఒక వేపు నుంచి లేగివగాలి మనిషిని ముందుకు త్రోసి వేసినట్లామె మనస్సు ముందుకు పరిగెడుతోంది. సెలయేటి ప్రవాహంలా ఆమెలో ప్రవహిస్తున్న చైతన్యస్రవంతి ఆ ప్రేమవాహిని కట్టలు తెంచుకొని ప్రవహించుక వస్తూంటే, ఆమెకు ఆ ప్రదేశం విడిచిపెట్టటానికి శక్తి చాలిందికాదు.

మెల్లగా కిటికీదగ్గర తొంగిచూచింది. చిన్న టేబిల్ మీద హరికేన్ లాంతరు 'డిమ్' గా వెలుగుతోంది. రమణ కుర్చీమీద కూర్చుని టేబిల్ మీద తల ఆన్చివున్నాడు. భరించలేని అనుమానంతో ప్రతిక్షణం పొంగిపోగా తలుపు తట్టింది. కొంతసేపటికి గాని తలుపు తెరవబడలేదు. తులసి లోనికివెళ్ళి తలుపు చారవేసి తలదించుక నిల్చుంది. రమణ మాట్లాడలేకపోతూడు. కానీ టప్ టప్ మని ఆమె కన్నీరు ఆమె పాదాలమీద పడటం చూశాడు.

మాటలతోనూ, చేతలతోనూ, ఆడించి, నవ్వించి, యేడ్పించి చివరకు సర్వస్వం అతని చేతులలో పెట్టిన యీ తులసిని యెలా ఆరాధించటమో తోచిందికాదు. అతని భుజంమీద తలపెట్టి నిట్టూర్పులతో నీరసపడ్డ ఆమెలో మాటాడటానికి శక్తి కొంతసేపటికికాని రాలేదు.

తులసి మెల్లగా తలెత్తి రమణ కళ్లలోకిచూసింది రమణ ఆమె కళ్లలోకి చూస్తూనే నవ్వుతూ ముఖం ప్రక్కకు త్రిప్పి "బూచీ యెవరూ?" అన్నాడు.

"ఎవరా?" కాస్సేపాగి "పె...ద్ద...రా...క్ష...సు...డు?"

"పాపలా అయిపోయావే!!"

వెనువెంటనే తులసి సర్దుకొని "బూచీ యెవరో చెప్పనా?...మానాన్న...".

"బుస్సీలా యేనాటికైనా పశ్చాత్తాప పడతారంటావ్."

తులసి లేతగులాబీ రంగు బుగ్గలు సొట్టలు పోయాయ్.



ప్రజాహిత రాజ్యవిధానము

★

శ్రీ బా. హనుమంతరావు

ఇండియా దేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము వచ్చిన తరువాత పరిపాలనా సౌష్ఠవమునకు సంబంధించిన సమస్యలు ప్రజాదృష్టిలోనికి వచ్చుట సంతోషదాయకము. బాధ్యతాయుత, ప్రజాస్వామ్య ప్రభుత్వవిధానమువలన ప్రజాబాహుళ్యమునకు పూర్తియైన లాభము చేకూరవలెనన్న రాజకీయపక్షములు సక్రమపద్ధతిని ఏర్పాటు కాబడుట, ప్రజలలో పరిపాలన విషయములను గురించిన విజ్ఞానము పెంపొందుటతో బాటు, దైనందిన పరిపాలన ప్రజాహితముగ నుండుట కూడ అత్యవసరము. ప్రజాప్రభుత్వములు దేశక్షేమమునకై అనేక సంస్కరణములు ప్రవేశపెట్టవచ్చును; ప్రజోపయోగముకొరకై వివిధశాసనములు చేయవచ్చును. కాని వాటి ఫలితములను ప్రజలనుభవించుటకు తోడ్పడునట్టిది సక్రమపరిపాలనాపద్ధతి, దాని నాచరణయందుంచు ఉద్యోగస్థులును. ఈ ఉద్యోగస్థులు, సామాన్యప్రజల కష్టనిష్ఠురములను తెలిసికొన్నవారును, ప్రజలవిషయములో అత్యంత సానుభూతికలవారును, తమ పనిని కట్టుదిట్టముతో చేయువారును, లంచగొండితనము మొదలైన దురలవాట్లు లేనివారును అయినట్లయిన ప్రభుత్వవిధానముల వలన లాభము ప్రజలకు పూర్తిగ చేకూరును. అట్లు కాక వారు లంచగొండ్లుగను, ప్రజలను పీడించువారుగను, స్వలాభాపేక్షకలవారును అగుచో ఆ విధానములన్నియు అడవిని కాచిన వెన్నెలమాత్రమే యగును.

ప్రస్తుత పరిస్థితులలో సక్రమపరిపాలనయొక్క ప్రాముఖ్యతనుగూర్చి మన పెద్దలగు ప్రధానమంత్రి నెహ్రూ, రాజగోపాలాచారి, డాక్టర్ మత్తాయి మొదలగు చాలమంది స్పష్టము చేసియున్నారు. ఒకమోస్తరుగ తలవని తలంపుగ మన దేశమునకు స్వాతంత్ర్యము చేకూరుటచే, దాని పునాదులు గట్టిగా నున్నవా లేదా అని ఆలోచించుటకు కాని, వాటిని బలపరచుటకుముందు ప్రయత్నము చేయుటకు కాని అవకాశములు లేకుండపోయినవి. బ్రిటిష్‌వారి ఆధిపత్యము క్రింద దేశపరిపాలనాపద్ధతి, పరిపాలనాయంత్రము కొన్ని విధానములను మాత్రము నడుపుటకును, కొన్ని పనులు చేయుటకు మాత్రము అనువుగ నుండెడిది. ప్రభుత్వ అధికారులు, ప్రజాసేవకులుగను, ప్రజాహితమే లక్ష్యముగా కలవారును కాక విదేశప్రభుత్వము ఏయేపనులకై వారిని వినియోగించిన వాటిలో మాత్రము ప్రవీణత సంపాదించియుండిరి. మన దేశములో "ఇండియన్ సివిల్ సర్వీస్", ఇండియన్ కాదు, సివిల్ కాదు, సర్వీసు కాదు అను ఛలోక్తి చాలమందికి తెలిసినదే. స్వతంత్ర, స్వపరిపాలన ఏర్పాటయిన తరువాత బయల్వెడలిన వివిధక్లిష్టసమస్యలను, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని పరిష్కరించుట వారికి మించినకార్యమయినది. అందువలననే గత మూడేండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వములు కేంద్రములోను, వివిధరాష్ట్రములలోను ఏర్పడినప్పటికిని, దేశము నెదుర్కొనిన వివిధసమస్యలను ముఖ్యముగ ఆహారసంబంధమైనవాటిని — పరిష్కరించుటకు వారు అనేకవిధానములను ప్రవేశపెట్టినప్పటికిని, వాటిని ఆచరణలో పెట్టు ప్రభుత్వాధికారుల దృక్పథములో మార్పు లేకపోవుటచే, వాటి ఫలితములు ప్రజలనుభవించుటకు అవకాశములు లేకుండపోవుచున్నవి. అదేకాక ఆచరణలో పెట్టినంతవరకైనను అనేక లోపములు, తప్పులు, నష్టములుకూడ వచ్చుటచే దేశమునకు లాభము లేకపోవుటయేకాక, ప్రభుత్వమును నడుపు కాంగ్రెస్ పక్షమునెడల విముఖత్వము, ద్వేషము, నిరాశకూడ ప్రబలుట మనము చూచుచున్నదే. ప్రతిఒక్క సమస్యయొక్క తీవ్రత హెచ్చుచున్నకొలదీ, దాని పరిష్కారములో కష్టముకూడ సమానముగ హెచ్చుచున్నది. ముఖ్యముగ, ప్రజల జీవితావసరములగు తిండి, గుడ్డ, ఇండ్లు మొదలగువాటిని సేకరించుటలో ఏర్పడిన కంట్రోళ్లు, పర్మిట్ పద్ధతి, రేషనింగ్ విధానము — వీటిని అమలు జరుపుటలో ప్రభుత్వ యంత్రములోని లోపములు తేటతెల్లముగ బయల్పడినవి. చిరకాలము బ్రిటిష్

ప్రభుత్వముక్రింద పనిచేసిన చాలమంది ప్రభుత్వాధికారుల శిక్షణలోని లోపములుకూడ ఇప్పుడు తెలిసి వచ్చుచున్నవి.

ఆ లోపములకు శిక్షను ప్రజలు, దేశము అనుభవించవలసివచ్చుట శోచనీయము. ప్రజలకు అవసరమగు పనులు జరుగుటలో చేయబడు ఆలస్యములు, ప్రజలకును ప్రభుత్వాధికారులకును మధ్య ఏర్పడిన తీవ్ర మానసిక అగాధము, దేశములో ప్రేళ్లుపాతుకొనియున్న అవినీతి, లంచగొండితనము, అక్రమములు, ఈ శిక్షకు నిదర్శనములు. దానికితోడు ప్రభుత్వ పరిపాలనాశాఖలను నడుపుటకు క్రమేణ పెరుగుచున్న ఖర్చుకూడ దీని కొక నిదర్శనమే. కాంగ్రెస్ నాయకులు, పెద్దలు, పండిత నెహ్రూ, మొదలగు వారు, ప్రభుత్వ అధికారులకు, పరిపాలనావిధానము నడుపువారినిగురించి అప్పుడప్పుడు చేయు స్తోత్రములు చదివిన, నిజముగ ప్రభుత్వ అధికారులలో ప్రజాసామాన్య మనుకొనినంత, అవినీతి, లంచగొండితనము ఉన్నవా యని అనుమానము కల్గుట సహజమే. కాని మొన్నటి పార్లమెంటులో చర్చకువచ్చిన ఎరువుల దుర్వ్యయము, ప్రీఫాబ్రికేటెడ్ ఇండ్లను కట్టుటలో బయల్పడిన అజాగ్రత్త, విదేశములలో మనదేశమునకు అవసరమగు జీపులు, మందుగుండుసామాను మొదలగువాటికై ప్రభుత్వముతరఫున ఈయబడిన ఆర్డర్లు, వాటివలన దేశమునకు కల్గిన నష్టము, అన్నిటికంటెను ముఖ్యముగ ఆహారోత్పత్తి, ఆహారసేకరణ ఆహారరేషనింగు విధానములలో జరుగుచున్న విషయములు—వీటి నన్నింటిని లెక్కకు తీసుకొనిన మొత్తముమీద, అధికారయంత్రము లోపభూయిష్ఠముగ నున్నదనియు, ప్రస్తుత తీవ్రసమస్యలను పరిష్కరించుట కది తగిన విధానము కాదనియుస్పష్టమగుచున్నది. ప్రజాస్వామ్యపద్ధతిలో ప్రజల కుపయోగకరముగనుండి ప్రతికార్యము కూడ అతిత్వరితముగ, అతి సమర్థతతో, ప్రజలయెడల సానుభూతిదృష్టితో చేయబడవలసియుండును. దానికి బదులు, మనదేశములో ఎఱ్ఱపట్టీ (*Red tape*) యొక్క ప్రాబల్యము ఎక్కువగ నుండుటయేకాక, ప్రభుత్వోద్యోగులకును ప్రజలకును మధ్య సామరస్యము చాల తక్కువగ నుండుట సామాన్య అనుభవమే.


పార్లమెంటరీ, శాశ్వతోద్యోగ ప్రభుత్వవిధానముక్రింద ప్రభుత్వముయొక్కయు, పరిపాలనశాఖవారియొక్కయు బాధ్యతలు చిరకాల ఆచరణనుబట్టి నిర్ణయింపబడియేయున్నవి. ఏ రాజకీయపార్టీ ప్రభుత్వ బాధ్యత వహించునో ఆ పార్టీప్రభుత్వవిధానమును నిర్ణయించుటకును, దానికి అవసరమగు చట్టములను చేయుటకును అధికారము కల్గియుండును. ప్రభుత్వము, శాసనసభ ఏర్పాటుచేసిన విధానమును, ప్రజలకు లాభకరముగ నుండునట్లు ఆచరణలోనికి తెచ్చుట పరిపాలనాధికారుల బాధ్యతయైయున్నది. ఈ విధముగ వారివారి పనులు వేరుగ నిర్ణయింపబడినప్పటికిని, వాటిని పూర్తిగ వేరుచేయుటకాని, ఒకదానితో ఇంకొకటి పరస్పర సంబంధము లేకుండ యుండుటకు వీలున్నదని తలంచుటకాని పొరబాటు. ఉదాహరణకు: కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు ప్రభుత్వ అధికారమును కలిగియున్నది. ఆ పార్టీ ప్రజాహితము ననుసరించి ప్రజోపయోగముకొరకు ఏదైన విధానము ననుసరించుటకు నిశ్చయించిన, ఆ విధానము ఆచరణయోగ్యమా కాదా? అది ప్రజాశ్రేయమును పెంపొందించునా లేదా? దానిలోని సాధకబాధకము లేమి? అను ప్రశ్నలకు జవాబు పరిపాలన సాగించు ఉద్యోగులు సేకరించి, సంపుటీకరించు అంకెలు, ఇన్‌ఫర్మేషన్, వీటిపై ఆధారపడియుండును. ఈ పని జాగ్రత్తగను, బాధ్యత నెరింగియు, ప్రభుత్వోద్యోగులు చేసిన, వాటి పునాదిపై నిర్ణయింపబడిన ఏవిధానమైనను జయప్రదమగుటకు వీలుండును. దానిని ప్రస్తుత ఉన్నతోద్యోగములలో నున్న అధికారులు నిర్వర్తించుచున్నారా యను ప్రశ్నకు జవాబుగా వారట్లు చేయుట లేదనియే అంగీకరింపవలసియుండును. అధికాహారోత్పత్తికి సంబంధించిన కొన్ని విషయములు గమనించిన ఈ అభిప్రాయములోని నిజము విదితమగును. మద్రాస్ రాష్ట్రములో ఆహారకొరత ఎంతయుండునను వివాదములో ప్రభుత్వ లెక్కలప్రకారము ౧౦ లక్షల కొరతయని తేలగా, మరికొంతమంది వేసిన అంచనాలవలన అది ౩౦ లక్షల టన్నులవరకు ఉండునని తేలుచున్నది. నిజముగా ఈ రాష్ట్రములో సగటున ఆహారకొరత ఎంతయో ముందుగా తేలినకాని దానిని తగ్గించుట కేయే పద్ధతుల నవలంబింపవలెనో, కేంద్రప్రభుత్వమువారు ఎంత ఆహారము రాష్ట్రమునకు కేటాయించవలెనో

అను సమస్యలను గురించి తగిన నిర్ణయములకు వచ్చుట కష్టము. పరిపాలనాధికారులు తమ లెక్కలలో చాల ఎక్కువగకాని, చాల తక్కువగకాని కొరతను చూపించిన ఆహారసమస్యాపరిష్కారమునకు తగు దర్య తీసుకొనుట కష్టమగుటయు ప్రజలలో ప్రభుత్వముపై అశాంతి పెరుగుటయు జరుగును. ఈ సంగతి ప్రస్తుతము జరుగుచున్న ఆహారసమస్యాచరిత్ర చూచిన స్పష్టమగును.

ఏ దేశము కాని దానికి తగిన ప్రభుత్వమును మాత్రమే కల్గియుండును. అను రాజకీయ సామెత ఇంగ్లీషులో కలదు. అదేవిధముగ ఏ ప్రజలైనను వారికి తగిన పరిపాలనా యంత్రము మాత్రమే కల్గియుందురనుట కూడ నిజము. ఏ దేశములోనైన పరిపాలనా విధానము లోపభూయిష్టమయిన, ప్రభుత్వాధికారులు ప్రజాహితపరులు కాక స్వలాభాపేక్షచే ప్రరేపింపబడినవారైన, పరిపాలనవలన ప్రజలకు సౌఖ్యము లేక కష్టములే కలుగుచున్న-వీటికన్నిటికి మూలకారణములు ఆ దేశములో ప్రజాభిప్రాయము బలముగ లేకపోవుటయు, ప్రజాసామాన్యములో రాజకీయ విజ్ఞానము తక్కువగ నుండుటయు, పరిపాలనాయంత్రమును అదుపులో నుంచవలసిన రాజకీయపక్షములు అవినీతితో ప్రవర్తించుటయునై యుండును. ప్రస్తుతము మన దేశమందు ఈలోపములన్నియు ప్రబలియున్నవనుటకు సందేహము లేదు. ప్రజాభిప్రాయము బలముగ లేకపోవుటవలన, ప్రజలు తమతమ హక్కులను గురించి తమ బాధ్యతలను గురించి ఆలోచించకపోవుటయు, కాంగ్రెస్ పార్టీవారిలోనే చాలవరకు అవినీతి, లంచగొండితనము, అధికారవాంఛ ప్రబలి, ప్రజాసేవామాత్రమును క్రమేణ వారు మరచుటయు మనము చూచుచున్నాము. ఇట్టిలోపములు మన రాజకీయ జీవితము నావరించుకొని యున్నంత కాలము పరిపాలనా సౌష్ఠవము పెంపొందుట కవకాశములుండవు. కంచెయే చేను మేసిన చేయకలిగిన దేమి! యనుసామెత కాంగ్రెస్ పక్షములపట్ల సార్థకమగుట శోచనీయము. ప్రజాభిప్రాయముపై, ప్రజల బలముపై ఆధారపడి, నైతిక ప్రవృత్తి కలిగిన రాజకీయ కక్షలు ఏర్పడి, ఒక్క పక్షము ప్రభుత్వపక్షము, మరొకటి లేక మరికొన్ని ప్రతి కక్షపక్షములుగా నుండిన, పరిపాలనా పద్ధతిలో ఏర్పడిన లోపములు అప్పటికప్పుడు బయల్పడుటకు అవకాశము లేర్పడును. ప్రతికక్షపక్షములు తమ ఆధ్వర్యము క్రింద జరుగుచున్న లోపములను ప్రజలకు ఎత్తిచూపువను భయముచున్న, ప్రభుత్వపక్షము అతి జాగరూకతతో, శ్రద్ధతో పరిపాలన కొనసాగించుటకు ప్రయత్నించును. ఇంగ్లండువంటి ప్రజాస్వామ్య దేశమందున్న ఇట్టిపరిస్థితులు మన దేశమందేర్పడుటకు కొంతకాలము పట్టును. కాని ఈలోపుగ ఇంతవరకు ప్రజాహితముకొరకై పాటుబడిన కాంగ్రెస్ పక్షముపై ఒక గొప్ప ప్రత్యేక, బాధ్యత మోపబడియున్నది. ఆ సంస్థయందలి లోపములను నిర్మూలించి, అవినీతి, స్వలాభాపేక్ష, స్వలాభముకొరకు పెనుగులాడుట మొదలగునవి కాంగ్రెసుపక్షము వారి మనస్సుల నుండి పెరికివేయబడిన, కాంగ్రెస్ ప్రభుత్వములు దేశస్వాతంత్ర్యము కొరకై కాంగ్రెస్ సంస్థ చేసిన సేవకంటె ఎక్కువ సేవను చేసినవగును. పండిత నెహ్రూ మొదలగు కాంగ్రెస్ నాయకులు, మన ప్రభుత్వాధికారులను వారు చేయుచుంచిపనులకు వారిని పొగడుటలో తప్పేమియు లేదు. కాని ఈ పొగడ్తలో వారు చేయుచున్న తప్పులను వారిలో కొందరియందైనను ప్రబలియున్న అధికారమదాహంకారమును ఖండించకపోయిన, మన పరిపాలనాయంత్రములోని తప్పులెక్కువయై చివరకు దానివలన ప్రభుత్వముయొక్క మంచిపేరు చెడిపోవుటయు జరుగును. ప్రభుత్వాధికారులకు వారి కార్యనిర్వహణమందు కొంత స్వేచ్ఛ, వ్యక్తిత్వము చూపుట కవకాశములు ఇచ్చుట అవసరమే; కాని ఎంతవరకు అట్టి స్వేచ్ఛ నీయవచ్చునో అంతవరకే కాక ఎక్కువ నిచ్చిన ఇప్పుడు మన దేశములోని పరిస్థితులు విషమించు ననుటకు ఎన్నెని నిదర్శనములు కలవు. ఈ సందర్భములో జ్ఞాపకముంచుకోవలసిన ఇంకొక విషయ మేమన ప్రభుత్వోద్యోగీయులు తమ పనిని జనసమ్మతముగను, న్యాయముగను చేయుటకై రాజకీయపక్షములకు చెందినవారు వారిని పరిపాలనావిషయములలో నిర్బంధము చేయకుండుట. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వములు ఏర్పాటైన తరువాత ప్రతిష్ఠమందును కాంగ్రెస్ పక్షమువారు ప్రభుత్వోద్యోగీయుల పనులలో కలుగచేసుకొనుట ఎక్కువయైనమాట నిజమే. శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ ప్రధానమంత్రిగానుండగా కాంగ్రెస్ పక్ష శాసనసభ్యులకు పరిపాలనాధికారుల పనులలో అనవ

పర లోక్యము కలుగచేసుకోరాదని చేసిన హెచ్చరిక ఇందుకు తార్కాణము.

మనదేశము ఇప్పుడు ప్రజాస్వామ్య ప్రభుత్వ విధాన సౌధము నెక్కుటకు మొదటిమెట్టులోనున్నది. బ్రిటిష్‌వారు మనకు వదలిన పరిపాలనాయంత్రము ఇంతవరకు సరిగానే పనిచేసినప్పటికిని, ఆ సౌధమును ఎక్కుటలో అది ఉపయోగకరము కానేరదు. ఇక ముందు ప్రభుత్వోద్యోగులుగా చేరువారు ప్రజా ప్రభుత్వముయొక్క మూలసూత్రములను అవగాహన చేసుకొని ప్రజాహిత కార్యములలో ఆరితేరినవారై యుండవలసియున్నది. ఇంతవరకు ప్రభుత్వ ఆదర్శములలో ప్రజలను సరియైన కట్టుదిట్టములలో నుంచుట, అల్లరుల నణచుట, ఇతర పోలీసు కార్యములు మాత్రమే ముఖ్యముగ నుండెడివి. ఇటుపైన అట్లు కాక ప్రజాసేవ, ప్రజాహిత కార్యములు, ప్రజల ఆర్థిక, మానసిక, నైతిక జీవితములను పెంపొందించు విధానములు, ఇవిమాత్రమే ప్రభుత్వ విధానములో ప్రధాన స్థానము నాక్రమించవలసియుండును. మన రాజ్యాంగ చట్టము యొక్క లక్ష్యము "ప్రజాహితరాజ్య విధానము" నేర్పరుచుట యే యను విషయము పరిపాలనాధికారులు నిరంతరము జ్ఞాపకముంచుకోవలయును. అదియును కాక, ముందు ముందు, ప్రభుత్వరూపమే మార్పుచెంది, ప్రజోపకరములగు వివిధసంస్థలు, పరిశ్రమల, ప్రభుత్వయాజమాన్యము క్రిందనే నడుపబడుటకు ఏర్పాట్లు చేయబడవలసి యుండును. ఈ విధానము జయప్రదముగ ఆచరణయందుంచుటకు, నూతనోద్దేశ్యముల, నూతనదృక్పథము, నూతనోత్సాహము కల్గినట్టివారు ప్రభుత్వ యంత్రము నడుపుటకు కావలసియుందురు. ఈ లక్ష్యము నుందిడుకొని మన విద్యావిధానములో కూడ అవసరమగు మార్పులు చేయవలసి యుండును. ఈ కారణములన్నింటిని బట్టి ప్రజాస్వామ్యప్రభుత్వములో పరిపాలనా సౌష్ఠవము, ఎంతముఖ్యమైన విషయమో గ్రహింపనగును. ఈ సౌష్ఠవమును పెంపొందించుటకు దేశములో ప్రతివారును ప్రయత్నించవలసి యున్నది. ఇకముందు ప్రభుత్వోద్యోగస్థుల నిర్ణయమునకు ఏర్పాటు చేయబడబోవు నిబంధనలలో నూతన పరిస్థితులలో, నూతనసిద్ధాంతముల ననుసరించి పనిచేయగలుగువారినే నియమించుటకు వీలగునట్లు మార్పు చేయవలసిన ఆవశ్యకత ఎంతేని కలదు. పార్లమెంటరీ విధానము క్రింద ఏ రాజకీయ పక్షము ప్రభుత్వస్థానముల నాక్రమించినను, పరిపాలనాయంత్రము బలమైనదియు, ప్రజాహితమే ప్రధానముగ పరిగణించునట్టిదియు, అయిన దేశక్షేమమున కెట్టి భంగము వాటిల్లదు. ఇండియా దేశపు భావి అభివృద్ధి మంచిప్రభుత్వవిధానములపై ఎంత ఆధారపడియున్నదో, మంచి పరిపాలనావిధానముపై కూడ అంత ఆధారపడియున్నది.



కొక్కొండ వేంకటరత్నం పంతులు

శ్రీ నిడుదవోలు వెంకటరావు

(ఏప్రిల్ సంచిక తరువాయి)

రసికజన శిరశ్చాలనోత్పాదకంబై, యీ పదవిన్యాసంబుల వారసోల్లసిత మృదుచాతురీధురీణంబు నగు సంభాషణంబుల, మధ్యనాయిక కైవసి సాను రాగవిమోహకారిణియై యీకృతి వలింగెను.

—పురుషార్థ ప్రదాయిని. (౧౮౭౨)
బందరు

భాషాంతరీకరణము సంస్కృతగ్రంథమున నుండు నలంకారాదికము లేవియును మాఱకుండగ జేయబడినది...అంగుండు వస్తువు శ్రీకృష్ణవిజయము గాన దాని నందఱును తెప్పించికొని చదివి యానందింతెదరని నమ్ముచున్నాము.

—సకల విద్యాభివర్ధని (౧౮౭౨)
విశాఖపట్టణము.

ఈ ప్రతిని శ్రీ మహామహోపాధ్యాయ పరవస్తు వేంకటరంగాచార్యులవారి సంపాదకత్వమున వెలువడుచుండెడిది.

సీ॥ శ్రీకృష్ణదేవుని క్షితిపుత్ర విజయంబు
వ్యాయోగలక్షణ వాక్యసరణి
సమ్మతిమ్మగ ధర్మసత్కవి రొనరించె
నన్నాటకము దెల్గునందు నిపుడు
ఘనుడు కొక్కొండ వేంకటరత్నకవిపతి
గద్యపద్యంబుల హృద్యముగను
బొనరించె నీకృతి యనుపమ లక్షణ
సమ్మతింబగు నని నెమ్మితోడ
గీ॥ నార్యులెల్లను గైకొందు రనుచు తడక
మళ్ల వెంకటకృష్ణాఖ్య మహిని వలయు
పండితుడు మెచ్చె చాతుర్యపటిమలందు
నెంచు విఖ్యాతి జెన్నొందు నీ చరిత్ర—

1. వీరే తెలుగున గుంటూరి నాటక సమాజము వారికొఱకు, "ద్రౌపదీ వస్త్రాపహరణము" అను మొదటి స్వతంత్ర నాటకము రచియించినారు. ఇది క్రీ. శ. ౧౮౭౮ లో రచితమైనది. దీని వనుక నెనిమిదేండ్లకు క్రీ. శ. ౧౮౮౬ లో వెలువడినది ఆంధ్ర నాటక పితామహ ధర్మవరము రామకృష్ణమాచార్యుల వారి "చిత్రనళీయము". మొదటి దాని నెవ్వ రెఱుంగరు గాని రెండవది జగద్విఖ్యాతమైనది.

A great Hindu Astronomer & Pandit Triplicane, Madras.

తాము పసదనంబుగం బంపిన నరకాసురవిజయ వ్యాయోగము నంది యుచ్ఛేదంబు గనుగొన్న చంద్రాపీడుడుంబోలె బ్రహ్మానందస్వాంతుడనైతి. మఱియు సద్దాని జదివి "అవిదితగుణాపి సత్కవిభణితిః కర్ణేషు వమతి మధురధారాం" అనెడు సుబంధుకవివర విరచితోక్తికు దార్కాణముగా నుంచికొంటిని.—*T. B. Perumalla Sreenivasacharyulu Garu. Telugu Pandit, Tilla School - Cuddapah*

But the most remarkable literary effort of our poet is his faithful metrical translation of a Sanskrii Drama by Dharmasuri Kavi known under the title of Narkasura Vijaya Vyayogamu. This gives begining to new epoch in the era of Telugu Literature in as much as our author'i work is the first noteworthy dramatic poem in the Telugu Language. Our Poet has beeu deservedly styled by not a few leading literati of the present day the founder of the Telugu Drama.—R. Siva-sankara Pandya Notes to Vigraha tantram
(౧౮౭౨)

అధునాతన వాఙ్మయ చరిత్రలలో, నీ నాటక ప్రాథమికత గుర్తింపబడకుండుటచే వింతగా వ్రాసితిని. గద్య పద్యరూపముగ నాంధ్రీకరణ మొనరింపబడిన నాటక వాఙ్మయమున కిది నాంది. ఇది రెండుమూడు తడవలు మదరాసు విశ్వవిద్యాలయమున పఠనీయ గ్రంథముగ నున్నది. దీనికి నొకతూరి ప్రసిద్ధ పండితులు కీ. శే. దండిగుంట సూర్యనారాయణ శాస్త్రులవారును, రెండవతూరి 1కీ. శే. కొండుభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రులవారును వ్యాఖ్యలు రచియించియున్నారు. ఇదితిరిగి నేడువావిళ్ల వారిచే ముద్రితమైనది

ఆంధ్రభాషాసంజీవనిపత్రికాస్థాపనము

ఈ నాటక రచన కైన యనువెంటనే పంతుల వారి శాశ్వత యశస్సుకు కారణమైన యాంధ్రభాషా సంజీవని పత్రిక స్థాపితమైనది. ఈపత్రికా స్థాపనము క్రీ. శ. ౧౮౭౧ లో నగుటచేతను, ప్రాచీనాంధ్ర వార్తా పత్రికలలో నిది ప్రసిద్ధమగుటచేతను, నంతకుముందు వెలసిన తెనుగు పత్రికల వృత్తాంతమునుగూడ తెలిసి కొనుట యావశ్యకము. మఱియు నిందువలన నద్యతనాంధ్రవాఙ్మయ చరిత్రమున, పత్రికావాఙ్మయ విశిష్టత తేటపడును.

ఈ పత్రికాస్థాపన యొకవిధముగ దైవికమని చెప్పవొప్పును. హిందూ ప్రొప్రయిటరీ పాఠశాలలో పంతులు గారు తెనుగుపండితులుగా నున్నపుడే, వారు క్రైస్తవులచే నడుపబడు 'స్వదేశజన ప్రసిద్ధాభిప్రాయిని (*Native Public Opinion*) అను నాంగ్లేయపత్రికలో తెనుగుశాఖాపత్రికకు సంపాదకులుగ నుండెడివారు. ఆ తెనుగు పత్రిక, యాంగ్లేయ భాషాపత్రిక కనుబంధమేగాని వేఱుగాదు. ఇది యొక యేడాది జరుగగా ౧౮౭౧ నవంబరు నెలలో నా యనుబంధమును పత్రికవారు నిలిపివేసిరి. పంతులు గారి కా పత్రికతో సంబంధము వదలిపోయెను.

ఆ కాలమున చెన్నపురిలో తెనుగువారిచేత నడుపబడి తెనుగువారి సంపాదకత్వమున వెలువడు పత్రికలే లేవు. అట్టి పత్రికలలో 'ఆంధ్రభాషా సంజీవని' మొదటిదిగాన నంతకుముందున్న తెనుగు పత్రికల చరిత్ర కొంత తెలుపుచున్నాడను—

పత్రికలు వర్ధిల్లుటకు ముద్రాక్షరశాలలు ముఖ్యము. తెనుగున మొదట యచ్చు క్రీ. శ. ౧౭౪౬ లో ప్రారంభమైనను, నది మన రాజధానిలో క్రీ. శ. ౧౮౦౨ వ సంవత్సరమున నెలకొన్నది. అది యాంగ్లేయ ప్రభుత్వమువారిచే పోర్టుసెంటుజార్జి కళాశాల నిమిత్తము. *College Press* అను పేర వెలసినది. ఆ కాలమున తెలుగున వెలువడినది యొక్క ఫోర్టు సెంటుకోట రాజకీయవృత్తాంతిని (*Fort St. George gezette*) మాత్రమే. క్రీ. శ. ౧౮౩౫ వఱకు ప్రత్యేకముగ తెలుగు పత్రికలు వెలువడలేదు. క్రీ. శ. ౧౮౩౫ ప్రాంతమున క్రైస్తవమతప్రచారకుల మూలమున వెలువడినది.

సత్యదూత క్రీ. శ. (౧౮౩౫)

ఇది యాంగ్లేయభాషలోను, తెనుగు తమిళములలోను వెలువడుచుండెడిది. ఇందు కేవలము క్రైస్తవమతవ్యాప్తి కనుకూలములగు విషయములే, వారికి గ్రాహ్యమగు భాషలో వ్రాయబడుచుండెడివి. ఇది బళ్లారి క్రైస్తవ సంఘమువారి యాజమాన్యమున ప్రకటితమగుచుండెడిది. ఇందలి భాష వ్యావహారికము.

'వృత్తాంతిని' క్రీ. శ. ౧౮౪౦

ఇది శుద్ధమగు గ్రాంధికభాషలో వెలువడుచుండెడిది. దీనినుండి యొకభాగము 'గద్య చింతామణి'లో నుదాహృతమైనది. దీనివెనుక వెలువడిన వర్తమానతరంగిణివలన, నీ పత్రిక యుదంతము తెలిసినది.

వర్తమాన తరంగిణీ (౧౮౪౨-౧౮౫౦)

ప్రాచీనాంధ్ర వార్తాపత్రికలలో నిది ప్రసిద్ధమైనది. ఇందు, ప్రజాసామాన్యమునకు నందుబాటులో నుండు సరళశైలితో ననేకవిధములగు వార్తలు విశేషములు ప్రకటితములగుచుండెడివి. బ్రౌనుదొరవారు తమ జాబులలోను, నిఘంటువు[1] లోను నీ పత్రికను నుదాహరించియున్నారు. "గిన్నికాసు" శబ్దమును గూర్చి వ్రాయుచు—

A gold Coin worth Rs 17-8-0 (Five pogodas) see వర్తమాన తరంగిణీ *news paper of 4 th Junuary 1949 for a list of Coins.*

౧౮౪౨ - ఆగస్టు - ౪ తేది - వర్తమాన తరంగిణి - (౧౮౪౨-జూలై - ౨౮ తేదీ)

తెనుగు ముద్రితమైన పుస్తకములు వెలలు.

టీకామరము	రు	౨- ౭-౦
మూలం అమరం	రు	౧- ౮-౦
మనుచరిత్ర మూలము	రు	౨- ౦-౦
ఆదిపర్వం	రు	౮- ౦-౧
వసుచరిత్ర టీకతో ౪ గో ఆశ్వాసము పర్యంతం తయారుగావున్నది. మిగిలిన రెండు ఆశ్వాసములున్ను పూర్తి కాగానే యిప్పించబడ మవును.		౧౦- ౦-౦
కుచేలోపాఖ్యానము	రు	౧- ౮-౦
వేమన పద్యములు ౭ భాగములు	రు	౨- ౦-౦
భర్తృహరిః సంస్కృతము తెనుగు భాషలో ౩ భాగములు		౧- ౦-౦
ఆంధ్రనామ సంగ్రహం టీకతో		౧- ౦-౦
హరిశ్చంద్రనలోపాఖ్యానము యక్షగానము - గరుడాచలము		౪- ౦-౦
రుక్మిణీ కల్యాణము		౦- ౫-౦
ప్రహ్లాద చరిత్ర		౧- ౪-౦

---

1. బ్రౌన్యమిశ్రాంధ్ర నిఘంటువు. పుట. 25. (1854)

భగవద్గీతలు	౧- ౮-౨
బాలరామాయణం అర్థముతో	౦-౧౪-౦
బాలశిక్ష	౦-౧౪-౦
భజగోవింద శ్లోకములు అర్థముతో	౦- ౯-౦
కవిజన రంజనం	౦-౧౨-౦
శుకరంభా సంవాదము రంభా రావణ సంవాదం	౦-౧౨-౦
గజేంద్రమోక్షం	౦- ౮-౦
నరసింహ శతకం	౦-౧౨-౦
రామతారక శతకం	౦-౧౨-౦
కాళహస్తి శతకం	౦- ౮-౦
కలువాయ శతకం	౦- ౮-౦
కాంతాలలామ శతకం	౦- ౮-౦
లావణ్య శతకం	౦- ౮-౦
సిద్ధరామ శతకం	౦- ౮-౦
భక్తరకర వేల్పు శతకం	౦- ౬-౦
చమత్కార శతకం	౦- ౬-౦
దాశరథీ శతకం	౦- ౫-౦
సుమతీ శతకమున్ను ఛందస్సున్ను	౦- ౪-౦
భాస్కర శతకం	౦- ౪-౦
జానకీపతి శతకం	౦- ౫-౦
వీరయోగీంద్ర శతకం	౦-౧౨-౦
గురుమూర్తి శాస్త్రుల్లవారుచేసిన వ్యాకరణం	౨- ౮-౦
పంచతంత్ర కథలు	౩- ౮-౦
ప్రశ్నోత్తరాంధ్ర వ్యాకరణం	౦-౧౦-౦
వేణుగోపాల శతకం	
హంసవింశతి వచనకావ్యం	
నలచరిత్ర ద్విపద	

ఇందుండి యొక జాబును నీ సంవత్సరాది సంచికలో ప్రకటించి యున్నాను. వీనినిబట్టి యీ పత్రిక విశిష్టత యూహింప వచ్చును. ౧౮౪౨ జూన్ తే ౨౮ ది నాటి కొన్ని గ్రంథములు తెలుగులో ముద్రితమైన దియు నీ పై పత్రికనుండి తెలుసుకొనదగును.

సంవాద కౌముది ౧౮౯౨

సంవాద కౌముది యను నీ పత్రిక తమ కాలమున వెలయుచున్నట్లు బ్రౌణ్యనిఘంటువున (పుట. ౨౯౪) కౌముదిశబ్దముక్రింద యిట్లు వ్రాయబడినది. కౌముది. *Moon light illustration* ఆంధ్ర కౌముది. *Illustrations of Telugu ; The name of a grammatical work* సంవాద కౌముది. *The mirror of Reparte, the name vf a newspaper* ఇది కొంతకాలమే నడచినది.

దినవర్తమాని ౧౮౫౧-౧౮౫౮

దినవర్తమాని యను పేరున ప్రతిది నము జరిగి వృత్తాంతములను వారము దినముల కొకపర్యాయము వెలువడుచుండినది. ఇది క్రైస్తవులది. భాష వ్యావహారికము.

హితవాది ౧౮౫౨-౧౮౫౭

ఈ పత్రికయు క్రైస్తవుల యాజమాన్యమున వెలువడుచుండెను. భాష సులభగ్రాంథికము. ఇది రెండేండ్లు నడచి యస్తమించెను.

పై పత్రిక లన్నియు చెన్నపురమునుండియే వెలువడుచుండెను. దానికి కారణము తక్కిన ప్రాంతములందు పత్రికలు వెలువడుటకు ముద్రణాది సౌకర్యములు తక్కువ. మఱియు వార్తలు విశేషములు రాజధాని కేంద్రస్థానములో తెలిసిన ట్లితర ప్రదేశములలో తెలియుట దుర్ఘటము. అయినను రాయలసీమలో బళ్ళారిమండలములలో క్రైస్తవులు తొలుత తెలుగు పత్రిక ప్రారంభించిరి. దాని పేరు

శ్రీ యక్షిణి ౧౮౫౩-౧౮౫౭

ఈపత్రిక, డెమ్మీసైజున వెలువడుచుండెడిది. భాష గ్రాంథికము. కేవలము ద్రవిడదేశస్థుడయ్యు, అరవము మాతృభాషగా గలవాడయ్యు, నాంధ్రభాషలో విద్వత్కవి యని పేరొందిన త్యాగరాజ మొదలి* యీ పత్రికలో రచనలు వెలయించినాడు. దీనికి ప్రత్యేకముగ శ్రీ యక్షిణీ ముద్రాక్షరశాల యొకటి యేర్పడినది. ఈ పత్రికను వీరేశలింగము పంతులుగారు పేర్కొన్నారు.

(చూడుడు. విగ్రహతంత్రవిమర్శనము. ౯ వ సంపుటము)

సుజన రంజని :

౧౮౬౪-౧౮౬౭.

ఇది ప్రాచీనాంధ్ర వార్తాపత్రికలలో ప్రశస్తమైనది. ప్రఖ్యాత పండితుడు పరవస్తు చిన్నయసూరి రచనము లిందు కొన్ని ప్రకటితములైనవి - ఇది విద్యావిషయకమైనది. ఆంగ్లేయభాషలో నా కాలమున, విద్వాంసులకు విద్యార్థులకు కల్పతరువుగా నుండిన, *The Journal of Education* వంటిది. ఇది ౧౮౬౭ లో నస్తమించినది.

---

* ఈ త్యాగరాజమొదలి సంపూర్ణజీవితము ఆంధ్రపత్రిక 1944-45 సంవత్సరాది సంచికలో ప్రకటితమైనది.

తత్త్వబోధిని[1] : ౧౮౬౪ - ౧౮౭౦

ఇది వేదసమాజమువారిచే ప్రకటితమగుచుండెడిది - ఈ వేదసమాజమే నేటి బ్రహ్మసమాజము - ఈ పత్రికయందలి వ్యాసములనే వీరేశలింగముగారు చదివి, తమ యభిప్రాయములు విశాలము గావించుకొనినారు. పై సుజనరంజనిపత్రికగూర్చియు, క్రీ. శ. ౧౮౭౦ ప్రాంత్యమున తెనుగు పత్రికలులేని విషయముగూర్చియు, తత్త్వబోధిని ౧౮౬౯ ఏప్రియలు నెలలో నేమి వ్రాసినదో చూడుడు.

"[2]దినవర్తమాని యొక్కటితప్ప నాంధ్రమందు వేఱొక పత్రికయు లేదు. శ్రీయక్షిణి, హితవాది యను పత్రికలు రెండుండెను కాని యవి చాల నవియు నస్తమించినట్లు కానంబడియెడి — ఈ మూడు పత్రికలును సుజనరంజనికి సమానములు కానేరవు. దీని విశేషప్రయోజనము నా పత్రిక జూచువారికెల్ల తెల్లంబుగనుక నిట దానింబట్టి వక్కాణించుట యావశ్యకంబుగాదు. ఇది యీలాగు నిలిచిపోవుట త్రిలింగదేశస్థుల దౌర్భాగ్యముగాని వేఱొండుగాదు. ఇటువంటి పత్రికను మరల నే పుణ్యాత్ముడేని తల యెత్తిరిచ్చి లోకులు హర్షమొందనుద్ధరించిన వారి కీర్తి యాచంద్రతారార్కంబై వెలయును."

శ్రీయక్షిణి, బళ్ళారిలో వెలువడినట్లే, గోదావరీమండలమున ధవళేశ్వరమున క్రీ. శ. ౧౮౬౯ ప్రాంతములో రివరెండు బౌల్గ దొరవారివలన "గోదావరీమండల విద్యాప్రబోధిని[3]" అను పత్రిక వెలువడి రెండు నెలలవెనక నస్తమించినది.

౧౮౬౩ లో చెన్నపురిలో పత్రికలు

మ. జనులెన్నం దినవర్తమానియును, బో
ర్డ్నంటార్థి గెజెట్టి గీం
టన మిష్నరియు నాగమెచ్చనగు న
చ్చాఫీసులా యింగిలీ
షు - నృపన్యస్తము లప్పకేంద్రికతనుం
జూపెంగ నేతెంచు మా
త్రుని కాయంబున కూన్చు నా వసుధభూ
రి శ్రీ దనర్చుం బురిన్.

చెన్నపురీ విలాసము అంతరాళపద్ధతి 7 వ పద్యము.

౧౮౬౩ లో చెన్నపురిలో ముద్రాక్షరశాలలు

విద్యానిలయ మాది విద్యానిలయము క
ళానిధి జ్యోతిష్కళానిధియును
శారదా నిలయంబు జ్ఞానసూర్యోదయం
బునల పూర్వాలోకనమును సరస్వ
తీ నిలయంబు నాది సరస్వతీ నిల
యంబు వివేక రత్నాకరంబు
నన వివేకాదర్శమున వర్తమాన త
రంగిణియు ననంగ రమణఁజెందు
నందు హిందూప్రకస్త ముద్రాక్షరాల
యము లశేషమనీషి జనాభినంద్య
మానవిభవాన్వితంబులై మాననీయ
శారదాటంక శాలికా చారుకేళి.

పైన వివరించినదానినిబట్టి, చెన్నపురిలో ౧౮౬౮-౭౦ ప్రాంతములలో తెనుగువారిచే నడుపబడిన తెనుగుపత్రిక యొకటియు లేదనుట తెల్లము - ఈ పరిస్థితులను గమనించి వేంకటరత్నము పంతులుగారు - చెన్నపురిలో తెలుగువారి కీర్తి పతాకగా "ఆంధ్రభాషాసంజీవని" యను మాసపత్రికను ప్రారంభించిరి. దీనిని పంతులుగారు 'కలశపాకము విజయరాఘవనాయకుడు', అను వదాన్యుని సహాయమువలన స్థాపించితిమని తమ బిల్వేశ్వరశతకములో నిట్లు వ్రాసియున్నారు.

మ. ధరణిన్ సజ్జనులెల్ల మెచ్చ నవవ
ద్యంబౌ ప్రజోత్పత్తి వ
త్సరమందు న్విజయాది రాఘవ కృపన్
సంజీవనీనామ వి
స్ఫురితం బేనిడ మాసపత్రిక యదిం
పుంబెంచి పంపెండు వ
త్సరముల్మించగ వంతరించె జగదీ
శా! బిల్వనాధేశ్వరా!

మొదటి పత్రిక ౧౮౭౧ లోదిని వెలువడినది. అప్పటికి స్వంత ముద్రాక్షరశాల లేకపోవుటచే, శ్రీ క. పుష్పరథ శ్రేష్టిగారి కళారత్నాకర ముద్రాక్షరశాలలో నిది ముద్రితమగుచు ప్రతి పూర్ణిమ సాయంతనమున ప్రకటితమగుచుండెడిది.

ఇందలి విశేషములు—

౧. రచనయంతయు గ్రాంథికముగ నుండుట.

౨. ఆంగ్లేయభాషాపదములకు పారిభాషికపదములు కల్పించుట.

3. సాహిత్య విషయములేగాక, సాంఘిక రాజకీయ విషయములు ప్రకటితము లగుట.

౪. గ్రంథ సమీక్షలు సేయుట.

1. ఈ పత్రిక మూడవ సంపుటము (1867-68) నాటిది - ఆంధ్రపత్రికాధ్యక్షులు శ్రీ శివలెంక శంభుప్రసాదుగారివద్ద గలదు.

2. ఇది క్రీ. శ. 1863 లో వెలయుచునట్లు, ఆ కాలమునసే మతుకుమల్లి నృసింహ విద్వత్కవి రచించిన చెన్నపురీ విలాసమునుబట్టి తెలియుచున్నది.

3. విగ్రహతంత్రవిమర్శనము - వీరేశలింగము పంతులుగారు.

౫. విశేషములు హెచ్చుగ నున్న యనుబంధములు ప్రకటించుట.

ఈ పత్రికయందలి రచనావిధానము ప్రాచీన పద్ధతి ననుసరించినను, పత్రికాప్రచురణ నవీనముగుట చేతను, పత్రికాధిపతి ప్రసిద్ధ పండితుడగుట చేతను, ప్రకటితమైన కొలదికాలమునకే, ప్రాచీనపండితులను, పట్టభద్రులైన నవీన విద్వాంసులను విశేషముగ నాకర్షించినది. ఈ పత్రికపై నాకాలపు కవిపండితుల యొక్కయు, పత్రికలయొక్కయు, అభిప్రాయములను చూచిన నీ విషయము స్పష్టమగును.

వీరేశలింగము పంతులుగారితో పరిచయము

వేంకటరత్నము పంతులుగారికి వీరేశలింగము గారికి మొదట పరిచయము గలిగించిన దీ పత్రిక యని చెప్పనొప్పును. ఈ పత్రికను చూచి, వీరేశలింగము పంతులుగారు వ్రాసిన యీ క్రింది యుత్తరము చదివిన, వారెట్టి గద్యశైలిని తొలుత నవలంబించి యుండిరో తెలియగలదు. ఆనాడు వీరేశలింగము పంతులుగారు, రాజమహేంద్రవరము కళాశాలలో సహోపాధ్యాయులుగా నుండెడివారు—

'మీ యసమాన పత్రికారత్నము కరమ్మును నా కరమ్ము నలంకరించి ఘనమ్మగు మనమ్ము లేమిడి యొక్కమ్మడి నుడివి కడుంగడు సంతసంబు నొదవించుచున్న యది, అంతకంతె కొక వింత చెన్ను వహించి కొంత గాంచ గన్నులపండువ సేయుచు, తెవిం జొనుప జొనుప తెవులకు మివుల జవులు నించి నింపుసొంపును నినుమడింపుచున్నది. అంతియకాక తన మధురమును జవి జూపి నా నాలుక తుప్పెల్లి దుల్లం జేసినది. వేయేల నలువకు నిలువకు నలవిగాని దాని పోడిమి గొనియాడనీ డు గాసన నావంటివాడా యింక గొండాడంగలవాడు.'

నవనవోన్మేషప్రతిభాశాలియగు వీరేశలింగము పంతులుగారు తరువాత నిట్టి శైలి ప్రజాసామాన్యమున కందుబాటులో నుండదని సులభగ్రాహ్యమైన శైలి నవలంబించి నవ్యయుగవికాసమునకు హేతుభూతులైరి.

గ్రంథవిమర్శనము

ఉదాహరణ వాఙ్మయచరిత్ర

నిడుదవోలు వెంకటరావు. ప్రధానాంధ్రోపన్యాసకులు M. A. ప్రాచ్యపరిశోధన సంస్థ. మదరాసు విశ్వవిద్యాలయము. వెల: ౨-౮-౦.

ఉదాహరణ శాఖ ఆంధ్రవాఙ్మయంలో శతక శాఖ తరవాత పరిగణింప దగినది.

సంస్కృతంలో కూడా ఈ ఉదాహరణశాఖ బయలుదేరింది. సంస్కృతాలంకారికులు ఉదాహరణాలను క్షుద్ర ప్రబంధాలని అన్నారు. క్షుద్ర ప్రబంధాలంటే చిన్న చిన్న కృతులని అర్థం. ప్రతాపరుద్రీయ కర్తఅయిన విద్యానాథుడు దీని లక్షణం ఇలాగ నిర్ణయించాడు:

'యేన కేనాపి తాళేన గద్యపద్య సమన్వితమ్ జయ త్యుపక్రమం మాలినీ ప్రాయ విచిత్రితమ్ తదుదాహరణం నామ విభక్త్యష్టక సంయుతమ్' ఈ లక్షణా న్ననుసరించే సంస్కృతోదాహరణ రచన జరిగింది. శ్రీ వేంకటరావుగారు ఈ గ్రంథంలో ఉదాహరించిన మూడు సంస్కృతోదాహరణాలకు పై లక్షణం సరిపోతున్నది.

అయితే కాళిదాస మహాకవి రఘువంశంలో పేర్కొన్న జయోదాహరణం వేరే మాదిరిది అయి ఉండవచ్చును. బహుశః ఈ జయోదాహరణం ఆయా రాజుల విజయాలు వర్ణించేదయి ఉండవచ్చును. లేకపోతే కాళిదాసకవి ప్రత్యేకంగా దానికి 'జయోదాహరణం' అని వేరే పేరు పెట్టవలసిన అవసరం కనబడదు.

శ్రీ వేంకట రావుగారు ఈ గ్రంథంలో ఆయా సంస్కృతాంధ్ర లక్షణకర్తలు నిర్వచించిన ఉదాహరణ కావ్యలక్షణాలు వ్రాసి, ఆ పిమ్మట అయిదారు ఆంధ్రోదాహరణాలు, సంస్కృతోదాహరణాలు ఇచ్చి వీటినిగూర్చి విపుల విమర్శలు వ్రాశారు.

తెలుగు ఉదాహరణకర్తలు తెలుగు సంప్రదాయాలను అనుసరించి తమ రచనలలో కొన్ని కొత్త మార్పులు తీసుకువచ్చారు. అందుచేతనే సంస్కృతోదాహరణ లక్షణాలు వీటికి అంతగా నప్పడంలేదు.

మొత్తంమీద ఈ సంస్కృతాంధ్రోదాహరణాలన్నీ ఆయాదైవతాలను, రాజులు మొదలైనవారినీ స్తుతించేవిగానే ఉన్నాయి. వీటిలో రాజుల జయాలు ప్రస్తుతించే ఉదాహరణలేవీ లేవు.

కాళిదాసకవి పేర్కొన్న జయోదాహరణాలు ప్రాచీన కాలంలో ప్రసిద్ధంగాఉండి, క్రమంగా అంతరించి ఉండవచ్చును.

శ్రీ వేంకటరావుగారి గ్రంథంలో ఉదాహరించిన సంస్కృతోదాహరణాలలో పాల్కురికి సోమనాథుని సంస్కృతబసవోదాహరణం అత్యుత్తమంగా ఉన్నది.

తెలుగులోని, ఉదాహరణా లన్నింటిలోను, పాల్కురికి సోమనాథుని ఆంధ్ర బసవోదాహరణము, రావిపాటి త్రిపురాంతకుని త్రిపురాంతకోదాహరణము, తాళ్లపాక శ్రీపెద తిరుమలయ్య శ్రీ వెంకటేశ్వరోదాహరణము, ఉత్తమ కవితా ఫణితిలో నడిచాయి.

బసవోదాహరణంలోని తృతీయావిభక్త్యంతమైన ఈ క్రింది 'కళిక' వలన సోమనాథుని భక్త్యావేశపూరితమైన రచనా గాంభీర్యం గ్రహింపవచ్చును.

'వెండియును వేదోక్తవిలసచ్చరిత్రుచే
దండి భవబంధనలతాచయ లవిత్రుచే
విధినిషేధా తీత వినుతైక గణ్యుచే
బుధజన ప్రోద్గీతభువనా గ్రగణ్యుచే
ప్రవిమల శివాచార భవ్యప్రసారిచే
భవిజనపరిత్యాగి భక్తిబండారిచే
శివచిన్మయాపరిచ్ఛిన్న ప్రమోదిచే
పరమార్థ తత్త్వాను భవసుఖాస్వాదిచే'

రావిపాటి త్రిపురాంతకుడు రచించిన గ్రంథాలేవీ ఇంతవరకు సంపూర్ణంగా లభించలేదు. లక్షణకర్తలు అతని గ్రంథాలలోనుండి అక్కడక్కడ కొన్ని శ్లోకాలు మాత్రమే ఉదాహరించారు. సంపూర్ణంగా లభించిన ఈకవిరచన ఈ త్రిపురాంతకోదాహరణం ఒక్కటే. క్రీడాభిరామంలో ఈకవిని గురించి చేసినస్తుతిని బట్టి ఇతడు ౧౪ శతాబ్ది చివరి భాగంలో సుప్రసిద్ధ కవిగా పరిగణింపబడే వాడని నిశ్చయించవచ్చును.

ప్రస్తుతం ఉదాహరణ చరిత్రలో ప్రకటింపబడిన త్రిపురాంతకోదాహరణంకూడా అతని ఉత్తమ కవితకు తార్కాణంగా ఉన్నది.

గభీరార్థ పూరితమైన ఈ క్రింది త్రిపురాంతకో దాహరణ పద్యాన్ని బట్టి ఈకవి ఉత్తమ కవితారీతి గ్రహింప వచ్చును.

"వాచవిలోనుగా నొడలివాకిటులం
  జనిచూపు తీపులం
దోఁచి, శివార్చ నానియతితో
  వెలిమాపక చూడ చేర్చినన్
లోచవిబోలునే చవులు
  లోకముఁజూడని మాపులం సుమా
రాచలవాసునందు త్రిపు
  రాంతకునందు కరంగు చిత్తమా!"

ఉదాహరణ వాఙ్మయ చరిత్రలో ప్రతీ ఉదాహరణానికీ మొదట శ్రీవెంకటరావుగారు ఆయా కవుల కాలాలు సహేతుకంగా నిర్ణయించారు. ఈ గ్రంథంలో ఆయా ఉదాహరణాలకు పూర్వం ఆకాలపు లక్షణకర్తల లక్షణాలుకూడా చేర్చడం వల్ల పాఠకులకు ఉదాహరణ వాఙ్మయస్వభావం చక్కగా అవగాహన చేసుకునే అవకాశం కలిగింది.

శ్రీ వేంకటరావుగారు చిరకాల పరిశోధనానుభవంతో రచించిన ఈ గ్రంథం తెలుగు ఉదాహరణ వాఙ్మయాన్ని గురించి తెలుసుకో గోరేవారికి అత్యంత ముఖ్యమైనది. వీరీ గ్రంథంలో ఉదాహరణ వాఙ్మయానికి సంబంధించిన చారిత్రిక సమస్యలే గాక, భాషాశాస్త్రసమస్యలు గూడా విపులంగా చర్చించారు.

ఇంతవరకు ఈశాఖలో జరిగిన పరిశోధన చాలా స్వల్పం. ఈ గ్రంథంవల్ల ఇప్పుడాలోటు చాలవరకు తీరిపోయింది.

ఆంధ్ర వాఙ్మయచరిత్రలో అభిమానులందరు ఈ అమూల్య గ్రంథంతప్పక పఠించాలి.

ఆ ద ర్శ ం

[వైజ్ఞానిక నవల]

అంతటి నరసింహం. ఎస్. వి. వాణీగ్రంథ మండలి, రాజమహేంద్రవరము. వెల : రెండురూపాయలు.

ఇది. హరిజనసమస్య కథావస్తువుగా తీసుకుని వ్యావహారిక భాషలో రచించిన నవల. ఒక హరిజన కుటుంబం, ఒక రెడ్డికుటుంబం, రెండు బ్రాహ్మణ కుటుంబాలు, వాటికి సంబంధించిన గ్రామీణ సాంఘిక జీవితము, ఒకదానితో ఒకటి అల్లుకుని దీనిలో హరిజన సమస్యాపరిష్కారానికి సహకరిస్తాయి.

ఒక గ్రామంలో కేశవరావు, నారాయణ, అనే అభ్యుదయభావాలు కల యువకులిద్దరు ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఆ గ్రామంలోని విద్యార్థులందరికీ హరిజనసమస్యనుగురించి అభ్యుదయ భావాలు బోధిస్తారు.

ఈ బోధనఫలితంగా ఆ గ్రామంలో వర్ణాంతర వివాహాలు, హరిజనవివాహాలు, వితంతువివాహాలు జరిగి ఆ గ్రామం అంతటా సంఘసంస్కారభావం బాగా వ్యాపిస్తుంది. గ్రామంలోని పెద్దలు మొదట ఈ సంస్కారభావాలపై ముఖ్యం చూపించినా క్రమంగా యువకులతో పాటు ముందడుగు వేస్తారు.

రచయిత ఈ నవలలో గ్రామవాతావరణం వాస్తవికంగా చిత్రించారు. నవల సరళవ్యావహారిక శైలిలో సులభంగా నడిచిపోతుంది. గాని కథాగమనం అక్కడక్కడ కుంటుపడింది.

ఈ నవలలో రచయిత పాత్రపోషణలో శ్రద్ధ వహించలేదు. నవలలోని వ్యక్తులందరు రచయిత తిల పెట్టిన కథాప్రాప్తికోసం తదనుగుణంగా ప్రవర్తిస్తున్నట్టు కనిపిస్తారు.

నవలారచనాశిల్పం పరికిస్తే ఇది రచయిత ప్రథమ ప్రయత్నమైనట్లు కనిపిస్తుంది. దీనిలో హరిజన సమస్య కేవలం సాంఘిక దృక్పథంలో ప్రదర్శింప

బడింది. ఆర్థికదృక్పథంతో ఈ సమస్య పరిశీలించి ఉంటే ఈ నవల ఇంకా ఉన్నతస్థాయి అందుకొని ఉండేది.

దక్షారామము

ఉభయభాషాప్రవీణ, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి. రాజుబుక్ డిపో, రాజమహేంద్రవరము. వెల: ఒకరూపాయి.

ఇది దాక్షారామ భీమేశ్వర ప్రశస్తిపరమైన పద్యకావ్యము. ఈ కావ్యంలో వ్యాసుడు దాక్షారామంలో బ్రహ్మసూత్రాలు రచించడము, అన్నయమంత్రి కృతి స్వీకారము కవి కల్పితాలే. అయినా కవి ఈ ఇతివృత్తాలకు తనకథక, కవితాశక్తుల ద్వారా ప్రాణప్రతిష్ఠ చేశారు.

ఇటీవల, ప్రాచీనకాలంనించీ వస్తూన్న చంపకమాలాది వృత్తాలతో రచింపబడిన కావ్యాలు విశేషంగానే వస్తున్నాయి. అయితే ఈ కావ్యరచయితలలో కథాకథనంలో గాని, వృత్తరచనంలో గాని శక్తివంతులయి ప్రత్యేకంగా పేర్కొనదగిన కవులు చాలా తక్కువగా కనిపిస్తున్నారు.

కాని శ్రీ హనుమచ్ఛాస్త్రిగారు యువకవులలో ప్రత్యేకంగా పేర్కొనవలసిన ఉత్తమకవి. వీరి కావ్యంలో అంతటాను సంస్కృతిమయి స్వచ్ఛమయిన కవిత జాలువారుతున్నది.

వృత్తాలు రచించి మెప్పుపొందడం చాలా కష్టం. ప్రాచీనులయిన మహాకవులనేకులు తమ కావ్యాలలో అత్యుత్తమంగా వృత్తరచన చేసిఉండడంవల్ల నేటి కాలపు యువకవు లెంత శ్రమించినా వృత్తరచనా పద్ధతిలో వారితో తులతూగడమే చాలా కష్టం.

తమరచనలో శ్రీనాథుని కవితాచ్ఛాయ లేమైనా దొరలి ఉండవచ్చునని శ్రీ హనుమచ్ఛాస్త్రి గారే పీఠికలో వ్రాశారు. కాని హనుమచ్ఛాస్త్రిగారి వృత్తరచనలో శక్తివంతమయిన ఒక ప్రత్యేక వ్యక్తిత్వము గోచరిస్తున్నది.

ఈ కావ్యంలో ఏ ఘట్టంలోనించైనా అసంఖ్యాకంగా ఉత్తమోదాహరణలు ఎత్తిచూపవచ్చును. అయినా 'మహర్షి' అనే ఘట్టంలోని యీ క్రిందిఉదాహరణలనుబట్టి వీరి ప్రత్యేక కవితాశక్తి గ్రహింపవచ్చును.

'ఎవరోహో! మునిరాజు శిష్యతతి సే
    వింపంగ నిర్వంకలన్
నవ నీలోత్పల పత్రగాత్రుడును,
    వంద్య బ్రహ్మవర్చస్కుడున్
శివభక్త్యాయిత భూతిభావిత
    తను శ్రీమంతుడున్, వచ్చెడిన్
గవియా నేమొ రసప్రపంచములు
    నా కంపించు నేత్రద్వయిన్'

'నుదిరిన గాంభీర్యముద్రలో, ధర్మజు
    పౌరుషగర్వ సత్త్వములు తోచకు;
మూచినచూపులో, లేచివెలెడు వాసు
    దేవుని రాజనీతిజ్ఞగరిమ;
వంచిన కనుబొమ్మవంపు ఫుక్కిటబట్టు
    పూరిత గాండీవ ధుగ్నశోభ;
కలగిన కడగంటి మరుపులో నిలిచె, పాం
    చాలి వేనలి సోగనీలిరేఖ;
ఎత్తిన శిరస్సు సొగసులో హత్తుకొనెను
రాణసురరాజ మణి యశోవావకళిక;
భావనాభార భరితసుస్వాంతుడీతడు
నడచివచ్చెడి భారతామ్నాయమేమొ!"

ఈ కవివాణి సుసంస్కృతమైనది. ఇంతకుపూర్వం రచించిన కావ్యాలన్నిటికన్నా ఉత్తమోత్తమమైన ఈ నూతనరచనవల్ల ఈయన యువకవుల్లో ప్రత్యేకగౌరవం సంపాదించుకొన్నారు.

ఉత్తమకవితా పరిశీలకులైన విమర్శకులందరికీ ఇది తప్పక పఠింపవలసిన కావ్యము.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు, మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు చేసిన పద్య ప్రశంసలు, శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి 'అభివీక్షణము' ఈ కావ్యానికి సముచితమైన గౌరవం కల్పించేవిగా ఉన్నాయి.

రవీంద్రుని నాటికలు

అనువాదము : గా॥ బెజవాడ గోపాలరెడ్డిగారు. ప్రచురణ త్రివేణీ పబ్లిషర్సు, మచిలీపట్టణము. వెల ౨-౮-౦

ఏ భాషయొక్క ప్రత్యేకతనైనా, ధర్మపరిచి, ఆ భాషలోని జీవాన్నంతనూ, ఉజ్జ్వలంగా ప్రకటింపచేయగల్గింది, ఆ భాషలోని ఉత్తమకవిత్వమే నని, సామాన్యంగా అంగీకరింపబడిన విషయమే. వచనరచనకూ, కవిత్వానికీ, ఈ ప్రత్యేక విభేదము కనబడుతుంది. వచనం ఇతరభాషల, భావాల, పొత్తు కోరుతుంది. కవిత కోరదు. భాష, భావాల ఆశ్రయంమాత్రంతో, వచనం, ఆనందదాయకం కాగలదు. ఆ భాషకు విశిష్టమయిన ఛందఃస్వర సమ్మేళనంతో తప్ప కవిత్వం రససిద్ధి నందుకోదు. భావగాంభీర్యం—వచనరచనలో ప్రాథమికస్థానం వహించేది—కవిత్వంలో, అంతకు ఏ మాత్రమో ఎక్కువ స్థాయిలో ఉండవలసివచ్చినకూడా, ఛందోరమ్యత్వానికి ప్రథమ స్థానమిస్తూ, తను ద్వితీయస్థానంలో ఉంటూ, రససిద్ధిని కల్పించుకొంటుంది. ఛందోరమ్యత్వం అనువాదప్రాప్త మవగల విషయం కాదు' అల్లాంటప్పుడు, అనువాదకుడు పరభాషలో మహాకవి కల్పించిన రససిద్ధిని మాతృభాషలో కల్పించటానికి చేయగల ఋజుతరసేవ ఆ భావగాంభీర్యాన్ని పోడిమి చెడకుండా తన భాషలో సుస్పష్టమైన వచనంలో అందీయగల్గటమే. శ్రీ గోపాలరెడ్డిగారు ఈ కృషిలో చాలమటుకు కృతకృత్యులు కాగలిగారు. విశ్వకవి రవీంద్రుని భావగాంభీర్యాన్ని, వంగభాషలో సంస్కృతానికి ఏర్పడిన భావార్థాలతోటే, రవీంద్రుని వాక్యవిన్యాసవిధానాలను సాధ్యమైనంత యథాతథంగా అనుకరిస్తూ, ఆ భాష స్వరూపంలోని విశిష్టతనుకూడా, రవీంద్రుని భావసంపదతోపాటు గోచరింపచేసేందుకు తీవ్రమైన కృషిచేశారు. అనువాదకులు, మాతృగ్రంథానికి మెఱుగులుగాని తరుగులుగాని దిద్దకుండా, కవితాస్వాదం పరభాషవల్ల లోపించటం తప్పనిసరి, అయినా. కవితా భావగాంభీర్యం లోపింపకుండా మాతృకలోని వాక్యవిన్యాసవిశిష్టతను యథాతథంలో సాధ్యమైనంతవరకు చూపించి ఆ భాషలో ఆ కవి గొప్పతనాన్ని కన్నులకు కట్టించటం అనువాదకుల ఋజుధర్మం. ఈ ధర్మాన్ని పాలించటంలో శ్రీ గోపాలరెడ్డిగారు చాలవరకు కృతకృత్యులు కాగలిగారు.

ఈ సంపుటిలో నాటికలుగా కన్పించని కావ్యాలు, పతిత, భాషాఛందములు. 'భాషాఛందములు'లో రవీంద్రుడు, కవిత్వంయొక్క స్వరూపాన్ని వివరించటానికి ప్రయత్నించాడు. పతిత, ఋష్యశృంగుని వలపించి తీసుకురావటానికి వెళ్ళిన వేశ్య. భగవత్సందేశం, హృదయకవాటాన్ని తెరిచినప్పుడు, ఎంతటి పతిత అయినా ఆ వ్యక్తికి కలిగే ఔన్నత్యం, ఎంతటి మహా తపస్వులైనా తెలితగులకు దుర్లభం, అని ఈ కావ్యంలో రవీంద్రుడు ధ్వనించాడు.

సహగమనం నాటికలో ప్రేమకు కులతత్వం లేదు అన్న విషయం ఎత్తుకొంటూను రవీంద్రుడు. హైందవధర్మంనుంచి చ్యుతురాలైందని తిట్టూన్న అమాబాయి తల్లే అమాబాయి యందు సంతానంకన్న యువవథ స్త్ర్యసంబంధాన్ని నిర్మూలించి, ఎవరికి వాగ్దత్త అయిందో ఆ జీవాజీచితిపై ఆమెను కాల్పించి, హైందవ "సహగమన" ధర్మాన్ని దంభవిధానంలో నిలబెట్టుంది. బ్రహ్మసమాజ ఆరంభదినాలలో, నాటి పరిస్థితులు కొలబద్దగా, పౌరాణికధర్మాలమీద విప్లవ భావాల్లో, రవీంద్రుని మనస్సు ఎల్లా పంకించే, అతని భావాలు ఎలాటి నిశితత్వం అందుకొన్నదీ, రవీంద్రుని నాటికలన్నిటిలోనూ కనబడుతుంది. బ్రహ్మకుల ధూర్తత్వం, క్షత్రియగాంభీర్యం, "నరకవాసం" అనే నాటికలో వెలువడి, ఇదమిత్థంగా రవీంద్రుని తీవ్రవేదనను వెలువరుస్తాయి. కర్ణకుంతి—గాంధారి, నాటికలు, భారతాది పురాణాలు, రవీంద్రునిలో కల్పించిన గాఢ భావసంచలనాలను వెలువరుస్తాయి.

రవీంద్రుని కవిత్వంలోని ఉదాత్త భావస్వరూపాలను అవగాహన చేసుకునేందుకు శ్రీ గోపాలరెడ్డిగారి కృషి, తెలుగుపాఠకుల కెంతైనా ఉపయోగించగలదు. రవీంద్రుని తక్కిన రచనలుకూడా వెలువర్చి, గోపాలరెడ్డిగారు, తెలుగు పాఠకలోకానికి ఇతోధికంగా సేవ చేయగలరని ఆశిస్తున్నాము.

Printed & published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, Madras. Editor: S. Sambhu Prasad